A-000333

Vol. III
No. 1

12th March, 1981.
(Thursday)
21 Phalgun, 1902 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### CONTENTS


| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. .. | 1 |
| Short Notice Questions and Answers. .. | 27 |
| Written Answers to Questions. | 43 |
| Matters Under Rule 329 : | |
| re: (1) Farmers Welfare Trust and its influence in the administration of Agricultural University. .. | 55 |
| re: (2) Short supply of Water to Thungabhadra Low Level Canal from Thungabhadra Dam. ... | 57 |
| re: (3) Dacoity in Kothapalem, Khammam District. .. | 61 |
| re: (4) Attrocities by Police in Khaderpalli, Cuddapah District. .. | 62 |
| re: (5) Attack by the Students of Malakpet Junior College on the Students of Mumtaz College. .. | 64 |
| Calling Attention to Matters of Urgent Public Importance : | |
| re: Law and Order situation in Warangal due to High-handedness of arrack contractors. .. | 66 |
| Papers Laid on the Table .. | 72 |
| Government Bill : | |
| The Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1981. .. | 73 |
| Statement by the Minister for Finance : | |
| re: Revised rates of D. A. to Government Employees. .. | 74 |


[Contd. on 3rd cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
[illegible]

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

### PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker: | .. | Sri D. Kondaiah Chowdary. |
| Deputy Speaker: | .. | Sri K. Prabhakar Reddy. |
| Panel of Chairmen: | .. | 1. Smt. D. Indira.<br>2. Sri. A. Eswara Reddy.<br>3. Sri K. Govinda Rao.<br>4. Sri N. Ganapati Rao.<br>5. Sri P., Goverdhan Reddy.<br>6. Sri K. B. Siddaiah. |
| Secretary: | | Sri E. Sadasiva Reddy. |
| Joint Secretary: | .. | Sri D. L. Narasimham. |
| Deputy Secretary: | .. | Sri. M. Ramanadha Sastry. |
| Assistant Secretaries: | .. | 1. Sri S. Purnananda Sastry.<br>2. Sri Md. Ghouse Khan.<br>3. Sri T. L. Balaram.<br>4. Sri M. Viswanatham.<br>5. Sri J. V. Ramana Murthy.<br>6. Sri P. Bashaiah.<br>7. Sri A. V. G. Krishna Murthy. |
| Chief Reporter: | .. | Sri Habeeb Abdur Rahman. |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Thirteenth Day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 12th March, 1981.

The House met at nine of the Clock.

(Mr. SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS.

Mr. Speaker :-First Question No. 145 is postponed.

Sri M. Venkaiah Naidu :- Is the Hon'ble Speaker afraid of Naxalites ?

Mr. Speaker :- No.

Sri S. Jaipal Reddy :- No, he is afraid of the Amnesty for naxalites.

(Laughter)

### Kakinada Fertiliser Factory

146—

*7738 Q.—Sarvasri G. Mallikarjuna Rao (Ayakaraopeta), M. Adeyya (Ayakaraopeta), K. Dhan Raju (Achenta) and M. Eranna (Aluru) :—Will the Minister for Major Industries be pleased to state

(a) the reasons for not starting the work of the Kakinada Fertilizer Factory ;

(b) the amount of the original estimates and the extent to which the estimates have been enhanced now ; and

(c) the steps being taken by the Government to start the work immediately ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి (పెద్ద తరహా పరిశ్రమల శాఖ మంత్రి తరఫున) :—(ఎ), (బి), (సి):— సమాధానం సభా సమక్షంలో ఉంచబడింది

(a) Sir, The delay in starting work on the Kakinada Fertilizer project is due to the delay in investment in the equity of Nagarjuna Fertilizers and Chemicals Limited by Zuari Agro Chemicals Limited and Associates the copromoters of the project.

(b) The original project cost was estimated at Rs. 232.00 crores. According to the revised estimate prepared in July, 1980 the cost would be Rs. 435,00 crores on a construction schedule of 39 months and Rs. 460.00 crores on a construction schedule of 45 months.

(c) State Government have assisted Zuari Agro Chemicals Ltd. in securing all clearances for the participation of Zuari Agro

---

* An asterisk before the name indicates confirmation by the Member.

Chemicals Limited in the Nagarjuna Fertilizers and Chemicals Limited project from the Central Government. The detailed appraisal for the project has been got done by the Industrial Development Bank of India in order to obtain finances for the project. State Government also assisted Zuari Agro Chemicals Limited in getting the project appraised by the IFC Washington, one of the associates of the Zuari Agro Chemicals Limited who are expected to provide finances to Zuari Agro Chemicals Limited for investment in Nagarjuna Fertilisers and Chemicals Limited. State Government are making efforts to secure the investment of Zuari Agro Chemicals Limited in Nagarjuna Fertilisers and Chemicals Ltd. In the mean time the land required for the project has been acquired, work on the Railway siding is being got done through the Railways and other infrastructural requirements are being attended to.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) :— శ్రీ పి. సి. సేథీ రాజ్యసభలో ఘూ వేష్ గుప్త ప్రశ్నకు సమాధానం చెబుతూ జువారి కంపెనీతో ఎగ్రిమెంటు అయింది అని చెప్పారు. ఎగ్రిమెంటు సెన్ అయిన మాటా నిజమా? దానిలోని అంశాలు ఏమిటి? బిర్లాలకు ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు గానీ ఈ జువారి కంపెనీకి ఇవ్వడాన్ని మాత్రం మేము సమర్థించము. ఎందుకంటే ఈ జువారి కంపెనీలో 65 శాతం షేర్స్ మల్టీ నేషనల్ కంపెనీస్‌కు, యు. ఎస్. స్టీల్స్‌కు ఉన్నాయి. This is not merely handing over the company to Birlas- this is handing over the company to the U. S Steels which is perhaps the single largest company in the world. We are in fact throwing upon the woomb of the Fertilisers company to the multinationals. Is this True?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— షావాలెస్ కంపెనీవారు ఈ ప్రాజెక్టుకు ప్రమోటర్స్‌గా ఉండడం జరిగింది. అయితే షావాలెస్ కంపెనీవారు మధ్యలో విరమించుకోడం జరిగింది. అప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారు ఫెర్టిలైజర్ కంపెనీ వారు, మార్క్‌ఫెడ్ దీనిని చేపడుతుందని చెప్పి, ఐ. డి. బి. ఐ. ను కన్సల్ట్ చేయడం జరిగింది. ఐ. డి. బి. ఐ. వారు వీరికి ఇవ్వడం మంచిది కాదని చెప్పిన మీదట వారి సలహాపై జువారి కంపెనీని చేర్చుకోవడం జరిగింది.

Mr. Speaker :—The Members want to know whether it is a fact that Zuari Company is the main partner in U. S. Steels.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— దాదాపు 12 కోట్ల పెట్టుబడి వాళ్లు పెడుతున్నారు. వాళ్లకు అసిస్టెంట్స్ ఇంటర్‌నేషనల్ ఫయినాన్షియల్ అసిస్టెన్సు, వాషింగ్టన్ వారితో వాళ్లకు సంబంధాలు ఉన్నాయి. వారు వీరికి మనీ లెండర్స్, షేర్ హోల్డర్స్.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— మీరు ఎగ్రిమెంటు సైన్ చేశారా? సైన్ చేసినట్లయితే ఆ ఎగ్రిమెంట్ కాపీ టేబిల్ మీద ఉంచుతారా? జువారి కంపెనీకి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంపైన కేంద్ర ప్రభుత్వం వత్తిడి చేసిన మాట నిజమా? జువారి కంపెనీలో 65 శాతం షేర్స్ ఇంటర్‌నేషనల్ ఫయినాన్సియల్ వారికి ఉన్నప్పుడు ఇది భావ్యమా? Do you want that the fertiliser prices to be

dictated by the U. S. Company ? Does it not entail the fundamental policy position ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— మెమోరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ జరిగింది. పూర్తి ఎగ్రిమెంటు జరగలేదు. కేంద్రప్రభుత్వం మామీద వత్తిడి చేసింది అనడం వాస్తవం కాదు. ఐ. డి. బి. ఐ. వారి సలహాపైన వీరిని కో ప్రమోటర్స్‌గా చేసుకోవడం జరిగింది.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు (ఉదయగిరి) :— ఈ ఫ్యాక్టరీ మొదలు పెట్టాలి అనుకొన్నప్పుడు దాని ఎస్టిమేట్ రూ. 231 కోట్లు. ఇప్పుడు ప్రస్తుతం దాని ఎస్టిమేట్ రూ. 435 కోట్లు. అప్పటికి ఇప్పటికి దాదాపు రెండు రెట్లు పెరిగిపోయింది. ఇప్పటికీ స్థల సేకరణ కూడా పూర్తి కాలేదు. స్థల సేకరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. చర్చలు రాష్ట్ర ప్రభుత్వంతో, కేంద్రప్రభుత్వంతో జరుగుతున్నప్పుడు, అన్ని వసతులు ఇప్పిస్తున్నప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయవలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ వెంటనే ఇవ్వడం ఎందుకు జరగలేదు ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— మెయిన్ ఆన్సర్‌లో ఉంది – కంపెనీకి కావలసిన స్థలం ఎక్వయిర్ చేశాము అని ఉంది. ఈ లోగా ప్రాజక్టుకు అవసరమైన స్థలం సేకరించబడిందని ఉంది.

శ్రీ ఎమ్. ఆదయ్య :— ఈ ప్రశ్నకు సమాధానం సభాసమక్షంలో ఉంది అన్నారు. కాని అది ఇక్కడ ఎక్కడా లేదు. అందుకని అన్నిటికి సమాధానం చెప్పిస్తే మేము అడగడానికి వీలుంటుంది. ఇది రాష్ట్రానికి ముఖ్యమైన పరిశ్రమ ఒక ప్రాజక్టు మొదలు పెట్టాలనుకున్నప్పుడు దానిని పూర్తి చేసిన తరువాతనే ఇంకొకటి పెట్టడం మంచిది. ఈ పరిశ్రమ రావడం లేదని పేపర్లలో కూడా వచ్చింది. ఆ విధంగా కాకుండా శంకుస్థాపన చేసిన తరువాత ఆ ప్రాజెక్టు పూర్తిచేయడానికి ప్రయత్నం చేయవలసి ఉంది. వెంటనే దీనిమీద చర్యలు తీసుకొని ఈ ప్రాజక్టు ప్రారంభించాలి.

శ్రీ జి. మల్లిఖార్జునరావు :— జైపాల్ రెడ్డిగారు మొనాపలి కంపెనీకి దీనిని ఇవ్వకూడదని చెపుతూనే ఇక్కడ ఈ ప్రశ్నలో వారు మొనాపలీ చేస్తున్నారు. ఇది అన్యాయమైనది. ప్రశ్న వేసింది మేము. మంత్రి ఒక్క హామీ ఇవ్వాలి – ఆ ప్రాంతంలో ఈ ఫ్యాక్టరీ మీద అనుమానాలు ఉన్నాయి. ముందు షావాలెన్ అన్నారు, ఇప్పుడు జూవారీ అంటున్నారు. ప్రయత్నం చేస్తున్నాము అన్నారు గానీ ఖచ్చితంగా ఈ ఫ్యాక్టరీ నిర్మించుతాము అనే హామీ మంత్రి ఇస్తారా అక్కడ శంకుస్థాపన చేసిన రాయి లేకుండా చేశారు. స్పష్టమైన హామీ ఇస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— జూవారి వారికి రాష్ట్రప్రభుత్వంవారు అవసరమైన క్లియరెన్సులు అన్నీ కేంద్రప్రభుత్వం నుంచి ఇప్పించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :— మీకు వారికి ఎగ్రిమెంట్ లేకుండా క్లియరెన్సులు ఇప్పించారా ?

Sri K. E. Krishnamurty :— Sir, "Clearance issued under MRTP act for Zuari Co., to take over the Fertiliser Factory" "Clearance under Companies Foreign Exchange Act for incurring investment of Rs. 12.00 crores.' ఇటువంటి క్లియరెన్సులు అన్నీ కూడా రాష్ట్రప్రభుత్వంవారు కేంద్రప్రభుత్వంతో ఇప్పించడం జరిగింది. అయితే జూవారివారు ఇప్పుడు రెండు నిబంధనలు పెడుతున్నారు. దీనిని
9-10 a.m. టన్నుకు కాంట్రాక్టు క్రింద ఇస్తే స్పెసిఫైడ్ స్కీములో కాస్ట్ ఎస్కలేషన్ లేకుండా పెనాల్టీ ఇంపోజ్ చేసేటట్లు—ఈ విధంగా చేస్తే త్వరగా ముగుస్తుందని—కాబట్టి ఈ విధమైన పర్మిషన్ ఇప్పించవలసినదిగా వారు మాకు చెపుతున్నారు తరువాత Modification to be done to permit Zuari Co., to invest Rs. 12 crores in NF Cell to continue to earn 12% post-tax return to Zuari.. ఈ రెండు నిబంధనలు వారు అడుగుతున్నారు. ఇది గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు ఇవ్వవలసిన క్లియరెన్స్ కాబట్టి మేము గవర్నమెంటు ఆఫ్ ఇండియాను అప్రోచ్ అయ్యాము. సి.యమ్ గారు కూడా ఢిల్లీకి వెళ్ళినప్పుడు కె.కె. బిర్లా గారిని కలసి మాట్లాడారు. వారితోనే కాకుండా పెట్రోలియం అండ్ కెమికల్స్ మినిస్టరుగారితోను మాట్లాడి వారికి చెప్పించారు. ఇవి అన్నీ కూడా మేము తీసుకున్న చర్యలు.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట):—ఏక సమాధానములో due to the delay in the investment in the equity అన్నారు. అంటే వారు పెట్టుబడి పెట్టడములో ఆలస్యము అంటున్నారు. వారు పెట్టుబడి పెట్టడములో ఆలస్యం కావడానికి కారణం ఏమిటి? ఈ జువారి కంపెనీతో యు.యస్. స్టీలు కార్పొరేషన్ వారికి 36.23 శాతం, ఆర్ మూర్ అండ్ కో యు.యస్.ఏ.కు 1.84 శాతం, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్, వాషింగ్‌టన్‌కు 19 25 శాతం, బ్యాంక్ ఆఫ్ అమెరికా, యు.యస్.ఏ.కు 6.04 శాతం, ఫస్ట్ చికాగో ఫైనాన్స్ కార్పొరేషన్‌కు 1.55 శాతం, ఈ రకంగా మొత్తం రూ. 8.6 కోట్లు మొత్తం 64 09 శాతం షేర్స్ వారికి ఉన్నవి అనేది వాస్తవమేనా? అయినప్పుడు వారితో ముడిపెట్టుకోడానికి మన ప్రభుత్వం సిద్ధపడుతున్నదా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—ఈ ప్రయిస్ అప్రయిజర్ తరువాత జూలై 1980 లో ఈప్రాజక్టుకు రూ. 460 కోట్లు అవుతుందని అంచనా వేయబడింది. ఈ రూ. 460 కోట్లలో టోటల్ ఈక్విటీస్ 92 కోట్లు. ఈక్విటీ ఆఫ్ స్టేట్ గవర్నమెంటు 20 శాతం అంటే 18.40 కోట్లు అవుతుంది, తరువాత జువారి వారికి 30 శాతం అంటే రూ. 27.60 కోట్లు అవుతుంది, పబ్లిక్ షేర్స్ 50 శాతం అంటే 46 కోట్లు అవుతుంది. మిగతాది లోన్—368 కోట్లు రూపాయలు ఐ.డి.బి ఐ. 75 శాతం అంటే రూ. 176 కోట్లు, మిగతాది కమర్షియల్ బ్యాంకులు 92 కోట్లు ఇస్తున్నారు. ఈ విధంగా ఇంత పెద్ద ప్రాజక్టు ప్రైవేటు సెక్టరులో మన రాష్ట్రములో వస్తోంది. దీనిని పోగొట్టుకోకూడదనే ఉద్దేశముతో రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. తొందరలోనే జువారి వారికి ఈ

మేనేజిమెంటు బాధ్యతను అప్పగించాలని ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ శ్రీనివాసరావు (నాగర్‌కర్నూలు):— ఏదో మెమరాండము తీసుకున్నామని చెప్పారు. ఆ కాపీ టేబుల్ మీద పెడతారా? మీరు చేసిన అగ్రిమెంట్సు, కండిషన్సు—వీటినన్నిటిని గూర్చి కనీసం ఒక నోట్ ప్రిపేర్ చేసి, డిటెయిల్స్ అన్నీ సభకు అందిస్తారా? ఇందులో సమగ్రంగా లేవు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:—టేబుల్ పైన పెడతాము.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల).—ఈ మొత్తం పెట్టుబడులలో మన దేశములో మన ప్రభుత్వం తరపున పెట్టిన పెట్టుబడి ఎంత? వారు చెప్పిన లెక్కల ప్రకారం పెద్ద, మేజర్ భాగము మన స్వంత పెట్టుబడిగా ఉన్నప్పుడు ఈ ప్రైవేటు ఫరమ్‌కు అప్పచెప్పడానికి కారణాలు ఏమిటి?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:—నేను చెప్పిన లెక్క ప్రకారం అయితే సింగిల్ మేజర్ ఇన్‌వెస్టర్ జువారి ఫెర్టిలైజర్స్. వారు 30 శాతం పెడుతున్నారు. మామూలుగా ఈ కొలాబరేషన్‌లో ఎవరయితే మేజర్ భాగం పెడతారో వారికి మేనేజిమెంటు అప్పగించడం జరుగుతుంది.

శ్రీ యస్. జైపాల్‌రెడ్డి:— మంత్రిగారి సమాధానములో తేలింది ఏమిటంటే రూ. 460 కోట్ల పెట్టుబడితో 300 కోట్లు ఐ. డి. బి. ఐ. ఇస్తుంది. రూ. 90 కోట్లు వేరే కమర్షియల్ బ్యాంకుస్—అంటే మొత్తం రూ. 390 కోట్లు ఏ బ్యాంకు ఇచ్చినా పబ్లిక్ సెక్టర్ ఇస్తోంది. భారత దేశం నుంచి వస్తోంది. ఈ రూ. 90 కోట్ల ఈక్విటీస్‌లో 20 శాతం అంటే రూ. 19 కోట్లు మన స్టేట్ గవర్నమెంటు ఇస్తోంది. జువారి పెడితే రూ. 25 టు 28 కోట్లు, ఎక్కువ లేదు. ఈ రూ. 25 కోట్లు ఇన్‌వెస్ట్ చేసినందుకు మొత్తం మేనేజిమెంటును వారికి ఇచ్చి, ఆ ఇంపాసిబుల్ కండిషన్స్ 12 పెర్సెంట్ డివిడెండ్ కండిషన్ ఒప్పుకొనే స్థితి ఎలాగ వచ్చింది. ఇంతవరకు నా ప్రశ్నకు సమాధానము లేదు. మీరు కూడా అడిగారు. ఇంతవరకు అగ్రిమెంటు లేకుండా మీరు యం. ఆర్. టి. పి. అక్కడ నుంచి ఎలా క్లియరెన్స్ ఇచ్చారు? మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌కి అగ్రిమెంటుకి వ్యత్యాసము ఏమిటి? మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌లో ఉన్న ప్రధాన అంశాలు ఏమిటి ? ఆ కాపీ టేబుల్ మీద పెడతారా ? బిర్లాకు ఇచ్చిన ఇండియన్ కంపెనీ but this is a multinational company.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—వారు కాపీ ఆఫ్ మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ పెట్టమన్నారు, పెట్టడానికి సిద్ధం. కాని వారు చెప్పినట్లు మేము ఒక్క జువారీనే పట్టుకొని వేలాడటంలేదు. జువారి వారు కొన్ని నిబంధనలు అడుగుతున్నారు. గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు వాటికి ఒప్పుకున్నట్లయితే మాకు అభ్యంతరములేదు. కాని జువారి ముందుకు రానట్లయితే alternative arrangements to tie up promotional financial avenues

with other Fertiliser Corporations in the event of Zuari withdrawing, being considered...

శ్రీ యం. ఆదెయ్య :—ఇది చాలా ప్రధానమైన సమస్య. రాష్ట్రపతి గారిచేత అది శంఖుస్థాపన చేయబడింది. మేము పత్రికలలో విన్నది ఏమిటంటే ఆ శంఖుస్థాపన రాయిని అక్కడ నుంచి తీసి ఒక గొడౌన్‌లో వేశారని తెలిసింది.

మిస్టరు స్పీకరు :—జాగ్రత్తగా ఉంటుందని.....

శ్రీ యం. ఆదెయ్య :—రెండవది, అక్కడ ఉండే సిమెంటు, స్టీలు అక్కడి నుంచి వేరే చోటుకి తరలించినట్లు మాకు తెలిసింది. ఈ విషయములో మంత్రిగారు ఇచ్చినది సమగ్రమైన రిపోర్టుకాదు. సరయిన రిపోర్టు ఇప్పుడు ఇచ్చినా మాకు మంచిదే. లేకపోతే ఈ క్వశ్చన్ పోస్టుపోన్ చేసి మేజర్ ఇండస్ట్రీస్ మినిష్టరుగారు వచ్చిన తరువాత జవాబు చెప్పించినా మాకు అభ్యం తరములేదు. ఇప్పుడు ఇచ్చిన సమాధానం మాత్రం సమగ్రముగాలేదు. సమగ్రమైన రిపోర్టు ఇవ్వాలని మనవి చేస్తున్నాను

Mr. Speaker :—There are two view points. (1) What has happened we do not know. We must some how get the industry (2) Please get the industry but dont' surrender to the multinational company. మీరు చెప్పిన దానిలో ఏమి కనబడుతోంది అంటే జువారి వారికి అప్పుడే అగ్రిమెంటు కాలేదు అని, జువారీ వారికి సంబంధించినటువంటి క్లియరెన్స్ కోసం గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారికి వ్రాయడం జరిగిందని అన్నారు. మెమరాండము ఆఫ్ అండర్ స్టాండింగ్ అయింది, మీరు సెంట్రల్ గవర్నమెంటుకు క్లియరెన్స్ ఇవ్వవలసిందని వ్రాశారు ఇప్పుడు మరల లేటెస్ట్‌గా ఏమి చెప్పారు అంటే ఒక వేళ వారు ముందుకు రాకపోతే వేరే సోర్సు చూస్తు న్నాము అన్నారు. ఇప్పుడు ఒకటే ప్రశ్న ఉదయిస్తోంది-జువారీకి మీరు అడిగిన క్లియరెన్సు ఇచ్చారు అనుకోండి then it gets right and you can not give it to others.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—క్లియరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరగదు. గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు .....

Mr. Speaker : —You have recommended to the Governmen of India.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—వారు చెప్పిన రెండు కండిషన్సు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఒప్పుకుంటే మనకు ఈ ప్రాజెక్టు వస్తుంది అని నమ్మకం ఏర్పడుతుంది. ఇంత పెద్ద ప్రాజెక్టు ప్రైవేటు సెక్టరులో రావడం మన రాష్ట్రములో ఇదే ప్రథమం. ఇది పోగొట్టుకోకూడదని మా ఆకాంక్ష. అందు కోసం గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు క్లియరెన్స్ ఇస్తే మాకు అభ్యంతరం లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు ఆయన అడిగే ప్రశ్న వేరు. ఫౌండేషన్ స్టోన్ వేశారు. దానిని తీసి గోడౌన్‌లో పడేశారు. సిమెంటు, స్టీలు వచ్చి

దానిని వేరేచోటికి తరలించారు. దీని మూలాన మీరు చేస్తారా లేదా అని వారికి అనుమానముగా ఉంది. దాని సంగతి చెప్పండి ముందు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:—చెప్పాను అధ్యక్షా, ఈ ప్రాజెక్టును వదలి లేదని ఖచ్చితంగా చేస్తామని చెప్పాము. 9-20 a.m

మిస్టర్ స్పీకర్ :—ఇక జయపాల్ రెడ్డిగారు సందేహం ఏమిటంటే జువారీ మరియు బిర్లాస్ ఇద్దరూ ఒకటే కదా, అటువంటప్పుడు బిర్లాకు ఇవ్వకుండా జువారీకి ఎందుక ఇవ్వవలసివచ్చిందని అడుగుతున్నాడ

Zuari is part of Birla; but Zuari includes some other interests also.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు బిర్లా వారితో మాట్లాడినప్పుడు వాళ్లు జువారీ వారికి కో-ప్రమోటర్సుగా పెట్టవలసిందని మమ్ములను కోరినార. దానిపై మేము ఏమి చెప్పామంటే ఏ పి మార్క్‌ఫెడ్ మరియు ఆగ్రో కార్పొరేషన్ వాళ్లకు ఈప్రాజెక్టును అప్పగించవలసిందిగా మేము ఐ.డి బి.ఐ.ని అడిగాం అప్పుడు ఐ.డి.బి.ఐ. వారు ఏమి చెప్పారంటే ఈ ఫీల్డ్‌లో వారికి ఎక్స్‌పీరియన్స్ లేదు కాబట్టి బిర్లాస్ చెప్పినట్లుగానే జువారీ వాళ్లనే పెట్టమని చెప్పారు, కాబట్టి దానిపై ఈచర్య తీసుకోవడం జరిగింది.

Sri M. Venkaiah Naidu ;—It shows how much influence Birla is having over Indira Gandhi and every State Government.

Sri S. Jaipal Reddy:—All of them are under the influence of Birlas.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (కమలాపూర్) :—వారు చెప్పినట్లు 22 కోట్లు జువారీకి ఇస్తారు. అంధ్రప్రదేశ్ ప్రజలు 22 కోట్లు జమచేసి ఇచ్చినట్లయితే whether they are going to forego Zuvari ?

శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్): —కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ క్రింద చేపడుతుందని మొదట ప్రకటించారు. అయితే ఇప్పుడు కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీనే కాకుండా నాగార్జున ఫెర్టిలై జర్సును కూడా జువారీ ఆగ్రో కెమికల్స్ లిమిటెడ్‌కు అప్పజెప్పారా? ఈ రెండు ప్రాజెక్టులు కూడా వారికే అప్పజెప్పారా ? ప్రజలు 22 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. వారికి ఇస్తారా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—అమల్గమేషన్ 78 లోనే జరిగింది. ఆ రెండూ కూడా. నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ విషయం మాట్లాడుతున్నాను సభ్యులు జనార్దనరెడ్డి గారు ఎవరినైనా చూపిస్తే కన్సిడర్ చేయడానికి మేము ప్రయత్నిస్తాం.

మిస్టర్ స్పీకర్ :—కన్సిడర్ చేయడం అనికాదు. మీరు చెప్పిన సమాధానంలోనే మార్క్‌ఫెడ్ మొదలైనవాళ్లకు అందుకు కావలసిన తెలివితేటలూ అనుభవం లేదు కాబట్టి జువారీకి ఇవ్వడంజరిగింది ని చెప్పారు. అంటే డబ్బుఒక్కటే

ప్రిదానం కాదు. అందులోను ఇటువంటి ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీని మేనేజ్ చేయడానికి స్పెషల్ నాలెడ్జి ఉందా లేదా అనేది సమస్య. Now we will go to the next question.

శ్రీ యం, వెంకయ్యనాయుడు:—నేషనల్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నడిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఐ. డి. బి. ఐ. ని కన్విన్స్ చేస్తారా ? I.D.B.I is after all our Govrnment concern. The Congress–I is not able to rule. Why don't you hand over the Government to Birlas.

Sri E. Ayyapu Reddy :—After the Speaker has given the ruling, what is the point prolonging the discussion.

Mr. Speaker :—Not a question of ruling; I seek the help of the hon. Members.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఎంత అసంతృప్తికరంగా, అస్పష్టంగా ఉందో తమకు తెలుసు. అందులో మౌలికమైన విధానానికి, పాలసీకి సంబంధించిన ప్రశ్నే మళ్లీ మళ్లీ అడుగుతున్నాను. మీపని నిర్వహించడానికి వేరేఅవకాశాలు ఉన్నప్పుడు ఎందుకు మీరు మళ్లీ నేషనల్‌ను ఎన్నుకొంటున్నారు? వారు చెప్పిన సమాధానంలో టెక్నికల్–నోహౌ మొదలైన విషయాలు చెప్పారు అందువల్ల ప్రభుత్వ పాలసీకి సంబంధించిన స్టేట్‌మెంట్ ఇప్పిస్తారా? ఇప్పుడు కాకపోతే దీనిని పోస్టుపోన్ చేసి తరువాత చెప్పినా ఫరవాలేదు.

శ్రీ యం. ఆదయ్య :—దయతో తమరు క్వశ్చన్ అడ్మిట్ చేసారు' సంతోషం దానికి ఒక ప్రాధాన్యత ఉందనే ఉద్దేశంతో అడ్మిట్ చేసారు. కాని ఇచ్చిన ప్రశ్నకు సరైన సమాధానం కానప్పుడు మీరు సహాయం చేయకపోతే మేము చచ్చిపోతాం, బ్రతకలేము. అందుచేత దాని యొక్క ప్రాధాన్యత తమరు కూడా గమనించాలి.

మిస్టర్ స్పీకర్ :—మీకు సంబంధించినంతవరకు వారు ఏమి చెపుతున్నారంటే మీ కోర్కె నెరవేర్చడానికి ఎవరో ఒకరు దొరికితే చాలు అనే భావంతో దానిని జువారీకి ఇచ్చారు అంటున్నారు. కాబట్టి మీ కోరిక నెరవేర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ జి. మల్లిఖార్జునరావు :—సహకార రంగంలో తీసుకురావడానికి సిద్ధంగా ఉందా?

మిస్టర్ స్పీకర్ :—ఇటువైపు వారు (ప్రతిపక్ష సభ్యులు) అది తీసుకు రావడం అవసరమేగాని మళ్లి నేషనల్స్‌కు ఇవ్వడం మంచిది కాదని అంటున్నారు, దాని గురించి వారేమైనా తెలుస్తారా చెప్పండి ? దీనికి వేస్ట్ ఎందుకు ?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :—మల్లిఖర్జునరావు గారు అంటున్నట్లు మార్క్‌ఫెడ్‌కు ఇవ్వడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—భాగం బాగారెడ్డిగారికి, కృష్ణమూర్తి గారికి ఏముంది ?

మిస్టర్ స్పీకర్ :—మార్క్‌ఫెడ్‌కు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తే దానికి టెక్నికల్-నో-హౌ లేదు కాబట్టి ఇవ్వడానికి వీలులేదని ఐ.డి.బి.ఐ. అంది.

Sri S. Jaipal Reddy :—I.D.B.I, is under the influence of Birlas and multi-nationals.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—తిరిగి ఫ్రెష్‌గా ఆగ్రో-ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఈ ప్రాజెక్టును ఇప్పించడానికి ఐ.డి.బి.ఐ. ని కన్సల్ట్ చేసి కన్విన్స్ చేయడానికి ప్రభుత్వ ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—ఈ ప్రాజెక్టును త్వరగా తీసుకురావాలనే ఉద్దేశం డిఫీట్ చేయబడుతుంది. The very purpose will be defeated. మీకు తెలుసు, నెలకు 6 కోట్ల ప్రైస్ ఎస్కలేషన్ జరుగుతోంది. మేము ఈ విషయంలో ఇఫ్కో వారినికూడా సంప్రదించడం జరిగింది. వారు చేతగాదని కూడా చెప్పారు.

(Opposition Members wanted to speak)

Mr. Speaker:—There is no use of beating a dead horse. I don't think I am satisfied with the answer but no better answer is likely to come. Why do you waste time over this.

Sri S. Jaipal Reddy :—There are many things which cannot be explained by Government.

Mr. Speaker :—We will go to the next question.

Manufacture of Modern Hermatic Compressers

147—

*6372-Q.—Sri Poola Subbaiah (Markapur):—Will the Minister for Major Industries be pleased to state ;

(a) whether it is a fact that Allwyn Metal Works, an Andhra Pradesh Government Company, has entered into an agreement in collaboration with Hitachi of Japan to manufacture modern Hermetic Compressers; and

(b) if so, the period of agreement and the capital expenditure?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి (పెద్ద తరహా పరిశ్రమల శాఖా మంత్రి తరఫున):—

(ఎ) అవునండీ.

(బి) ఒప్పందపు కాలపరిమితి 7 సంవత్సరాలు. సాంకేతిక పరిజ్ఞానపు బదిలీకిగాను 27 ఎం. యెన్నులు చెల్లించవలసి ఉంటుంది. ఈ మొత్తం రూ. 10.8 లక్షలకు సమానం. దీనికి అదనంగా కంప్రెస్సర్ ఒక్కొంటికి 250

యొన్నులు అనగా రూ. 10 లు చొప్పున 6 సంవత్సరాల వరకు రాయల్టీ కూడ చెల్లించాల్సి ఉంటుంది. కేంద్రప్రభుత్వం ఒప్పందాన్ని రికార్డులోనికి తీసుకొన్న తరువాత, హిటాచి వారు కావలసిన యంత్రసామాగ్రి, పరికరాల జాబితాను అందజేస్తారు. ఆ మీదటనే యంత్రసామాగ్రి మొదలైనవాటి కొనుగోలుకు ఖచ్చితంగా ఎంత పెట్టుబడి వ్యయం అవుతుందో తెలియగలదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :—పెట్టుబడి విషయం స్పష్టంగా చెప్పలేదు, మొత్తం ఏంత పెట్టుబడి అవసరం అవుతుంది? మన తరపున పెట్టుబడి ఎంత? హిటాచీ వాళ్ల పెట్టుబడి ఏంత? ఆ దామాషా చెప్తారా?

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి :—ఇప్పుడు ఆల్విన్‌లో ఉన్న ఎస్టాబ్లిష్‌మెంట్ ప్రకారం సంవత్సరానికి 36 వేల కంప్రెస్సర్స్‌ను తయారుచేస్తున్నారు. 6 సంవత్సరాలకు రూపాయలు 10 చొప్పున రాయల్టీ అయితే 36 లక్షలు అవుతుంది. దాని తరువాత యంత్ర సామాగ్రికి ఒక 60 లక్షలు కావచ్చు. ఇది అప్రాక్సిమేట్‌గా చెప్తున్నాను. ఒక కోటి 5 లక్షలతో ఈ టెక్నికల్-నో-హౌస్ మనం ఎస్టాబ్లిష్ చేసుకోవచ్చు.

### Ban to take up Minor Irrigation Schemes on Pennar & Kundh Rivers in Cuddapah District

148—

*6800-(H)-Q-Sri V. Sivaramakishna (Badvel):—Will the Minister for Mininor Irrigation be pleased to state:

(a) whether it is a fact that there is is a ban to take up the Minor Irrigation schemes on Penr or & Kur dh rivers in Cuddapah district to utili e Krishna water in future; and

(b) if so, the reasons therefor?

చిన్న తరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ సి. దాస్) :—

(ఎ) లేదండీ.

(బి) ఇది ఉత్పన్నం కాదు.

9-30 a. m. శ్రీ వి శివరామకృష్ణా రావు : —ఎంతో అవసరం అయితే తప్ప యిక్కడ ప్రశ్న వేయము. కృష్ణా జలాలను రాయలసీమకు తీసుకువస్తారనే కారణంతో కుందు నదిపైన, పెన్నానదిపైన గాని ఏ ప్రాజెక్టు కట్టడానికి అయినా తీసుకుంటాము అని ప్రకటిస్తారా?

శ్రీ సి. దాస్ :—బాన్ ఉన్న మాట వాస్తవం. కాని ఈ బాన్ లిఫ్ట్ చేస్తూ జి.ఒ. యిష్యూ చేశారు. దాని కాఫీ కావాలంటే యిస్తాను.

(L.A.Q No. 149 and 150 postponed).

Constitution of Police Station-wise Advisory Committees

151—

*6917-Q.—Sarvasri Ch. Rajeshwar Rao, Poola Subbaiah and S.R.T.P.S. Veerappa Raju (Salur S. T.) :—Will the Minister for Home be pleased to state :

(a) whether the Government have proposed to constitute Police Station wise Advisory Committees, with all the representatives of all walks of life including political parties ; and

(b) whether it is also a fact that the Minister for (Home made a statement in this regard to the press on 20th October, 1980 as published in 'Visalandhra' on 21st October, 1980 ?

Sri K. Prabhakar Reddy :—Yes, Sir.

(a) & (b) Yes Sir.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అవును అని సమాధానం చెప్పినారు. ఏ పద్ధతిలో రూపకల్పన చేయబోతున్నారు ? పథకం తయారుచేశారా ? ఎప్పుడు అమలు పరుస్తారు ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :— ఇదివరకే యించుమించుగా అమలులోవున్నది; హైదరాబాద్ నగరంలో ప్రవేశపెట్టి చూశాము తిరిగి అన్ని జిల్లాలకు విస్తరింప చేయాలనే ఉద్దేశ్యంతో డి.ఐ.జి.కి ఆదేశాలు యివ్వబడినాయి. ప్రభుత్వానికి మంచి అవగాహన కావాలని, కమ్యూనిటి ఎమినిటీస్ కొరకు అన్ని రాజకీయ పార్టీల వారిని క్రాస్ సెక్షన్ సొసైటి సభ్యులుగా తీసుకొని ఈ సంఘాలు జిల్లా స్థాయినుంచి పోలీసు స్టేషన్లలో ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకోవడంజరిగింది.

శ్రీ ఎమ్. ఓంకార్ :— దీనికి ఏదైనా టైమ్ లిమిట్ పెడతారా ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :— ఆదేశాలు యిదివరకే డి ఐ.జి. కి యివ్వబడి They are being formed wherever necessary.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— ఇదివరకే ఆదేశాలు పోయినాయని మంత్రిగారు చెపుతున్నారు. ఆదేశాల ప్రకారం అందులో రాజకీయ పక్షాలకు చెందిన వారిని ఎవరిని వేయలేదు. ఎవరు పోలీసు వారికి దగ్గరగా ఉండి లంచాలు ఇప్పిస్తారో వారిని మాత్రమే కమిటీలలో వేశారు. కాబట్టి ఆ కమిటీలు రద్దు చేసి తిరిగి రాజకీయ పక్షాలతో కమిటి వేసేటందుకు స్పష్టంగా ఆదేశాలు యిస్తారా ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :— ఇప్పుడే మనవిచేశాను. ఇదివరకే ఆదేశాలు యివ్వబడినాయి. రాజకీయ పక్షాలకు సంబంధించిన ప్రతినిధులు హైదరాబాద్ నగరంలో ఏర్పడిన కమిటీలో లేరు అనేది స్పష్టం. ఆలస్యానికి కూడ కారణం అదే.

మిస్టర్ స్పీకర్ :— ఆయన చెప్పినది ట్రు అంటే చాల ఘాటైన పదం ఉపయోగించాలి. అది అడ్మిట్ చేస్తున్నారా ?

Sri K. Prabhakar Reddy :—He said that political parties' representatives are not there. So far as the other aspects are concerned, I do not know what Sri Vithal Reddy has said.

మిస్టర్ స్పీకర్ :—కమిటీ అన్నది అన్ని కులాలకు సంబంధించిన.........

Sri K. Prabhakar Reddy :—A cross-section of the society is represented.

Mr. Speaker :—While re-organising will they keep in mind the representation of political parties ?

Sri K. Prabhakar Reddy :–That is why I said even the constitution of the Committees is delayed. Now we have instructed the D. .G's to see that political parties are represented on these committees.

Master Plan for Development of Huge Towns

152—

*5654 Q.-Sarvasri K.B. Siddaiah (Puttur) and A. Venkateswerlu Vinukonda):- Will the Minister for Municipal Administration be pleased to state;

(a) whether it is a fact that a Master Plan has been prepared for the development of twenty huge towns in our State with the aid of the **Centre**; and

(b) if so, the names and the particulars of the said schemes.

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ (మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి) :— (ఎ) కొంతవరకు నిజమే బృహత్ ప్రణాళిక చేపట్టిన 38 పట్టణాలలో 5 పట్టణాల విషయంలో భారత ప్రభుత్వం పూర్తి గ్రాంట్ మంజూరు చేసినది. మరొక ఆరు పట్టణాల గురించే 75 వేల రూపాయల మేరకు పాక్షికంగా గ్రాంట్ యిచ్చినది.

(బి) పూర్తి గ్రాంట్ పొందిన పట్టణాలు— హైదరాబాద్— రు. 9.52 లక్షలు. విశాఖపట్టణం- రు. 3.12-లక్షలు; విజయవాడ- రు. 1 54 లక్షలు ; గుంటూరు-రు. 1.94 లక్షలు ; వరంగల్ -రు. 1.54 లక్షలు. ఈ క్రింది పట్టణాలలో ఒక్కొక్కదానికి 75 వేల రూపాయల మేరకు గ్రాంట్ మంజూరు చేశారు. కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్టణం, కర్నూలు, నెల్లూరు.

శ్రీ కె. బి. సిద్దయ్య :— ఇందులో డి. కి సంబంధించి వాటి పేర్లు ఏవి అంటే పేర్లు యిచ్చారు. రెండవభాగం – సదరు పథకం వివరాలు ఏమిటి ? ఎలాంటి పథకాన్ని ప్రభుత్వం చేపడుతున్నది ? ఏవిధంగా ఈ పట్టణాలను అభివృద్ధి చేయదలచుకొన్నారు అనే విషయం కావాలని ఆ ప్రశ్న వేయబడింది. అందుకు సమాధానం రాలేదు. ఈ దినం బెంగుళూరు పట్టణం చూసుకుంటే– పట్టణం కాకుండా యింకా మూడు మైళ్ళు లేకుంటే 5 కిలో మీటర్లు కార్పొరేషన్ ముందుగా డ్రెయినేజ్ రోడ్స్ చేసి పట్టణం సక్రమంగా విస్తరింపచేసేటందుకు ఒక ప్రణాళిక ప్రకారం ఆ పట్టణాన్ని అంతా అభివృద్ధి చేసేదానికి పూనుకుంటున్నారు. ఆ విధంగా ఈ పట్టణాలన్నిటిని సక్రమంగా అభివృద్ధి చేసేటందుకు

పథకం వున్నదా ? ప్రభుత్వం తీసుకొన్న పథకాలు ఏమిటి? 5, 8 అని ఏవో చెప్పారు. మొత్తం పట్టణాలు అన్నీ దుర్గంధంతో వున్నాయి. వాటినన్నిటినీ అభివృద్ధి చేసేందుకు పూనుకుంటారా ?

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ :—మునిసిపాలిటీల యాక్టులోనే యిటువంటి బృహత్ ప్రణాళిక తయారు చేయాలని ఆబ్లిగేషన్ వున్నది. అయితే వనరులు లేక, టెక్నికల్ పర్సనల్ లేక యింతవరకు యిటువంటి ప్రణాళిక చేపట్టలేదు సెంట్రల్ గవర్నమెంటు, స్టేట్ గవర్నమెంట్ సహాయం చేసి యిప్పటికి 38 పట్టణాలు చేపట్టినది. అందులో 15 శాంక్షన్ చేశారు. ఆ 15లో 11 పథకాలకు కేంద్ర ప్రభుత్వ సహాయం లభించింది. ఈ ప్రణాళిక ఒక్క పట్టణానికే పరిమితం అయి ఉండదు. ఆ పరిసర ఏరియా కూడా చేయాలనే. విశాఖపట్టణం 29 స్క్వేర్ మీటర్స్ పట్టణం. 66 స్క్వేర్ మీటర్స్ వరకు మాస్టర్ ప్లాన్ వేశారు. అట్లాగే చుట్టుప్రక్కల వున్న అనకాపల్లి, విజయనగరం వీట్లకి కూడా వర్తిస్తుంది, అలాగే హైదరాబాద్‌కు కూడా. మాస్టర్ ప్లాన్ ఆ పట్టణానికి మాత్రమే పరిమితమై వుండదు, వారు ఆశించిన విధంగానే, ఆ చుట్టుప్రక్కల ఏరియా కూడ ఒక పద్ధతిలో డెవలప్ చెయ్యడం జరుగుతుంది. 9-40 a. m.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—కేంద్రం అనుమతి ఇచ్చిన యీ బృహత్ ప్రణాళికలో సిద్ధిపేట, మెదక్ పట్టణాలు వున్నాయా ?

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ :—లేవు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—సెంట్రల్ గవర్నమెంటు శాంక్షన్ చేసిన వాటి పేర్లు మంత్రిగారు చదివారు, ఏ క్రైటీరియాపై వీటిని సెలెక్టు చేశారు ? స్టేట్ గవర్నమెంట్ రికమెండ్ చేస్తేనే గదా వారు శాంక్షన్ చేసేది, మీరు ఏ క్రైటీరియాపై వీటిని సెలెక్టు చేశారు ? ఇందులో తెలంగాణా ప్రాంతం నుంచి ఒక్క పట్టణం కూడా లేదు. ఇది చాలా అన్యాయం. రెండవ లిస్టులో ఒక్క పట్టణం కూడా తెలంగాణా నుంచి లేదు. దీనికి క్రైటీరియా ఏమిటి ? జనాభానా, ఫైనాన్సియల్ రిసోర్ సెసా ? మీరు ఎట్లా రికమెండ్ చేశారు ? వరంగల్లు మాత్రం మొదటి లిస్టులో ఉన్నది, రెండవ దానిలో ఒక్కటి కూడా లేదు.

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ :—మొత్తం 38 చేపట్టామని చెప్పాను, ఆ 38 పేర్లు చదివితే సభ్యులు సంతృప్తి చెందుతారనుకుంటాను. Masterplans for 17 cities and towns were prepared and sanctioned by the Government. The 17 sanctioned master plans are Hyderabad, Secunderabad, Visakhapatnam, Vijayawada, Guntur, Eluru, Rajahmundry, Kakinada, Warangal, Kurnool, Nizamabad, Mancherial, Tenali, Nellore. Machilipatnam, Mahboobnagar and Ongole. Master plans for 9 towns Ananthapur, Tirupathi, Zaheerabad; Cuddapah, Bhimavaram, Anakapalli, Gudivada, Jagityal and Karimnagar were prepared and sent to the concerned municipalities for approval and they are at different stages. Chittoor and Khammam were also added. ఇవిగాక, డ్రాఫ్ట్ స్టేజ్‌లో ఉన్నవి—విజయనగరం, నల్గొండ, సిద్ధిపేట, సంగారెడ్డి, గుంతకల్లు,

ఆదోని, ఇవిగాక, శ్రీకాకుళం, ఆదిలాబాదు, ప్రొపోజుటూరు సర్వే స్టేజిలో ఉన్నాయి, ఇందులో 8, 9 పట్టణాలు తెలంగాణా నుంచి ఉన్నాయి, పాపు లేషన్‌నుబట్టి, ఇంపార్టెన్స్‌నుబట్టి వీటిని టేకప్ చేశారు. క్రమంగా అన్ని పట్టణాలను టేకప్ చెయ్యడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఆదెయ్య :—మంత్రిగారు చెప్పిన సమాధాన లో-ఫస్టు ప్రయారి టీలో తుని, విజయనగరం, అనకాపల్లి వీట్లని వారు యాడ్ చెయ్యలేదు. ఈ అలాగే, ఇప్పుడు వీరు చెప్పిన ప్రకారం అయినట్లయితే ఆయా పట్టణాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయి తప్ప వాటి చుట్టుప్రక్కల వుండే గ్రామాలు అభివృద్ధి చెందవు. అందువలన ఈ యాక్టివిటీస్ ఆయా పట్టణాల చుట్టుప్రక్కల వుండే గ్రామాలకు కూడా ఎక్స్‌టెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. అళ్వార్‌దాస్ :—నేను చదివిన లిస్టులో విజయనగరం, అనకా పలి వున్నాయి, తుని మాత్రం లేదు. ఇంక విలేజెస్ విషయంలో - ఒకసారి మాస్టర్ ప్లాన్ శాంక్షన్ అయిన తరువాత ఆయా పట్టణాల చుట్టుప్రక్కల విలే జెస్‌లో కూడ లాండ్ యూజ్ గాని, పర్మిషన్ గాని ఇతర తారీ యాక్టివిటీస్ అమలు జరుపుతున్నాం. విలేజెస్ కూడా ఆ విధంగా అభివృద్ధి చెందుతాయి.

శ్రీ వడ్డి రంగారావు (బందరు) :—ఇప్పుడు మంత్రిగారు ఎప్రూవ్ అయిన పట్టణాల లిస్టు చదివారు, ఇందులో వేటినుంచి ఇంతవరకూ ఎస్టిమేట్స్‌వచ్చాయో చెబుతారా ?

శ్రీ ఎస్. అళ్వార్‌దాస్ :—ఈ బృహత్ ప్రణాళిక అంటే సరియైన పడియా ఎవరికీ వున్నట్లు లేదు. పట్టణాన్ని ఎలా ఆరోగ్యవంతంగా అభివృద్ధి చెయ్యాలనే దానికి యిది ఒక ప్లాన్. ఇవి రెండు రకాలు, ఒకటి-రెగ్యులేటరీ, అంటే లాండ్ యూజ్, మొదలయిన వాటి గురించి శాంక్షన్ కాగానే వెంటనే అమలు చేయడం; రెండవది-ఇంప్లిమెంటేషన్; దీనికి డబ్బు కావాలి. నేను నిన్న చెప్పాను, సెటిలైట్ టౌన్స్-సైట్స్ అండ్ సర్వీసెస్ ప్లాన్స్, రోడ్లు మొద లయిన స్కీమ్స్ ఆయా పట్టణాలలో టేకప్ చేస్తున్నాం. మాస్టర్ ప్లాన్ అంటే ఒక్కసారి దానిని చెయ్యలేరు. ఫ్యూచర్‌లో కూడ చెయ్యవలసినవి వుంటాయి కాబట్టి, అంతా ఒక్కసారి చెయ్యవలసిన అవసరం లేదు; ఒక్కొక్క స్కీము వచ్చినప్పుడు శాంక్షన్ చేస్తూ ఉంటారు.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—మంత్రిగారు సెలవిస్తూ - ఎకి సమా ధానంగా 'కొంతవరకు' అన్నారు, వారు చదివిన వాటిలో హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు లాంటి పెద్ద మునిసిపాలిటీస్‌కు పూర్తి గ్రాంటు ఇచ్చారు అన్నారు. మిగతా వాటికి 78 లక్షలు అన్నారు. అంటే, రైతాంగంలో చిన్నకారు, సన్నకారు, పెద్దకారు అని వున్నట్లుగా-ఆ మాదిరి గానే మునిసిపాలిటీస్‌ను కూడా విడదీసి పెద్ద వాటికి, బలిసిన వాటికి పూర్తి గ్రాంటు, సన్నకారు వాటికి తక్కువ యివ్వాలని కేంద్ర ప్రభుత్వానికేమైనా ఒక పాలసీ వుందా? ఆ విధంగానే రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిందా? రెండ వది-ప్రశ్నలోనే మాస్టర్ ప్లాన్ వివరాలు అడిగారు, అవి చెప్పలేదు. అలాగే

స్లమ్ క్లియరెన్స్‌కు సంబంధించి మాస్టర్ ప్లాన్‌లో చేసిన ప్రతిపాదన ఏమిటి? మాస్టర్ ప్లాన్ వివరాలు టేబుల్ పైన పెడతారా?

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :—నేను మొదటే చెప్పాను. 'This is a statutory obligation on the part of the Municipalities to prepare the master plans'. అది చెయ్యలేదు కాబట్టి, సెంట్రల్ గవర్నమెంట్ కేటలిక్ ఏజెంటుగా యార్టు చేసి, ఇన్‌సెంటివ్‌గా ఒక్కొక్క స్టేట్‌లో ఐదు పట్టణాలకు యిచ్చారు 1964 లో. మళ్ళీ తరువాత మేము ప్రపోజ్ చేసినప్పుడు ప్రిలిమినరీ సర్వేకు యిచ్చారు. అదిగాక, మిగతా అవసరమైనది స్టేట్ గవర్నమెంట్ పెట్టుకున్నది. 69లో కంప్లీట్‌గా యిది స్టేట్ గవర్నమెంట్‌ది అన్నారు. అందు చేత, ఇప్పుడు స్టేట్ గవర్నమెంట్ పెడుతున్నది ఎవరు యిచ్చినప్పటికీ, ప్రతి పట్టణానికి యిది అమలు జరుపుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—మాస్టర్ ప్లాన్ వివరాలు టేబుల్ పైన పెడతారా?

మిస్టర్ స్పీకర్ :—మాస్టర్ ప్లాన్ అంటే సభ్యులకు ఐడియా లేదన్నారు గదా. అందుచేత, అందులోని క్రూషియల్ యాస్పెక్ట్సు టేబుల్‌పై పెట్టండి.

Comprehensive Development of Small and Medium Sized Towns

150—

*6840 Q.-Sri B. Sammaiah (Parkala);—Will the Miuister for Municipal Admi istr tion be pleased to state:

(a) whether it is a fact that the Central Government sanctioned an amount of Rs. 42 lakhs for the comprehensive development of small and medium sized towns in the State, with a stipulation that the State Government also should provide an equal amount of a matching grant;

(b) the details of the scheme drawn by the State Government and the number of such towns to be taken up under the said scheme; and

(c) whether Parakala (taluk) town in Warangal district has been included in the said scheme?

శ్రీ ఎస్. ఆళ్వారు దాసు:—(ఎ) అవునండి.

(బి) ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం అనకాపల్లి, విజయనగరం, తెనాలి రామచంద్రపురం (బి హెచ్.ఇ.ఎల్.) పట్టణాలకు సంబంధించిన నాలుగు పథకాలను మంజూరు చేసింది.

ఈ పథకాల వల్ల ఆయాపట్టణాలలో ఈ క్రింది పనులు నెరవేరుతాయి,

(1) అనకాపల్లి:-80 అడుగుల ఇనర్ రింగురోడ్డు (3.34 కి.మీ.)ను వేయడం వెడల్పు చేయడం వాణిజ్య భవనాలు సముదాయాన్ని అభివృద్ధి చేయడం (1.76 ఎకరాలు)

(2) విజయనగరం:—భూమిని సేకరించడం అభివృద్ధి చేయడం.

(2) ట్రాఫిక్కు, రవాణా భాగాలు:—

(3) 80 అడుగుల ఇంటర్ మీడియట్ రింగు రోడ్డును వేయడం.

(2) 60 అడుగుల ఇన్నరు రింగురోడ్డు వేయడం, వెడల్పు చేయడం.

(3) తొమ్మిది ట్రాఫిక్కు ఇంటర్ సెక్షన్లను మెరుగు పరచడం

(3) తెనాలి:—చెంచుపేటలో 83 ఎకరాలను సేకరించి దానిని అభివృద్ధి చేయడం.

(4) రామచంద్రాపురం:—బి.హెచ్.ఇ.ఎల్. దగ్గర) ఏకీకృత పట్టణ అభివృద్ధి, కార్యక్రమంలో భాగంగా 92 ఎకరాలను సేకరించి, స్థలాలను అభివృద్ధి చేయటం

(సి) లేదండీ.

9 50 a. m. శ్రీ బి. సమ్మయ్య:—ఇందులో నాలుగు పట్టణాలను సెలక్ట్ చేసినట్లు చెప్పారు. ఏ ప్రాతిపదిక మీద ఆ నాలుగు పట్టణాలను సెలక్ట్ చేసారు? అటువంటి రాష్ట్రంలో ఇక లేవా? మిగతా వాటిని గురించి తీసుకునే చర్య ఏమిటి?

శ్రీ ఎస్. ఆళ్వారుదాసు:—మనకు 84 మున్సిపాలిటీలున్నాయి. 20 పట్టణాలకు పరిమితి చేయండి అని వారన్నారు, తరువాత ఈ మధ్య 16 పట్టణాలకే పరిమితి చేయాలని వచ్చింది, అందుకు కొన్ని గైడ్ లైన్సు కూడా వారిచ్చారు—ముఖ్యమైన గైడ్ లైన్ ఏమిటంటే The town selected for priority development should be such as will check the migration of rural population to the large city and would perform the rule of service and market centres. జిల్లా హెడ్ క్వార్టర్సు, సబ్ డివిజనల్ హెడ్ క్వార్టర్సు, మండీ ఉండే చోట్లు, అన్నింటికంటె ముఖ్యమైనది హైదరాబాదు సికిందరాబాదు వంటి యాంటి-మాగ్నెటిక్‌గా పనిచేసే చుట్టుప్రక్కల పట్టణాలను అభివృద్ధి చేయడానికి పెట్టారు. వాటిని దృష్టిలో పెట్టుకుని 24 పట్టణాలు ప్రాంతాలు సజెస్ట్ చేనాము. ఆ పేర్లు కావాలంటే చదువుతాను.

మిస్టర్ స్పీకర్:—వద్దు, టేబిలుపై పెట్టండి.

శ్రీ ఎం వెంకయ్య నాయుడు:—విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదు వంటి పట్టణాలకు మాస్టర్ ప్లాను ఉంది. అనకాపల్లి, తెనాలి, రామచంద్రాపురం వంటివి వాటిలో భాగాలు. మాస్టర్ ప్లాను క్రింద అక్కడనే ఖర్చు చేసి మిగతావాటి క్రింద వచ్చే నిధులు అక్కడే ఖర్చు చేస్తే మిగిలిన పట్టణాల సంగతి ఏమిటి? వాటిని దృష్టిలో పెట్టుకోకపోతే ఎట్లా?

శ్రీ ఎస్. ఆళ్వారుదాసు:—ఆ పట్టణాలు మాస్టర్ ప్లానులో భాగాలు కావని మనవిచేస్తున్నాను. పెరిఫెరల్ ఏరియాస్—అనకాపల్లి విశాఖపట్నం

మాస్టర్ ప్లానులో భాగంకాదు, విజయనగరం కాదు. మాస్టర్ ప్లాను వేరు అర్బన్ డెవలప్‌మెంటు అథార్టీ వేరు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం మేము పంపితేనే శాంక్షన్ అవుతాయి కాని లేకపోతే శాంక్షన్ కావు.

### Loss Due to the Non-Compliance of Orders of C. E. By the S. E. of Nagarjunasagar Right Canal

154—

*6206 Q.-Sarvasri N. Raghava Reddy (Nakrekal) and A. Lakshminarayana (Miryalaguda) :—Will the Minister for Major Irrigation be pleased to state :

(a) Whether the loss to the tune of Rs. 2-65 lakhs sustained according to the Audit Report of 1978-79 (pages 114 and 115) due to the non-compliance of the order of the Chief Engineer by the Superintending Engineer of Nagarjunasagar Right Canals will be recovered from the persons responsible for the same ;

(b) the steps to be taken by the Government to avoid such things in future ; and

(c) whether enquiry will be conducted into the reasons and necessary action will be taken ?

Sri G. V. Sudhakar Rao (Minister for Major Irrigation) :— (a) & (b) Open tenders by giving wide publicity in four news papers, have been called for the supply of 49 Nos. concrete mixers of 10/7 Cft. capacity. Five Firms have tendered for the supply of various brands of concrete mixers at the rates varying from Rs. 17,520/— to Rs. 24,950/—. Three firms have also offered to supply different brands of concrete mixers 10/7 cft capacity at Rs. 14.750/—, cft Rs. 14,460/—and s. 13,095/—each on rate contract. Out of the above firms, it is seen that only one firm viz. M/s. Sridhar Engineering Company, has quoted for 'Miller Concrete Mixer' with 5 HP. Kirlosker Engine which is standard equipment. The Superintending Engineer, Nagarjunasagar Canals Circle, Vinukonda has accepted the offer of M s. Sridhar Engineering Co, for supply of 'Miller Concrete Mixer' with Kirloskar Engine at Rs. 18,100/—each as it is a standard equipment, after discussions with the Chief Engineer, N'sagar Right Canals. Since no other firm including the three firms on rate contract have offered for this standard Miller Mixer, comparison of the rate of 'Miller Mixeres with Kirloskar Engine' with other brands at cheaper offers does not arsie. Since the SE, has placed the above orders after discussions with the Chief Engineer, non-compliance of the orders of the Chief Engineer by the Superintending Engineer, does not arise. Therefore the question of recovery of Rs. 2.65 lakhs being the differenee between the cost of Miller Mixer and other cheaper offers does not arise ;

77—3

(c) An enquiry was conducted a by Fact Finding Team constituted by the Government. The Team has gone through the records and came to the conclusion that the Superintending Engineer, lightly preferred the best available which justified the extra cost.

శ్రీ ఎం. ఓంకార్ :— వారు చెప్పిన దాని ప్రకారం. నాకు అర్థమైనంత వరకు, సి.ఇ. గారి సూచనలను ఎస్.ఇ. గారు పాటించ లేద నేది వాస్తవం కాదు, సరిగానే పాటించాడు, 265 వేల నష్టం అనేది కలుగ లేదు అని, అదే నిజమైతే ఆడిట్ రిపోర్టులో ఈ విషయాన్ని పేజి నెంబరు 114–115 లలో తెలిపిన మాట వాస్తవమేనా? ఎప్పుడైనా ఇంక్వైరీ చేయించారా?

శ్రీ. జి.వి. సుధాకర రావు :- ఇందులో రెండు రకాల ఐటమ్స్ ఉంటాయి. కొన్ని రకాల ఐటమ్స్ గురించి టెండర్లు విలువ వలసి ఉంటుంది. కొన్నింటిని కంట్రాక్టు బేసిస్ మీద కూడా ఇవ్వవచ్చును. కేవలం వర్క్ రేట్సు బట్టి చూస్తే 256 వేలు నష్టం అనుకోవచ్చు. ఉదాహరణకు రకరకాల మెషినరీ ఉంటుంది కొన్ని చవకగా వచ్చేవి ఉంటాయి. కొన్నింటి ధర ఎక్కువ ఉంటుంది. కొన్నింటి నాణ్యత ఎక్కువగా ఉంటుంది, కొన్నింటి నాణ్యత తక్కువగా ఉంటుంది. కేవలం తక్కువ ధర కదా అని అటువంటి మెషినరీ కొనడం మంచిదికాదు. స్టాండర్డు మెషినరీ ఉంటే దానివల్ల పనులు బాగా సక్రమంగా జరుగుతాయి. మిల్లర్ కాంక్రీట్ మిక్చర్, కిరోస్కర్ ఇంజను ప్రశిద్ధమైన మెషినరీ, ఏప్రొజెక్టుపైన ఐనా అవి వాడుకలో ఉంటాయి. మిక్సర్ గురించి వారి టెండరు ఇచ్చారు. వారు నాణ్యత, ప్రయోజనం గురించి డిపార్టుమెంటుకు అనుబవం లేకుండా పోయింది.

వాటి నాణ్యత గురించి డిపార్టుమెంటుకు అంత అనుభవము లేకపోయింది. ఉపయోగకరం, నాణ్యత అయిన పరిస్థితులలో కొంత తేడా ఎక్కువ అయినప్పటికి కొనడం జరిగింది.

10.00a. m. శ్రీ ఎం. ఓంకార్ :—ఆడిట్ రిపోర్టు 1978–79, పేజీలు 114, 115లో సి. ఇ. యిచ్చిన సూచనలను ఎస్. ఇ. పాటించకపోవుటవల్ల 2,65,000 నష్టము వచ్చింది అన్నారు. అది నిజమా, అబద్ధమా? ఇనస్పెక్షన్ జరిగి, రిపోర్టు తయారు చేసేటప్పటికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. రిపోర్టులో యిచ్చిన ఫైండింగ్స్‌ని తమ డిపార్టుమెంటు చెక్ అప్ కోసము వారి డిపార్టుమెంటుకు పంపుతారు. అనేక స్టేజెస్ దాటిన తరువాత హౌస్ ముందుకు వస్తుంది. నష్టము రాలేదని ఎప్పుడు విచారణ జరిపి తెలుసుకొన్నారు?

Sri G.V. Sudhakor Rao :- A fact finding committee was appointed by Govt. Memo No, 453 Ms. E2 7712 dt, 12-12-1978. The Members of the said Committee are Mr. K.R Bakthavatsalam, Dy. Secretary, Irrigation & Power and Mr. N. K. Sharma, S. E., Mechanical, Government Letter dt. 15-11-1959, reply to the above fact was sent to the Accountant General as extra expenditure on the purchase,

శ్రీ ఎం. ఆదెయ్య :—ఆడిట్ రిపోర్టు ప్రకారం 2,65,000 నష్టము వచ్చినట్లు వుంది. సి.ఇ. ఇన్‌స్ట్రక్షన్స్‌ని ఎస్. ఇ. ఖాతరు చేయకపోతే దానికి

బాధ్యులు ఎవరు ? దానిపైన అప్ప్రాప్రియేట్ యాక్షన్ తీసుకొన్నారా ? తీసుకో కపోతే మంత్రిగారి మీద యాక్షన్ తీసుకోకపోతే ఏమిటి ? వారు చెప్పిన సమాధానమును విని వెళ్ళిపోతే మా పరిస్థితి ఏమిటి ? రికార్డ్సుగా రిపోర్టు వుంది మంత్రిగారి సమాధానం మాకర్ధము కాలేదు. ఒక్కమాట అయినా విన్పించలేదు

మిస్టర్ స్పీకర్ :—వారు చెప్పిన సమాధానము, మీరు అడిగిన ప్రశ్నల నుంచి రెండు సందేహాలు ఉదయించినవి. సి.ఇ. యిచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్‌కి వ్యతిరేకంగా ఎస్.ఇ. చేశారనేది ఒకటి. టెండర్స్‌లో రెండు రకాలు వుంటాయి, రేట్ కంట్రాక్ట్ అనేది ఒకటి, ఓపెన్ టెండరు ఒకటి అని చెబుతున్నారు. టెండరు స్పెసిఫిక్‌గా యిచ్చించి ఒకటే ఒక కంపెనీ. దానికి 18,200 లకు యిచ్చారు. డిపార్టుమెంటులో అనేక రకాలుగా ఉపయోగిస్తూ రిలయబుల్‌గా వుంది కనుక తక్కువ కొటేషన్ యిచ్చినప్పటికి 18,200 లకు కిర్లోస్కర్‌కి యిచ్చింది. వారి పెర్‌ఫార్మెన్స్ బాగా వుందని చెప్పారు. సి.ఇ. ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం కాకుండా వ్యతిరేకముగా చేశారు అనేది వుంది. దాని గురించి ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ విచారణ చేసినపుడు ఈ విషయం సి.ఇ.కి రిఫర్ చేసినట్లు, వారి అప్రూవల్ తీసుకొని చేసినట్లు వుందని చెప్పారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—సి.ఇ. అంటే యస్.ఇ. కన్న ఎక్కువ తెలిసి వుంటుంది, సి.ఇ. యిచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్‌ని ఎస్.ఇ. ఖాతరు చేయలేదని వారు కూడ చెప్పారు. ఎప్పుడు కొనాలో సి.ఇ. కి తెలుసు. కొన్న తరువాత సి.ఇ. యస్ అన్నారని సమాధానం చెప్పారు. ఆడిట్ తరువాత..

మిస్టర్ స్పీకర్ :—ఆర్డరు పెట్టకముందే వారితో డిస్కస్ చేశారు. ఇది జరిగివుంటే ఆడిట్ వారి ముందుకు ఎందుకు తీసుకురాలేదు అని.

శ్రీ జి. వి. సుధాకరరావు :—ఆడిట్ వారి దృష్టికి తేబడింది. In Memo. No. 1317/76 dt. 7-3-1977.

శ్రీ ఎం. ఓంకార్ :—ఆడిట్ రిపోర్టును హౌస్‌ముందు పెట్టిన తరువాత వారు చెప్పారు. తరువాత చెప్పారు కాని ఆడిట్ ఇన్స్పెక్షన్ జరిగేటపుడు గాని, తరువాత డిపార్టుమెంటు రిమార్క్స్‌కి పంపినపుడు గాని, ఫైనల్ నోట్ పంపినపుడు గాని, ప్రింటింగ్‌కి ముందు వీరి అభిప్రాయం తెలుసుకొనడానికి పంపినపుడు ఈ 4 దశలలో ఎప్పుడూ చెప్పకుండా హౌస్‌ముందు పెట్టిన తరువాత చెప్పారు. 1978-79 లో పెట్టిన నివేదిక యిది. ఆడిట్ ఇన్‌స్పెక్షన్ జరిగిన సందర్భములో వారి దృష్టికి తెచ్చామనేది ఎంతవరకు నమ్మాలి. అట్లా అయితే ఆడిట్ రిపోర్టులు అవసరము.

### Allotment of Agricultural Land Under Pochampad Project To Displaced Persons of Ratnapur Etc. Villages in Karimnagar Dist.

155 —

*6554-(S) Q.-Sri P. Goverdhan Reddy : —Will the Minister for Major Irrigation be pleased to state :

(a) the year and extent of allotment of agricultural lands to displaced persons (under Pochampad project) of Ratnapur and Kushtapur village in Oblapur Rehabilitation centre in Karimnagar district and village-wise acreage localized for irrigation under distributory 29 ;

(b) the extent of acreage brought under irrigation by 30th April, 1980 and reasons for large areas remaining un-irrigated eversince their allotment ; and

(c) whether any action has been taken to remedy the defects and damage notice in irrigation works and channals to provide regular and assured irrigation to all lands ?

శ్రీ జి. వి. సుధాకరరావు : —(ఎ) వివరణ సభా సమక్షంలో ఉంచబడింది.

(బి) 1980, ఏప్రిల్ 30 నాటికి రత్నాపూరులో 341 ఎకరాల 35 గుంట్ల భూమి, కుష్టాపురంలో 322 ఎకరాల 27 గుంట్ల భూమి సాగులోనికి తీసుకోని రాబడింది. ఈ ప్రాంతం కాల్వ చిట్టచివరి భాగాన ఉండడం కాల్వ పై భాగాల్లో ఎక్కువ నీరు వినియోగ పడడం వల్ల చిట్టచివరి ప్రాంతాలకు కొరత ఏర్పడడం దీనికి కారణం.

(సి) నమ్మకంగా నీటి సరఫరా జరిగేటట్లు చూడడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి.

STATEMENT VIDE CLAUSE (A)

| Year of the allotment | Name of the Village | Extent of Agricultural land alotted Acs. Gts. | Extent of acarage so far localised under Distributory 29 Acs. Gts. |
| --- | --- | --- | --- |
| 1971—72 | Ratnapur | 450-36 | 390-03 |
| 1973—80 | Ratnapur | 79-09 | |
| | | 520-45 | |
| 1971—72 | Kustapur | 523-28 | 443-36 |
| 1973—80 | Kustapur | 36-30 | |
| | | 559-58 | |

శ్రీ ఆర్. సురేందర్ రెడ్డి (డోర్నకల్) :—ఇన్ని కోట్లు ఖర్చుపెట్టి భారి
10.10 a.m. ప్రాజెక్టులు కట్టినప్పుడు ప్రభుత్వానికి డబ్బు ఆదా చేయాలనే ఉద్దేశంతో పిల్ల కాల్వలను, వాగులను, వర్రెలను త్రవ్వుతూ వున్నారు. వాటివల్ల ఇసుకలో ఎక్కువగా నీరు రావడం లేదు. అందువల్ల డైరెక్టు ఛానల్ ఏర్పాటు చేసే వుద్దేశ్యం వున్నదా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :—టెయిలెండ్ ప్రదేశాలకు నీరు అందడం, నీరు అందకపోవడం అనే దానికి అనేక కారణాలు వున్నాయి. ముఖ్యంగా కాలువకు పైన వున్న రైతులు కాలువను తెంపి నీటిని అధికంగా ఉపయోగించుకుంటూ క్రిందివారికి అందచేయనీయకుండా ఇబ్బంది కల్గించడం జరుగుతున్నది. పిల్ల కాల్వల పని కూడా పూర్తి కాలేదు, పని ప్రారంభం అయింది. వాటి ద్వారా డిస్ట్రిబ్యూషనూ, లైనింగ్ జరిగినప్పుడు టెయిలెండ్ ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా వుంటుంది.

శ్రీ చిన మల్లయ్య (ఇందుర్తి) :—కరీంనగర్ జిల్లాలో మానేరు డామ్ క్రింద మునిగిపోతున్న గ్రామాలకు ఈ ప్రాంతంలో భూములు ఇస్తామని గత సంవత్సరం చెప్పారు. అది అమలు జరిగిందా, లేదా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :—మెయిన్ ప్రశ్నకు దీనికి సంబంధం లేదు. ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ ఆర్. సురేందర్ రెడ్డి :—విర్రెల గుండా, వాగుల గుండా చెరువుల మధ్యా నీటిని ఆపేస్తూ వుండడం వల్ల చివరి ప్రదేశాలకు నీరు అందటం లేదు. ఒరిజినల్ ప్లాను ప్రకారం డైరెక్టుగా చానల్‌ను తీసుకువెళ్ళే ప్రయత్నం చేశారా, చేస్తున్నారా, లేక చేయబోతున్నారా ?

శ్రీ జి.వి. సుధాకరరావు :— విర్రెలు, వాగుల నుండి నీరు తీసుకోకుండా తగు ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది. సభ్యులు జనరల్‌గా చెప్పారు. ఏ ప్రాంతంలో అట్లా జరుగుతున్నదో చెపితే వెంటనే చర్యలు తీసుకుంటాము. ప్లాను ఎలా వున్నా నీరు పిల్ల కాల్వలలోకి పోకుండా పొదుపుచేసి టెయిలెండ్ ప్రాంతాలకు అందించాలని ప్రభుత్వం అనుకుంటున్నది. ఏ పరిస్థితులలో కూడా నీరు దుర్వినియోగం కాకుండా సక్రమంగా ఆయకట్టుదార్లకు అందచేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం.

Closing down of Government Carpet Weaving Training Centre at Eluru

156—

*6757-Q-Sri V. Sobhanadreeswara Rao :—Will the Minister for Small Scale Industries be pleased to state:

(a) whether the Government of Andhra Pradesh have taken a decision to close down the Government, Carpet Weaving Training Centre at Eluru ; and

(b) if so, the reasons therefor ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— లేదని చెప్పినందుకు సంతోషం తివాసి నేత మన రాష్ట్రంలో గూడా ప్రధానమైనది కాబట్టి దీనిని ఎక్కువగా డెవలప్ చేయడానికి శిక్షణ పొందే అభ్యర్థుల సంఖ్యను పెంచి, ఆర్థికంగా సహాయం చేయటానికి ప్రభుత్వం తగిన చర్య తీసుకుంటుందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— ఎ. పి. ఎస్. ఎస్. ఐ. డి. సి, క్రింద లోకల్ బ్యాంకు అసిస్టెన్స్‌తో కాంప్లెక్స్‌తో పెట్టటానికి ప్రపోజల్స్ పంపించారు, ఏలూరులో వున్న ఏడు కేంద్రాలలో 700 మందికి ట్రయినింగ్ ఇవ్వడం జరిగింది. వారిలో 400 మందికి ఉపాధి కల్పన కల్పించడం జరిగింది. మిగిలినవారికి కోపరేటివ్ సొసైటీల ద్వారా, లేక వారే ఇండివిడ్యువల్‌గా నడుపుకుంటే లూమ్స్ సరఫరా చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## L. A. Qs. POSTPONED FROM 5-3-81

### Condition of Running of each Generating set in Kothagudem Power Station.

77—

*6350—Sri G. Sundaraiah (Alur) :–Will the Minister for Power be pleased to state :

(a) the hours of running of each generating set in Kothagudem Power Station in the months of February, March and April in 1979 and 1980 and the respective units generated by each set;

(b) the maximum and minimum load at which each of these sets are run in the same months of February, March and April in the years 1979 and 198(

(c) whether it is brought to the notice of the Government by the State Electricity Board that the Generating Sets are being run in conditions that naturally require shut down;

(d) if so, when; and

(e) the action taken by the Government thereon ?

శ్రీ ఎ. పిరప్ప (విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి):—(ఎ), (బి) సమాధానం సభాసమక్షంలో ఉంచబడింది.

(సి) కొత్తగూడెం థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రంలోని ఉత్పాదక సెట్లు సహజంగా మూసివేయవలసిన పరిస్థితులలో పనిచేసిన సందర్భాలేమీ లేవు.

(డి), (ఇ) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

(a) STATEMENT SHOWING KOTHAGUDEM THERMAL POWER STATION UNITS-RUNNING HOURS AND UNITS GENERATED

| KTAS Units | Year 1979 February Running Hours | February Units Generated MU | March Running Hours | March Units Generated MU | April Running Hours | April Units Generated MU | Year 1980 February Running Hours | February Units Generated MU | March Running Hours | March Units Generated MU | April Running Hours | April Units Generated MU |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 672.00 | 26.355 | 732.12 | 28.250 | 679.19 | 21.465 | 688.10 | 22.430 | 744.00 | 26.310 | 593.50 | 18.280 |
| 2. | 602.20 | 19.655 | 709.20 | 22.450 | 639.47 | 18.960 | 656.40 | 16.950 | 744.00 | 16.415 | 417.10 | 7.336 |
| 3. | 672.00 | 16.785 | 591.59 | 12.675 | 718.38 | 17.400 | 616.50 | 26.110 | 537.00 | 27.650 | 720.00 | 29.380 |
| 4. | 672.00 | 15.790 | 701.33 | 16.160 | 679.35 | 15.790 | 693.55 | 34.315 | 622.45 | 28.515 | 720.00 | 30.155 |
| 5. | 670.25 | 45.248 | 593.01 | 34.981 | 648.22 | 36.260 | 452.53 | 23.296 | 203.10 | 8.452 | — | — |
| 6. | 143.48 | 5.690 | 130.07 | 5.220 | 352.25 | 15.620 | 383.36 | 37.630 | 674.25 | 33.950 | 582.22 | 31.370 |
| 7. | 585.18 | 32.573 | 669.08 | 37.123 | 534.36 | 34.854 | 256.14 | 14.104 | 426.48 | 28.251 | — | — |
| 8. | 546.38 | 39.101 | 705.25 | 52.636 | 689.43 | 47.504 | 564.50 | 42.321 | 703.34 | 54.427 | 508.32 | 41.930 |

(b) STATEMENT SHOWING KOTHAGUDEM THERMAL POWER UNITS —MAXIMUM & MINIMUM LOADS (MW)

| Unit | Year 1979 | | | | | | Year 1980 | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | February | | March | | April | | February | | March | | April | |
| | Mx. | Min. | Mx. | Min. | Mx. | Min. | Mx. | Min. | Mx. | Min. | Mx. | Min. |
| 1. | 44 | 13 | 45 | 16 | 42 | 14 | 40 | 15 | 40 | 8 | 40 | 22 |
| 2. | 40 | 20 | 36 | 23 | 38 | 18 | 30 | 17 | 28 | 18 | 28 | 15 |
| 3. | 30 | 15 | 27 | 18 | 28 | 18 | 52 | 26 | 51 | 25 | 51 | 15 |
| 4. | 24 | 24 | 26 | 24 | 26 | 24 | 55 | 26 | 55 | 28 | 55 | 28 |
| 5. | 85 | 50 | 85 | 35 | 75 | 35 | 72 | 40 | 53 | 35 | — | — |
| 6. | 60 | 25 | 80 | 30 | 60 | 30 | 80 | 30 | 75 | 40 | 62 | 40 |
| 7. | 74 | 40 | 104 | 40 | 100 | 40 | 90 | 35 | 98 | 40 | — | — |
| 8. | 96 | 35 | 110 | 40 | 100 | 30 | 98 | 40 | 90 | 40 | 95 | 45 |

శ్రీ సి. సుందరరామయ్య:- మాగ్జిమమ్ మినిమమ్ లోడ్ చూస్తే నడవవలసిన పరిస్థితిలో నడవడం లేదని చెప్తున్నది అలా ఎప్పుడు తెలుసుకున్నారు? 60 మెగావాట్స్ సెట్‌ను 30 మెగావాట్స్‌మీద రన్ చేస్తున్నారు. సిక్‌గా వుండి రన్ చేస్తున్నారా లేక అవసరం లేక రన్ చేస్తున్నారా? సిక్‌గా వుండి రన్ చేస్తుంటే ఇట్ ఈజ్ అన్‌హెల్దీ కండిషన్ దట్ ఇట్ షుడ్ బి షట్ డౌన్, అనేది ఎప్పుడు తెలుసుకున్నారు? ఇప్పటికైనా బోర్డు తెలిపిందా లేదా?

10-20 a.m. శ్రీ ఎ. వీరప్ప:-- అవి ఓల్డ్ డిజైన్స్. వీలైనంతవరకు రిపేర్సు చేసి కండిషనులో పెడుతున్నాము సెట్స్ వన్ బై వన్ రిపేరు చేసి కండిషనులో పెడుతున్నాము.

Raping of a girl by Asst. Sub-Inspector of Police at Anakapalli

81—

*6738-Sri M. Venkaiah Naidu:-Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that one Assistant Sub-Inspector of Police entered the House of a girl on 2nd August, 1980 at Anakapalli and raped her;

(b) if so, the action taken by the Government against the Officer, and

(c) whether it is also a fact that the girl was beaten up by the Police Officer.

Sri K. Prabhakara Reddy:-(a), (b) (c): On 2-8-80 the Assistant Sub-Inspector of Police of Anakapalli Police Station in a drunken mood entered the house of a woman by name Kasireddy Nookaratnam and beat her. She did not complain of rape by the accused. A case was registered and a charge sheet was filed. The accused was convicted and sentenced to suffer Rigors Imporisounment for three months each offence u/s. 342 and 354 IPC, and also one month Rigorous Imprisonment u/s 323 IPC by the AJFCM, Anakapalli on 3-1-1981, for outraging the modesty of the woman wrongful confinement and causing simple injury. The Assistant Sub-Inspector was removed from service with effect from 3-1-1981.

Checking of the Pockets of All people returning homes after second show by the Police

82—

*6849—Sri M [illegible]akar:—Will the Minister for Home be pleased to state:

(a) Whether it is a fact that the Government have given any directive in the month of September 1980 to the police to check the

pocke's of all the people returning homes after the second show in the twin cities with special reference to the area near Noble Talkies, Mallepally, Hyderabad;

(b) if so, the reasons therefor; and

(c) if not, the action proposed to be taken against the police officials who are unauthorisedly searching the pockets of the public.?

Sri K. Prabhakar Reddy—(a). (b) and (c) : Sir, with a view to check anti-social elements and for prevention of crime, Policemen will search persons moving in suspicious circumstances on roads after the second-show crowds disperse.

శ్రీ యం. ఓంకార్:— యాంటి సోషల్ ఎలిమెంట్సు సస్పిసియస్ సర్కమ్ స్టాన్సెస్‌లో తిరుగుతూ వుంటే చెక్ చేయడానికి అభ్యంతరం లేదు. కాని దానిని అడ్డంగా పెట్టుకొని మామూలు పాసింజర్సును, సినిమా చూచి పోయేవారిని చెక్ చేయడమే గాకుండా జేబుల్లో వున్న డబ్బును, కొట్టివేశారని నగలు కొట్టివేశారని పిర్యాదులు వచ్చాయా? అటువంటి సంఘటనలు ముందు జరగకుండా చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. ప్రభాకర రెడ్డి: —అటువంటివారిపైన ఆ విధంగా చెక్ చేయడం లేదు, అట్లా జరుగదు, జరుగకూడదు. కాని ఆ విధంగా చెక్ చేసినప్పుడు చాలా మంది వద్ద నైఫ్స్, సైకిల్ చేన్స్ అభ్యంతరకరమైన వస్తువులు చాలా వరకు దొరుకుతున్నాయి. కాబట్టి ఆ మధ్య చోరీలు డీకాయిట్సు జరిగాయి. సెకండు షో అయిపోయిన తరువాత nobody is supposed to move in the streets, unless he has some other interest. So, the suspected people are being interrogated.

## Short Notice Questions And Answers-

### Appointment Of Harijans As Village Officers

156—A

S, N. Q. No. 8028-Y Sri M. Eranna :—Will the Minister for Revenu be pleased to state:

(a) Whether it is a fact that orders were issued in 1976 for appointment of Harijans as village officers, and that training was also given to some of them;

(b) Whether it is also a fact that they were not appointe according to the percentage, but at the rate of one person in on district;if so, the number of Harijan Karanams and village Munsiffs in the State;

(c) whether any Harijan was replaced by a person belonging to the upper classes; and

(d) If so, the number of such cases in Kurnool district and the reasons therefor?

రెవిన్యూ శాఖమంత్రి తరపున న్యాయశాఖమంత్రి (శ్రీ. ఇ. అయ్యపురెడ్డి).-

(ఎ) రెవిన్యూ డివిజనులో ఉత్పన్నమయ్యే ప్రతి రెండవ ఖాళీని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులకు రిజర్వు చేస్తూ 23.5.1977 తేదీ గల రెవిన్యూ శాఖ వారి ఎం. ఎస్. నెం. 604 జీ.ఓలో ఉత్తర్వులు జారి చేయబడ్డాయి.

(బి) 23. 5. 1977 తేదీ గల ఎం. ఎస్ నెం. 604 జి ఓ. లో ఉత్తర్వు చేసిన రిజర్వేషను నియమాన్ని ఆంధ్రప్రదేశ గ్రామాధికారుల సర్వీసు నియమావళిలో చేర్చడం జరిగింది. నియామకాలు చేయటంలో ఆ నియమాన్ని అమలు జరుపుతున్నారు. ఇంతవరకు గ్రామాధికార్లుగా శిక్షణ పొందిన 259 మంది హరిజనులను నియమించటం జరిగింది.

(సి,డి) 1969- ఆంధ్రప్రదేశ గ్రామాధికారుల (వి.ఎ.పి) నియమావళి లోని 8వ నియమం ననుసరించి, బర్తరఫు అయిన లేదా తొలగించబడిన ఒక గ్రామాధికారి అపీలుపై లేదా రివిజనుపై తిరిగి ఉద్యోగంలో చేర్చుకోబడినపుడు అనా చేరిన తేదీ నుండి అతన్ని తిరిగి చేర్చుకొనుటకు ముందు ఆ ఖాళీలో ఉన్న వ్యక్తి పదవికి కోల్పోవలసిన వుంటుంది. కర్నూలు జిల్లాలోని బుక్కపట్నం శాశ్వత గ్రామ కరణం సర్వీసు నుండి తొలగించారు, ఆ ఖాళీ రెండవ ఖాళీ అయినందు వల్ల దానిని అర్హుడైన హరిజనుణ్ని నియమించి భర్తీ చేశారు. ఆ తరువాత, భూమి శిస్తు కమీషను గారు శాశ్వత ఉద్యోగి అప్పీలును అనుమతించి శాశ్వత ఉద్యోగిని డ్యూటీలోకి తిరిగి చేర్చుకున్నారు. ఆ స్థానంలో శాశ్వత ఉద్యోగిని తిరిగి చేర్చుకొన్నందువల్ల 8వ నియమం అంతమైంది క్రింది ప్రకారం ఆ ఖాళీలో హరిజనుని నియమం. ఆ హరిజన అభ్యర్థి రిట్ పెటిషను దాఖలు చేసుకొన్నారు. అది పెండింగులో ఉన్నది. ఈలోగా 16. 5. 1980 తేదీన శాశ్వత కరణం డ్యూటీలో చేరారు.

శ్రీ బి. సమ్మయ్య :—అధ్యక్షా, మంత్రిగారు ఎ, బి, కి సమాధానమిస్తూ జి.ఓ. 604 తేది 23-5-77 ప్రకారం ఎస్.సి. రిజర్వేషన్స్ అమలు చేయాలని కరణములను ఆ విధంగా నియామకం చేయాలని వుందని అన్నారు. అది వున్నప్పటికి సరిగా అమలు జరుగడంలేదని యింతవరకు ప్రభుత్వ దృష్టికి ఎన్ని పిటిషన్లు వచ్చాయి ? వాటి గురించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నది. స్పెసిఫిక్‌గా బి,లో ఎంతమంది కరణాలు యిప్పుడు పని చేస్తున్నారంటే 259 మంది అన్నారు. రాష్ట్రములో కరణాల సంఖ్య ఎంత ? రూలు ఆఫ్ రిజర్వేషను ప్రకారంగా యీ 259 మంది వున్నారా ? లేకపోతే యిప్పుడు రూల్ ఆఫ్ రిజర్వేషను ప్రకారం వారిని ఎపాయింటు చేస్తారా ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఇప్పుడు ఖాళీ చేస్తే వ్యక్తి చేయడానికి రూలు వుంది ఉండేవారిని తొలగించేదానికి వీలు వుండదు. తరతరాలుగా వున్నవారిని తొలగించి చేయాలనేది కాదు. ఇకముందు ప్రాస్పెక్టివ్ వేకెన్సీస్‌కు సంబంధించి ఫిలప్ చేయవలసి వచ్చినప్పుడు దీనిని పాటించడం జరుగుతోంది.

శ్రీ యం. అదయ్య :— ఫ్యూచరు వెకెన్సీస్‌లోనే చేయమంటున్నాము. ప్రస్తుతం వున్నవారిని తీసివేయమనడం లేదు. ఉన్నటువంటి వెకెన్సీస్‌లో ప్రస్తుతం రాష్ట్రములో యీ కేటగరీస్ ఎన్ని వున్నవి ? ఆ కేటగరీస్‌లో ఎంతమంది ఎస్.సి. ఎస్.టి. లకు యిచ్చారు ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఉన్నటువంటి 25% మందికి రూలు స్ట్రిక్టుగా ఫాలో అవుతున్నాం. ఏదైనా ఫాలో కాలేదని గౌరవ సభ్యులు మా నోటీసును తెస్తే ఫాలో కానందుకు కన్‌సరన్డు అఫిషియల్స్‌పైన డిస్‌ప్లినరీ యాక్షను తీసుకోవడం జరుగుతుందని నేను హామి యిస్తున్నాను.

Arrest of V D.O., Koratla on 24-2-1981

156-B—

S. N. Q. No.8029-Q:-Sarvasri Poola Subbaiah, P. Janardhan Reddy:—Will the Minister for Home be pleased to state

(a) whether it is a fact V. Gangareddy, Village Development Officer, Koratla, Metpally Taluk, Karimangar District has been arrested on 24-2-1981 and was beaten causing multiple injuries; and

(b) if so the reasons therefor?

Sri K. Prabhakara Reddy :-(a) and (b) : Yes Sir, Sri V. Gangareddy was beaten by Head Constable 466 Satyanarayana of Koratla Police Station with a stick causing injuries. The Head Constable has been placed under suspension on 8-3-1981 and departmental enquiry ordered.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఆ వి.డి.ఓ.ను అరెస్టు చేశారు, కొట్టారు, ప్రాక్చరు అయింది. సరే జమేదారును సస్పెండు చేశామన్నారు. వి.డి.ఓ. ది సబిన్స్పెక్టరు ర్యాంకు, ఎస్.ఐ. పోయి అరెస్టు చేయాటం, ఠానులో కొట్టడం నేరం. కొట్టారని సస్పెండుచేశారు బాగానే వుంది. ఎ.ఎస్.పి. వచ్చి ఆయనను తీసుకుపోయి దానిలో వేసి కొట్టారు. The Man who has arrested is the A. S. P. Not the Jamadar. The responsibility lies on the A.S.P, not on the Jamadar. Any action is proposaed against the A.S.P.s

Sri K. Prabhakara Reddy:—I do not know whether the Hon.ble Members is having correct information, in regard to this case. Whether he is V.D.O.. B.D.O. or Collector, when he has committed an offence and when he is involved in a case, the law will take its own course. However. the departmental enquiry is ordered.

10-30 a.m. కోరట్ల పోలీసు స్టేషనుకు సంబంధించిన మన్నెగూడెం గ్రామంలో రెండు గ్రూపులు ఉన్నాయి. అక్కడ వారు బాధ్యతా రహితంగా గ్రామ కక్షలతో వాళ్లున్నట్లు నా దగ్గర సమాచారం ఉంది. అక్కడ రాళ్లు వగైరాలతో ఆ రెండు గ్రూపుల వారు కొట్టుకుంటే పోలీసువారు అక్కడికి వెళ్ళారు. అక్కడి పట్వారీ ఒక గ్రూపుకు, వి.డి.ఒ ఇంకొక గ్రూపుకు లీడర్లు. ఆ ఇద్దరిని అరెస్టు చేయడం జరిగింది. వారిని పోలీసు స్టేషనుకు తీసుకొని పోవడం జరిగింది. ఆ రాత్రి అక్కడ హెడ్ కానిస్టేబులు ఉన్నాడు. ఆయన కర్రతో కొట్టాడనే ఆరోపణ చేయడం జరిగింది. అది రుజువు అయింది కనుక అతనిని సస్పెండు చేయడం జరిగింది. దీనిలో ఎ. ఎస్. పి. సంబంధం లేదు. వి డి. ఒకు ఈ గ్రామ తగాదాలలో సంబంధం ఉన్నట్లు రుజువు అయింది. అందులో ఉన్నాడు కనుక 151వ సెక్షను క్రింద వారినందరిని మెజిస్ట్రేటుదగ్గర ప్రొడ్యూస్ చేయడం జరిగింది. తరువాత వారికి బెయిల్ దొరికింది. ఈ విధంగా యాక్షను తీసుకున్నాము. తరువాత డిపార్టుమెంటల్ ఎంక్వయిరి జరుగుతున్నది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— వి.డి.ఒ గారిని ఎ.ఎస్.పి గారు అరెస్టు చేసారా, హెడ్ కానిస్టేబులు అరెస్టు చేసాడా?

మిస్టరు స్పీకరు :—ఎ.ఎస్.పి గారు కాదని మంత్రిగారే చెప్పారు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— కొట్టింది హెడ్ కానిస్టేబులు. అరెస్టు చేసింది ఎ.ఎస్.పి అని సమాచారం ఇస్తున్నాము. అది తెలుసుకోండి. వి.డి.ఒ ఇటువంటి కేసులలో ఇన్‌వాల్వ్ అయినట్లు మంత్రిగారు చెబుతున్నారు. సెక్షను 151 క్రింద అరెస్టు చేయాలి. ఆయన పేరు ఎఫ్.ఐ.ఆర్ లో లేదు. ఎఫ్.ఐ.ఆర్ లో లేనప్పుడు అదే రోజున ఏ ఆధారం మీద ఆయనను అరెస్టు చేసారు?

శ్రీ కె. ప్రభాకర రెడ్డి :— ఎఫ్.ఐ.ఆర్ లో లేదనే విషయం వాస్తవం కాదు. వారిని తీసుకొని పోయిన తరువాత పోలీసు స్టేషనులో పెట్టడం జరిగింది. వెంటనే జగిత్యాల జుడిషియల్ ఫస్టు క్లాస్ మెజిస్ట్రేట్ దగ్గర ప్రొడ్యూస్ చేసారు. 25-12-1981న వారికి బెయిల్ దొరికింది. సత్యనారాయణ అనే హెడ్ కానిస్టేబుల్ కొట్టాడని యాక్షను తీసుకోవడం జరిగింది. ఎ.ఎస్.పి అరెస్టు చేయడం ఏమీ జరుగలేదు.

శ్రీ ఎ. రాజారాం (బుగారమ్) :— వి.డి.ఒ. గంగారెడ్డి గారు పోలీసు స్టేషనుకు పోయారా? లేక ఆయనను ఎవరయినా తీసుకొని వెళ్ళారా? గంగా రెడ్డిగారు ఎవరినైనా కొట్టారా ?

శ్రీ కె. ప్రభాకర రెడ్డి:— పట్వారి, వి.డి.ఒ గ్రామ కక్షలతో కొట్లాడు కోవడం వల్ల వారిని అరెస్టు చేసి తీసుకొనిపోయి పోలీసు లాకప్‌లో పెట్టడం జరిగింది. అక్కడ హెడ్ కానిస్టేబుల్ కొట్టారనే ఆరోపణలో సత్యం ఉందని హెడ్ కానస్టేబులును సస్పెండు చేయడం జరిగింది.

## Grant for II World Telugu Conference

156—C.

S.N.Q. No. 8028-V—Sarvasri B. Rama Rao, B. Sitaramaiah, K.Satyanarayana:-Will the Minister for Special Employment Schemes and Cultural Affairs be pleased to state:

(a) The amount grant by the Government for II World Telugu Conference to be held in Kaula Lampur in the month of April, 1981;

(b) if so, how it is proposed to be utilised;

(c) whether any amount has been paid to the Travel International which is not a recognised travel agency towards fares for the artists and delegates to the II World Telugu Conference. and

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఎ). అధ్యక్షా, 21-1-1981వ తేదీన ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇంటర్నేషనల్ తెలుగు ఇనిస్టిట్యూట్ వారికి గ్రాంట్సు ఇన్ ఎయిడ్ క్రింద మంజూరు చేయడం జరిగింది.

(బి) ఆ రకంగా మంజూరు చేసిన మొత్తాన్ని ఈ క్రిందనుదహరించిన పద్ధతులలో ఖర్చు చేయడానికి నిర్దేశించారు

| | | |
|---|---|---|
| 1. | సావనీరు ప్రచురణ నిమిత్తం | రూ. 1,50,000 |
| 2. | మోనోగ్రాఫ్ల ప్రచురణ నిమిత్తం | రూ 1,00,000 |
| 3 | సాంస్కృతిక ప్రదర్శన నిమిత్తం | రూ. 1,00,000 |
| 4. | కళాకారులకు, కవులకు, విద్యావేత్తలకు, అధికారులకు ప్రయాణ భత్యాలు | రూ. 5,50,000 |
| 5. | పరిపాలనాత్మక ఖర్చులతోసహా ఇతర వ్యయం | రూ. 1,00,000 |

సి ప్రాధమిక ఏర్పాట్లు చేసే నిమిత్తం 21-2-1981వ తేదీన ట్రావెల్ ఇంటర్నేషనల్కు ఒక లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. కౌలాలంపూర్, పినాంగ్, సింగపూర్ లలో వసతి రిజర్వేషను నిమిత్తం మరొక మూడు లక్షల రూపాయలు ట్రావెల్ ఇంటర్నేషనల్కు చెల్లింపబడింది. ఈ రకంగా ఇచ్చిన మొత్తం అంతా పార్టు పేమెంటుగా, అందులో కొంతవరకు జరిగిన పేమెంటుగా నాన్ అఫీషియల్ డెలిగేట్సు నిమిత్తం 7-3-81న ఇవ్వడం జరిగింది. ఈ ట్రావెల్ ఇంటర్నేషనల్ వారు రికగ్నయిజ్డు ట్రావెల్ ఏజంటు మాత్రమే. ఎందుకంటే వారికి రిజర్వు బ్యాంకునుంచి రిక్వయిర్డు లైసెన్సు ఉంది.

డి. అంతర్జాతీయ తెలుగు సంస్థ ఇందునిమిత్తం నామినేటు చేసిన ఆయా సంఘాలు కళాకారులను, సెమినార్ లో పాల్గొనేవారిని సూచించింది. మహా సభలకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించుటకు—ను ప్రభుత్వం నామినేటు చేసిన సంఘాలు ఈ జాబితాను పరిశీలిస్తున్నాయి. ఇంతవరకు అది ఫైనలైజు చేయడం జరుగలేదు.

శ్రీ బి. రామారావు :—ఈ ట్రావెల్ ఏజన్సీలనుంచి టెండర్లు ఏమైనా పిలిచారా ? పిలిస్తే ఆ టెండర్లు ఆ టెండరుదార్ల సమక్షంలో ఓపెన్ చేసారా ? చేస్తే ఎప్పుడు చేసారు ? ఈ ట్రావెల్ ఇంటర్నేషనల్ వారికి బ్యాంకు ఫెసిలిటీసు మొదలైనవన్నీ ఉన్నాయని చెప్పారు. అవన్నీ మీరు పరిశీలన చేసారా ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—కొటేషన్సు పిలవడం జరిగింది. వీటికి 22వ తేదీ ఆఖరిరోజు అని చెప్పడం జరిగింది. ఆ రకంగా 22వ తేదీలోగా 10మంది కొటేషన్సు ఆఫర్ చేసారు, 24వ తేదీవరకు ఇంకొక నలుగురు కొటేషన్సు

దాఖలు చేసారు. 28వ తేదీన ఇంకొకరు కొటేషను ఇచ్చారు. 28వ తేదీన బోర్డు ఆఫ్ గవర్నర్సు సమావేశంలో వీటన్నింటిమీద చర్చచేసి తుది నిర్ణయం తీసుకున్నారు 22వ తేదీ ఆఖరి రోజు అని చెప్పినా 28వ తేదీవరకు వచ్చిన మొత్తం అన్నీ లెక్కలోకి తీసుకొని ఎవరైతే లోయస్టు అయ్యారో వారికి ఇవ్వాలని గవర్నింగు బాడీవారు నిర్ణయం చేయడం జరిగింది. లోయస్టు రావడం వల్ల ట్రావెల్ ఇంటర్ నేషనల్ వారికి ఇవ్వడం జరిగింది. వారికి ఇప్పుడు రిజర్వు బ్యాంకు ఆమోదం ఉందా అని అడిగారు. They are having the R.B.I. pesmission to arrange for required foreign exchange for group travels. ఇది దానికి సంబంధించిన సమాచారం

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఈ కొటేషన్సు పిలవడానికి గాని, టెండర్సు పిలవడానికి గాని మీరు పెట్టిన లాస్టు డేటు ఎప్పుడు? ఆ లాస్టు డేటు లోపల మీ దగ్గరికి వచ్చిన కొటేషన్సు ఇచ్చిన ఏజన్సీల పేర్లు ఏమిటి? వారు కోటు చేసిన మొత్తాలు ఏమిటి? తరువాత ట్రావెల్ ఇంటర్ నేషనల్ ద్వారా మాత్రమే మీరు ప్రపంచ తెలుగు మహాసభలకు వెళ్ళాలి అనే నియమాన్ని మీరు విధించిన మాట వాస్తవమేనా? అది వాస్తవము అయినచో దానికి కారణాలు ఏమిటి?

10-40 a.m. శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—అధ్యక్షా, ఇప్పుడు నేను ముందు మనవి చేసినట్లు 22వ తారీకు ఆఖరి రోజు అని ఆలోగా కొటేషన్సు కావాలి అని ప్రకటించిన మాట ఆ రకముగా వచ్చిన వారు 10 మంది అని చెప్పాను. ఆ పది మందిలో ఈ ట్రావెల్ ఇంటర్ నేషనల్ కూడా ఉన్నారు. ఆ పది మంది 1 ఎయిర్ ఇండియా, 2 షెరీఫ్ ట్రావెల్సు, 3. ట్రావెల్ ఎయిర్ లైన్సు, 4. ట్రావెల్ ఎక్స్ప్రెస్, 5. ట్రావెల్ వింగ్సు, 6 హెవీ ట్రావెల్సు, భారత్ ట్రావెల్సు, 8. వరల్డు టూర్సు అండ్ ట్రావెల్సు, 9. ట్రావెల్ ఇంటర్ నేషనల్, 10. ఈశ్వర్ ట్రావెల్సు వీరు అనుకున్నటువంటి టైములోగా, గడువులోగా ఇచ్చిన వారు. వీరు గాక తరువాత వచ్చినవారు ఇంకో 4గురు. ఆ తరువాత వచ్చినవారు ఒకరు. అయితే ఇప్పుడు ఫైనలుగా సెలెక్టు చేసినటువంటి ఈ ట్రావెల్ ఇంటర్ నేషనల్ వారు అనుకున్న గడువులో వచ్చినటువంటివారు, వీరు కాకుండా తరువాత వచ్చినవారు నలుగురు ఎయిర్ లంక, సీతా క్రిపా ట్రావెల్సు జి. కె. ట్రావెల్సు రామ మోహన అండ్ కంపెనీవారిని కూడా దృష్టిలో పెట్టుకున్నారు అనే విషయాన్ని మనవి చేశాను. పోతే లోయస్టు ఏమిటి అని కూడా అడిగారు. నాలుగు సెక్టార్సు క్రింద దీనిని విభజించారు 1. మద్రాసు-కౌలాలంపూరు మళ్ళీ తిరిగి మద్రాసు, తరువాత మద్రాసు—పేనాంగ్—కౌలాలంపూర్—సింగపూర్—మద్రాసు. 3. మద్రాసు—బాంకాంగు—మనిల్లా—కౌలాలంపూర్—మద్రాసు అది ఇంకో సెక్టరు. మద్రాసు - బాంకాంగు, హాంకాంగు—టోకియో ఒసాకా నాలుగు సెక్టార్సు పెట్టారు, వీటిలో ఒక్కొక్క సెక్టారుకి ఒక కొటేషను ఈ నాలుగు సెక్టారులలో లోయస్టు వచ్చినటువంటిది ట్రావెల్ ఇంటర్ నేషనల్

మాత్రమే. తరువాత ట్రావెల్ ఇంటర్ నేషనల్ లో మాత్రమే ప్రయాణం చేయాలి అనేది ఎక్కడా ఏమీ లేదు ఆఫిషియల్ గా ఎవరైతే డెలిగేట్సు ప్రభుత్వం తరపున ఛాయపరచబడ్డారో వారు ఎయిర్ ఇండియాలో మాత్రమే ప్రయాణం చేస్తారు. అదిగాక మరి కొంతమంది మొత్తం డబ్బు అంతా వారే ఖర్చు చేసుకుని ప్రయాణం చేయదలచుకున్నట్లయితే ఇంటర్ నేషనల్ తెలుగు ఇన్స్టిట్యూట్ వారు వారి సహాయము కొరకు కొన్ని ఏర్పాటు చేయాలని ఉద్దేశించారు. ఆ ఏర్పాట్లు ఇవి మీరు ఎవరైనా రాదలచుకుంటే మీ ఇష్టము వచ్చిన మనుషులు అందరూ కూడా ఇందులో రావచ్చు. మీ పేర్లు నమోదు చేసుకోవచ్చు అని దానికి ఆఖరు రోజు గడువు క్రింద పెట్టి ఎడ్వర్టైజు చేయుడం జరిగింది. దానిని అనుసరించి దాదాపు 600 మంది ఈ డబ్బు కట్టినారు. దానికి ఇష్టము వచ్చిన వారే డబ్బు కట్టినారు. దానికి ఇష్టము లేకపోతే అభ్యంతరము లేదు; ఎప్పుడయినా మానివేయవచ్చు. International Telugu Institute has therefore arranged for the following tours to enable the delegates to attend the second World Telugu Conferenee and visit South-East Asian countries as tourists అంటే టూరిస్టులుగా కూడా ఇంత దూరము వచ్చిన తరువాత అవి అన్ని చూడాలి అని వారికి ఉంటుంది కాబట్టి ఆ సౌకర్యం కల్పించే నిమిత్తం వారు చేసినటువంటి ఏర్పాట్లలో ఇది ఒక భాగము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— మీరు రెండవ ప్రశ్న పిలవలేదు. క్వశ్చన్ను పిలిచారు. కనుక అనుమానం వచ్చింది. క్వశ్చన్ను క్వాలిఫికేషన్స ఫుల్ ఫిల్ కాలేదు అని మా సమాచారం. ఏ ట్రావెల్ ఏజన్సీకి అయినాగాని ఇంతకు ముందు ఇంటర్ నేషనల్ ఎయిర్ ట్రావెల్ లో ఎక్స్పీరియన్స ఉండాలి ఈ ఏజన్సీకి ఇదివరకు ఎటువంటి ఎక్స్పీరియన్సు లేదని ఎడ్వర్టైజుమెంటు ఇచ్చిన మాట నిజమా? వారికి లోకల్ గా ఆఫీసు ఉండాలని వుంది. వారు బెంగుళూరు బేసుడు వారికి హైదరాబాదలో ఆఫీసు లేనిమాట నిజమేనా? ఇంటర్ నేషనల్ ఎయిర్ ట్రాన్సుపోర్టు ఎసోసియేషన్ లో వీరు సభ్యులుగాని మాట నిజమేనా? This is one of the pre-conditions for assigning the job in this regard. ఈ ఏజన్సీ ద్వారా పోయిన వ్యక్తి డెలిగేటుగా పరిగణించబడతారు మిగతా వారికి ఈ వరల్డు తెలుగు కాన్ఫరెన్సులో డెలిగేట్ అవడానికి వీలు లేదు అని చెప్పిన కండిషను నిజమేనా?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— ఆ రకముగా డబ్బు కట్టినవారు మాత్రమే డెలిగేట్సు అనేది లేనే లేదు. అది జరగనే జరగదు. వారికి కూడా ఈ డెలిగేట్సుకి ఇచ్చే సౌకర్యాలు కల్పించడం జరగుతుంది. The list of official delegates will be finalised by the Goverment and International Telugu Institute will not undertake it.

(Sri A. Eswara Reddy in the Chair).

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు — ఈ ట్రావెల్ ఇంటర్ నేషనల్ ద్వారా టికెట్ రిజర్వు చేయించుకున్న వారు మాత్రమే మలేసియాలో జరగబోయే తెలుగు మహాసభలకు ప్రతినిధులుగా ఎలా చేయబడతారు అని స్పష్టంగా ఎడ్వర్

టైజుమెంటులో స్పష్టంగా తెలుగులో ఉంది. ఈనాడులో మేము చదివాము. మంత్రిగారి దగ్గిర తెలుగు ఎడ్వర్ టైజుమెంటు ఉంటే చదివి చెప్పవలసినది కోరుతున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— తాను చదివి చెప్పి ఉంటారు. ఎందుకంటే ఇది కామన్ పర్పస్, ఏమీ పొరబాటు జరగలేదు జరిగితే దిద్దుతాము కూడా. ఇది కేవలం ఇంటర్ నేషనల్ తెలుగు ఇన్ స్టిట్యూట్ వారు చేసిన ప్రోగ్రాం ఇది అఫిషియల్ డెలిగేట్సు కోసము కాదు. గవర్నమెంటు డెలిగేట్సు ఇండియన్ ఎయిర్ లైన్సు ద్వారా మాత్రమే ఖర్చు చేయాలి. ఎవరైతే ప్రయివేటు పెర్సన్సు మొత్తం ఖర్చు పెట్టుకొని పేర్లు నమోదు చేసుకున్నారో వారి నిమిత్తం ఇంటర్ నేషనల్ చేసిన కార్యక్రమం కాని ఇంకొకటి కాదు. అది ప్రయివేటు ఇండివిడ్యువల్స్ వారి కొరకు ఇచ్చిన డబ్బులోనుంచే వారికి ఖర్చు చేయడం జరుగుతుంది. ఇక ఎవరైతే ఎడ్వర్ టైజుమెంటు ఏమి చేసినారు అనే విషయం In coming delegates are requested to apply with an initial deposit of Rs. 1,000/—. For further details contact conference Secretariat. ఇది ఇందులో ఉన్న విషయం ఎవరయితే వెళ్ళాలని అనుకుంటున్నారో వారు ఉరకంగా కట్టండి అని ప్రకటనచేశారు. గవర్నమెంటు దగ్గరికి వచ్చిన తరువాత మేము చెప్పేది ఏమిటంటే దానం ఎంచుకోగలిగినటువంటి, ఉంచుకున్నటువంటి నారమ్స్ సరిపడిన మనిషి ఉంటే వాళ్ళని కూడా మనం ప్రతినిధులుగా స్వీకరించవచ్చు ప్రతినిధులను గవర్నమెంటు అఫిషియలుగా నిర్ణయము చేస్తారే గాని డబ్బు కట్టిన ప్రతి వ్యక్తి డెలిగేటు కావడానికి వీలు లేదు అన్న విషయం వారికి చెప్పాము వారు అంగీకరించారు. ఇది ఇందులో ఉన్న విషయం.

శ్రీ ఎం. ఓంకార్ :— ప్రతినిధులు అందరు మీరు ఇంటర్ నేషనల్ తెలుగు ఇన్స్టిట్యూట్ హైదరాబాదులోనే ట్రావెల్ ఇంటర్ నేషనల్ లో మాత్రమే పేర్లను నమోదు చేసుకోవలసిందని కోరబడుతున్నారు. దరఖాస్తు కొరకు సమాచారము కొరకు కాన్ఫరెన్సు సెక్రటేరియట్ రవీంద్రభారతిని సంప్రదించండి. దీనితో సంప్రదించిన వారు మాత్రమే డెలిగేట్లుగా పరిగణింప

10.50.a.m. బడతారు అని ఉంది ఇంకొకటి ఉంది. దీనితో సంబంధించినవారు మాత్రమే డెలిగేట్సుగా పరిగణించబడతారు ఇది ఈనాడు 17-2-81 పత్రికలో వచ్చింది.

శ్రీ బి శ్రీరామమూర్తి: నా దగ్గిర ఉన్న అడ్వర్ టైజ్ మెంట్ కాపీ నేను చదివాను. వారు ఈనాడు పత్రికలో వచ్చిన అడ్వర్ టైజ్ మెంట్ చదివారు. ఆ రకంగా ఉన్న వారు రావచ్చుగానీ వారు డెలిగేట్సు కాదు అన్న అనుమానం అనిపిస్తుంది. కేవలం ట్రావెల్ ఇంటర్ నేషనల్ మాత్రమే కాకుండా వారితో పాటు మేము వేరే ఎయిర్ ట్రావెల్స్ వారిని కూడా ఏర్పాటు చేశాము అని మైమల్టెనియస్ గా ఎడ్వర్ టైజ్ మెంట్ చేస్తూనే ఉన్నారు. 600 మంది డబ్బు కట్టి

ఉన్నారు. నేను ఈ అసెంబ్లీలో తెలియజేస్తున్నాను-ఎవరికైనా వెళ్ళడానికి ఇష్టం లేకపోతే డబ్బు వాపసు చేయిస్తాను. ఆ రకంగా పడినట్టి ప్రకటన అనువాదంలో ఎలా జరిగిందో ఏమో.

(ఇంటరప్షన్)

Sri M. Venkaiah Naidu : —What about the reply. The clarification is good.

(Interruptions)

Sri S. Jaipal Reddy : —We tabled a motion under 329. It was not admitted. Our names should have been tagged on to this question.

Sri E. Ayyapu Reddy : —We must come to regular business at 11-30 a.m. The co-operation of the other side is required.

Sri M. Venkaiah Naidu : —It is an important question. The Minister has given clarification and we are happy. నా మనవి ఏమంటే- ఈ మొత్తం ట్రావెల్ ఏజన్సీని నిర్ణయించడంలో కొంత అవకతవకలు జరిగాయి. వాటితో మంత్రికి సంబంధం లేకుండా ఉండదు. ఆ ట్రావెల్ ఏజన్సీ నిర్ణయించడంలో, 100 డాలర్లు వారు ఉంచుకోవచ్చు అనడంలో, ఈ ఏజన్సీలకు తేడా వచ్చింది. ఇందులో ఒక కుంభకోణం ఉంది. మంత్రి ముందుకు వచ్చి, దీనిని రద్దు చేసి తిరిగి మరొకరిని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :— వారు చెప్పింది కేవలం ఆరోపణ మాత్రమే దాని మీద ఏమైన ఆధారాలు ఉంటే నేను పరిశీలన చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఇది కేవలం ఇంటర్ నేషనల్ తెలుగు ఇనస్టిట్యూట్ వారు చేసింది మాత్రమే, ప్రభుత్వం కాదు. The entire governing body is International Telugu Institute which includes high officials and members of various other organisations including eminent Educationists etc. వాళ్లు అంతమంది కలిసి కూర్చుని ఏకగ్రీవంగా చేసింది మాత్రమే కుంభకోణం ఉంది అనడానికి వీలులేదు. Still if there is any point which is worthy of consideration, certainly it will receive my attention. I will do the needful.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—కుంభకోణంఉందో లేదో-కొన్ని చీకటి కోణాలపైన వెలుతురు తేవాలని అనుకొంటున్నాను. నేను కొన్ని ప్రశ్నలు వేశాను, జవాబు రాలేదు. I would like to repeat this question. ఈ సంస్థ ఇంటర్ నేషనల్ ఎయిర్ ట్రేవెల్ ఎసోసియేషన్‌లో మెంబర్ కాదు, లోకల్‌గా ఈ ఏజన్సీకి ఆఫీసు లేదు. ఇదివరకు దీనికి ఎయిర్ ట్రావెల్‌లో అనుభవం లేదు.

Mr. Chairman : —It is recognised international travel agency.

Sri S. Jaipal Reddy : —Recognised only in respect of R. B. I. That is only one of the many conditions. 15 టిక్కెట్లకు ఒక టిక్కెట్టు ఫ్రీగా ఇవ్వవచ్చు. ఇలా నేను అరోపణ చేయడం కాదు. We don't know

how it has happened ? మంత్రి ఈ విషయంలో ఇనిస్ట్యూట్ సభ్యులను పిలిచి సూచించడం బాగుంటుంది

శ్రీ బి. శ్రీరామమూర్తి :— వారు చేసిన సూచనతో నాకు అభ్యంతరం లేదు ఏమి సలహా ఇచ్చినా, ఏమి పొరపాటు జరిగి దని చెప్పినా, అది తిరిగి ఐ టి ఎ, వారి దృష్టికి తీసుకురావడానికి అభ్యంతరం లేదు. I certainly welcome the members, invite the members also and we will certainly improve the situation if there is something wrong' I will reiterate my conviction that there is nothing wrong

శ్రీ బి. సీతారామయ్య (సుజాత్‌నగర్):— ఇశాకాడులను ప్రభుత్వం తరపున పంపించడానికి ఒక సబ్ కమిటీ ఉందన్నారు ఆ కమిటీలో ఉన్న సభ్యుల పేరు ఏమిటి ?

శ్రీ బి. శ్రీరామమూర్తి·— కార్యక్రమానికి సంబంధించిన ప్రశ్న వేశారు, సంతోషం. ఇందులో క ప్రెల్ ప్రోగ్రాములకు సంబంధించిన విషయం అడిగారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:— మేము క్లోజుడు ప్రోగ్రాం గురించి అడిగాము. వారు ఓపెన్ ప్రోగ్రామ్ గురించి అడిగారు. వారు చెప్పినట్లు—మెంబరు కాదని చెప్పారు. ఐ. ఎ. టి. ఎ. అని ఒకటి ఉంది. దాట్లో వీరు మెంబరు కాని మాట నిజం, అమెరికన్ ఎయిర్ లైన్స్ వారు ఇది ప్రారంభించారు అ వీరూ అందులో మెంబర్సు కావాలని ఏమీ లేదు పాన్ అమెరికన్ ఎయిర్ వేస్, బ్రిటిష్ ఎయిర్ వేస్ వారు బయటికి వచ్చేశారు. ఎవరు ట్రావెల్ అండర్ టేక్ చేస్తారో వారికి కొన్ని బెనిఫిట్స్ వస్తాయి. కౌలాలంపూర్ ట్రావెల్ మలేషియా, సింగపూరు శ్రీలంక టచ్ చేస్తుంది ఐ.ఎ టి ఎ. వీటిని టచ్ చేయదు

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—ఇంతవరకు అనుభవం లేదు అన్న దానివిషయం.

శ్రీ బి. రామారావు: – ఇంతవరకు ఎన్ని పాస్‌పోర్టులు తెప్పించారు. కౌలంపూర్ సభల విషయంలో హిందు పత్రికలో 23-2-81న ఒక అడ్వర్ టైజ్ మెంట్ ఇచ్చారు. దానిలో చార్జి రూ. 4250 అని చెప్పారు. మాకు తెలిసింది రూ. 4400 అని దీని గురించి మంత్రి దర్యాప్తు చేయాలి. కోఆర్డినేటర్ పోస్టు ఒకటి పెట్టారు వారికి రూ. 1600 జీతం ఇస్తున్నారు దానికి అప్లికేషన్సు పిలిచారా ? తెలుగు మహాసభలకు కోఆర్డినేటర్ పోస్టు ఎందుకు ?

శ్రీ బి. శ్రీరామమూర్తి:- కొత్తగా కోఆర్డినేటర్ పోస్టు పెట్టలేదు. ప్రభుత్వం ఏమీ డబ్బు ఇవ్వలేదు. ఎడ్వర్ టైజ్ మెంట్ చేసిన రేట్లలో మీరు తెలిపిన లోయస్టు కొటేషన్‌కు తక్కువకు ఇస్తున్నారని నా దృష్టికి వచ్చింది, వారు కూడా కొటేషన్ పెట్టేప్పుడు ట్రావెల్ లైన్సు రూ. 4500 అప్లయ్ చేశారు. వారికి రాలేదు ఇంకా తక్కువ వారికి వెళ్ళింది ఈ రూ. 4200 కంటే తక్కువగా అప్లయ్ చేసివుంటారు.

చైర్మన్:— ఒక టిక్కట్టు ఫ్రీగా ఇస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి:—లేదు. ప్రయాణీకుల సంఖ్య ఎక్కువగా ఉంటే 40 శాతం రిడక్షన్ ఉంటుంది. It is open reduction and it is known to everybody.

Sri S. Jaipal Reddy:—That particular free ticket is in addition to 40 Percent.

శ్రీ బి. రామారావు :— ఇవి అంతర్జాతీయ తెలుగు మహాసభలు కావు. అంతర్గత మహాసభలు అనుకుంటున్నారు. ఇది బహిర్గతం చేయాలని కోరుతున్నాను. 11.00 a.m.

శ్రీ గౌతు లచ్చన్న :—సమావేశం పెడతాము అన్నారు, ఆ టైము డేట్ చెపుతారా మంత్రిగారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—నేను కొంతమంది పెద్దలతో సంప్రదించి చేయబోతున్న విషయాలు చెప్పాను. ఇది కాక ఇంకోటి కూడా చేస్తున్నాను. దీనికి సంబంధించి ఇప్పటి వరకు చేసిన నిర్ణయాలు ఏవయితే ఉన్నాయో వాటిని ఒక నోట్ గా తయారుచేసి మెంబర్స్ అందరికి సర్క్యులేట్ చేస్తాను. If you permit me I will place it on the Table of the House.

శ్రీ గౌతు లచ్చన్న :—మనకు తెలిసిన భోగట్టా ప్రకారం లాస్ట్ డేట్ ఏప్రిల్ 12. ఈ వేళటికి సరిగా ఒక నెలరోజులు ఉన్నది. డెలిగేట్స్ లిస్టు, మంచీచెడ్డా ఫైనలైజేషన్ ప్రాసెస్‌తో ఉంది అంటున్నారు. అందుచేత ప్రాసెస్ కాక ముందే రేపు కాని ఎల్లుండి కాని సమావేశము పెడితే....

Sri B. Sreeramamurthy :—Sir, I will certainly do that. తప్పకుండా చేస్తాను. ఇప్పుడే మాట్లాడి చెపుతాను.

శ్రీ యస్.యస్ యన్. రెడ్డి (విశాఖపట్నం) : —ఈ ట్రావెల్ ఏజంట్సు కోట్ చేసినది లోవెస్ట్ అన్నాను. ఎంత రేటు కోట్ చేశారు; సంతానం బాబు గారిని కో ఆర్డినేటర్ గా రూ. 1600 మీద అప్పాయింట్ చేసినట్లు తెలిసింది; మంత్రిగారికి ఆ విషయం తెలుసా ?

Sri B. Sreeramamurthy :—I will take the information from the Hon'ble Member. I think it is correct. ఇప్పుడే కృష్ణారావుగారిని అడిగాను. కోఆర్డినేటర్‌ను ఐటిఐ వారు అప్పాయింటు చేశారు. I am sorry, you are correct. అది కూడా నేను మీకు ఫర్నిష్ చేస్తాను. I will collect further information on that and I will furnish you.

Short Notice Question postponed from 5-7-1981.

Enquiry against the Death of a girl student on 22-1-1981 in Anatapur Town

84—A

S. N. Q. No. 8026 -(X): Sarvasri Ch. Rajeswar Rao, Poola Subbaiah, and D. Chinnamalliah :—Will the Minister for Home be pleased to state :

(a) Whether it is a fact that girl student Miss. Padmaja aged 18 died in a mysterious circumstances in Anantapur Town on 22nd January, 1981 :

(b) whether there was any representation on this incident for enquiry by the local people to the local authorities ;

(c) whether the report on this incident appeared in Visalandhra dated 7-2-1981 :

(d) whether any enquiry was conducted by Police; nnd

(e) if not, the reasons therefor ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—

(ఎ) అనంతపూరు జనగానపల్లిల నడుమ 22-1-1981 వ తేదీన నడుస్తున్న రైలుబండి క్రింద పడి కుమారి పద్మజ ఆత్మహత్య చేసుకుంది. ఆమె అనుమానాస్పదపరిస్థితులలో చనిపోయిందని చెప్పడం నిజం కాదు.

(బి) అవునండి.

(సి) అవునండి.

(డి) ఈ కేసును ధర్మవరం రైల్వే పోలీసు, రాష్ట్ర గూఢాచారి విభాగం రాష్ట్ర క్రైం బ్రాంచి, సి. ఐ. డి. లు కూడా పరిశోధిస్తున్నాయి. ఇప్పటి వరకు తేలిన పరిశోధనలో అది ఆత్మహత్య అయినట్లుగా తేలింది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గౌతు లచ్చన్న :— మంత్రిగారు ఎంక్వయిరీ చేశాము ఆత్మహత్య అని ఋజువైంది అన్నారు. ఆత్మహత్య చేసుకోవలసిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఈ ఎంక్వయిరీలో ఏమైనా తెలిసిందా ? ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయా ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి;— ఈ అమ్మాయి కుమారి పద్మజ వి. యస్. శర్మ అనే ఒక రిటైర్డు సూపరింటెండెంటు ఆఫ్ ఎక్సయిజ్ గారి కుమార్తె. ఆయన చాలా సీనియర్ అధికారిగా పనిచేస్తూ 23-6-80 న చనిపోయారు. ఆయనతో ఈ అమ్మాయి ఎంతో ప్రేమతో చాలా ఎఫెక్షన్‌గా ఉండేది. ఆ తరువాత ఈ అమ్మాయి సెడక్టివ్స్ కన్‌స్యూమ్ చేయడము కొన్ని రోజులపాటు మెడికల్ ఎయిడ్ ఇప్పించడం జరిగింది. 22-1-81 న ఉదయం 7-30కు కాలేజీకి పోతానని పోవడం, ఆ రోజు అక్కడ బంద్ ఉండడం వల్ల ఆ ప్రాంతములో కాలేజీలు, స్కూల్సు బందు ఉన్నట్లు ఉంది. కాలేజీ లేకపోవడం వల్ల తిరిగి ఈ అమ్మాయి స్నేహితురాలు ఇంటికి పోవడం, మరల అక్కడి నుంచి తిరిగి స్నేహితురాలు వేరే ట్రెయిన్‌లో వస్తుందనే ఉద్దేశములో 10-30 కు ఆమె ఇంటి నుంచి అక్కడికి వెళ్ళడం, ఆ తరువాత ఈ దుస్సంఘటన రైలు క్రింద పడడం చనిపోవడం జరిగింది. గౌరవనీయులు లచ్చన్నగారు అడిగారు. ఒక లెటర్ కూడా ఆమె వ్రాయడం జరిగింది, ఆ లెటరే కాకుండా ఒక చిన్న నోట్ బుక్‌లో ఇట్లా వ్రాయడం కూడా జరిగింది. ఆ లెటర్స్‌లో ఫాదర్‌తో చాలా డీప్ ఎటాచ్‌మెంటు ఉండడము వల్ల ఆయన చనిపోయిన తరువాత ఆమె సరిగా తినకపోవడం

జరిగింది. నోట్ బుక్‌లో కూడా తండ్రి చనిపోయిన బాధ ఇంకా అంతకువరకు పోలేదని వ్రాయడం జరిగింది. అవసరం అయితే సూసైడ్ చేసుకోవాలనే ఉద్దేశం కూడా ఆ నోట్ బుక్‌లో వ్రాయడం జరిగింది. ఈ రెండింటిని కూడా ఫోరెన్‌సిక్ సైన్స్ లేబరేటరికి ఆమె వ్రాసినవా లేదా అని ఇన్‌వెస్టిగేట్ చేయడానికి పంపాము దాని రిపోర్టు ఇంకా రాలేదు. అనుమానం ఉన్నది ఇందులో అనే ఉద్దేశముతోనే వివిధ అభిప్రాయములు రావడం, ముఖ్యంగా పొలిటికల్ పార్టీలు కూడా ముందుకు వచ్చి చెప్పడం తత్‌క్షణమే ప్రభుత్వం డి. జి. పి. గారికి, సి. బి. సి.ఐ.డి. కి కూడా ఈ కేసు అప్పగించడం జరిగింది. ఇందులో ఏమాత్రము సభ్యులకు ఏమైనా తెలిసినవి ఉంటే ప్రభుత్వ దృష్టికి గాని, శాఖ వారికి గాని చెప్పినట్లయితే తగిన చర్య తీసుకుంటామని హామీ ఇస్తున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య:— ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి అయినట్లయితే రైలుకట్టల పైన వెల్లకిలా పడిఉండడం ఎందుకు జరుగుతుంది? రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లయితే ఒక్క రక్తపు చుక్క కూడా లేకుండా ఎలా ఉంటుంది వంటి మీద వస్త్రాలు లేకుండా ఉండడం, ఆ వస్త్రాలు ఏదో ముళ్ళ కంపకు చిక్కుకొని ఉండడం, దీనిని ఈ రోజు వరకు పరిశోధన చేయకపోవడం, ఆ డ్రైవరు ఇది చనిపోయిన శవం పడి ఉందని అక్కడి పోలీసులకు చెప్పితే పోలీసు అధికారి శవ పంచనామాకు పంపకుండా దహనం చేయించడం జరిగింది. ఈ అధికారిపైన శవ పంచనామా జరిపించనందుకు ఏమి చర్య తీసుకున్నారు. శవ పంచనామా జరిపించకుండా దహనము చేయించడానికి కారణం ఏమటి? ఆ వస్త్రాలను ఇంతవరకు ఎందుకు స్వాధీనము చేసుకోలేదు. ఈ వివరాలు అన్నీ తెలుసుకొని వాటిపైన తగిన చర్య తీసుకుంటారా?

శ్రీ కె. ప్రభాకర రెడ్డి:— గౌరవ సభ్యులు చెప్పినట్లుగా పోస్ట్‌మార్టం 11.10.a.m.
జరగకపోవడాన్ని గురించి నాకు కూడా కొంత అనుమానం ఉండింది. అందువల్ల సి.బి సి.ఐ.డి. అధికారులకు చెప్పడం జరిగింది. అది రైల్వే ప్రెమిసెస్‌లో జరిగింది కాబట్టి రైల్వే పోలీస్ వారిచే ఆ కేసు తీసుకోబడుతుందని వారు నాతో చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఆ అమ్మాయి తల్లి, సోదరులు అక్కడికి వెళ్ళి మాకు ఎవరిపైన ఏ అనుమానంలేదు కాబట్టి శవాన్ని పోస్టుమార్టం చేయకుండానే ఇవ్వాలని అడిగితే అక్కడ ఉన్న రైల్వే పోలీసు హెడ్ కానిస్టేబుల్ ఆ డెడ్ బాడీని వారికి హాండ్ఓవర్ చేయడం జరిగింది. న్యాయంగా ఇది పోస్టు-మార్టం జరగవలసిన కేసే. కాని ఇటువంటి సందర్భాలలో చనిపోయిన వారి తల్లిదండ్రులు వచ్చి అడిగితే, అది ఆత్మహత్యే అని ధృవపడిన తరువాత పోస్టుమార్టం లేకుండా అప్పగించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

శ్రీ బి. సీతారామయ్య:— ఏదైనా అనుమానాస్పద పరిస్థితులలో ఒక శవం కనిపించినట్లయితే తప్పకుండా పోస్టుమార్టం చేసి తీరాలి పోస్టుమార్టం జరగకుండా అసలు హెడ్-కానిస్టేబుల్ శవాన్ని ఎట్లా ఇచ్చాడు? తరిమెల నాగిరెడ్డిగారు చనిపోయినప్పుడు పోస్టుమార్టం చేయకుండా శవాన్ని ఇవ్వమని సంజీవరెడ్డిగారు అడిగినా ఇవ్వలేదు. అంత పెద్ద కేసులోనే పోస్టు మార్టం లేకుండా శవాన్ని ఇవ్వనప్పుడు ఇక్కడ ఇంత అలకగా ఎందుకిచ్చారు? ఏ ప్రొసీజర్ ప్రకారం కాకుండా, పోస్టుమార్టం జరపకుండా ఎట్లా ఇచ్చారు?

Sri K. Prabhakara Reddey:—Sir, I have already admitted that the lapse has happened on the part of the Police Department but not by the local Police, It is only by the Railway Police. ఇదివరకు చెప్పినట్లుగా సి. బి. సి. ఐ. డి. దర్యాప్తు ఉంది కాబట్టి తప్పకుండా చర్య తీసుకొంటాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు .— క్రింది-లెవెల్లో లాప్స్ జరిగిందని అంగీకరించడంతో నేరం పోదు ఎందుకంటే దీని వెనక ఏదో పెద్ద హస్తం ఉందని ప్రబలమైన అనుమానం ఉంది. ఆరోజు దుర్భిక్ష ప్రాంతాలలో అఖిలపక్ష కార్యాచరణ సమితి పిలుపు మేరకు బంద్ జరిగింది బస్సులు లేవు. మొత్తం అన్ని వెహికిల్సును ఆపివేసారు. ఆ విధంగా బస్సులూ, ఇతర ఏ విధమైన వెహికిల్సు లేనప్పుడు ఉదయం 8-30, 9 గంటల మధ్య కాలేజిలో ఉన్న అమ్మాయి ఎక్కడో 2,3 మైళ్ళ దూరంలోగల రైల్వే ప్లాట్ ఫాం దగ్గరికి ఏ విధంగా వెళ్ళగలిగింది? నడిచి వెళ్లడానికి ఎంత దూరం ఉంది ఆలోచిస్తే తెలుస్తుంది. అందువల్ల ఆ సమయంలో ఆ అమ్మాయి అక్కడ ఉండడం అనేది కల్పితమైన విషయం. పైపెచ్చు బాడీని చూసినప్పుడు ఆమె పైనుంచి రైలువెళ్లినందువల్ల చనిపోలేదు. అంతకుముందే చనిపోయి ఉంటుంది. ముందే బాడీలోని కొన్ని భాగాలు కోసివేయబడి ఉన్నాయి, ఆత్మహత్య చేసుకోదలచుకొన్నవారు ముందే వళ్లంతా కోసుకొని, గుడ్డలు చించివేసుకొని ఆ తరువాత రైల్వే ట్రాక్ క్రింద వెళ్లి పడుకొంటారా? అందువల్ల దీనికి బాధ్యులైన ఆఫీసర్లను ముందు సస్పెంషన్‌లో పెట్టండి, 18 సంవత్సరాల పడుచు అమ్మాయిని ఇంత దారుణంగా పబ్లిక్‌గా డే-టైమ్‌లోనే ఈ విధంగా చేస్తే దేశంలో ఎవరికైనా ఏ విధంగా రక్షణ ఉంటుంది? అందువల్ల దీనికి బాధ్యులైన క్రింది అధికారులు ఎవరైతే ఉన్నారో, వాళ్లు రైల్వేపోలీసులు కానివ్వండి లేక లోకల్ పోలీసులు కానివ్వండి, వాళ్ళను వెంటనే సస్పెండ్ చేయించి సి బి సి ఐ డి లోని ఉన్నత స్థాయిలోగల అధికారి చేత దర్యాప్తు చేయించడానికి మంత్రిగారు ఉత్తర్వు ఇస్తారా?

శ్రీ కె ప్రభాకర్ రెడ్డి:— బాడీ యాక్సిడెంట్ తరువాత ముక్కలు కావచ్చు. సాధారణంగా రైల్వే యాక్సిడెంట్స్‌లో మనం చూస్తుంటాం, ముందు వచ్చిన తరువాత ఆ డ్రైవరు చాలా ప్రయత్నాలు చేసారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— బాడీ ముక్కలు అయిందని నేను చెప్పలేదు, బాడీలో కొన్ని భాగాలు కోసివేయబడ్డాయి, బాడీ ముక్కలు కావడం కాదు.

Sri K Prabhakra Reddy :—I have no information of that kind at present with me If that is the case, I will pass on the information to the concerned officer of the rank of Additional I.G., who is looking all these things.

Sri M. Venkaiah Naidu :—Sir, what about the action against the people who cremated that dead body without conducting the postmortem ?

Mr. Speaker:—He has given assurance.

Sri M. Venkaiah Naidu :—No, Sir, he has not given assurance.

Sri K. Prabhakara Reddy : —That will be done only after the enquiry is conducted.

Sri M. Venkaiah Naidu :—Sir, by keeping the local police how he expects a fair enquiry there ? It is a matter of common-sense.... ఇది కామన్ సెన్స్. ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు దీనికి బాధ్యులైన పోలీసు అధికారులను అక్కడ పెట్టుకొని దీని మీద ఫెయిర్ ఎంక్వయిరీ జరుగుతుందని మంత్రిగారు ఏవిధంగా నమ్మకంగా అంటున్నారో నాకు అర్థం కావడంలేదు first suspension must be done. అక్కడ ఉన్న లోకల్ పోలీసులను వాళ్ళు మార్చాలి.

Sri K. Prabakara Reddy :—Sir, whoever it is, as I already said, necessary action will be taken against the people and I do not think we find as it is any prima-facie case against any officer concerned, except the Head Constable who was on duty on that day and made enquiries Ofcourse, he has not conducted the post-mortem. Certainly we will ask the Raily police Authorities to take action against him.

Sri M. Venkaiah Naidu : —I protect over the reply మంత్రిగారు చాలతేలిగ్గా సమాధానం చెపుతున్నారు. He has already come to a conclusion saying that thing has been done ఏదో జరిగిపోయింది. పొరపాటు జరిగిపోయింది అన్నట్లు. పోస్టుమార్టం చేయకుండా బాడీని ఇవ్వడం అనేది it is a grave mistake on the part of the police.

Sri K. Prabhakara Reddy :—Sir, I have already admitted that action would be taken against that fellow and we will ask the concerned authorities because he is not our State Government Employee. He is a Railway Board Employee.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఆ విషయం ఎస్.పి. గారికి రిపోర్టు చేయబడింది. ఎస్.పి. గారి నోటీసుకు వచ్చిన తరువాతే పోస్టుమార్టం చేయకుండా బాడీని ఇవ్వడం జరిగింది. What action does the Minister propose to take on the local Police also?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—I have already admitted Sir అటువంటి సందర్భాలు కూడా ఉన్నాయి. ఎప్పుడైతే చనిపోయిన వారి తల్లిగాని, వారి కుటుంబీకులుగాని వచ్చి ఇది ఆత్మహత్య అని చెప్పడం ఎవరి మీద కూడా అనుమానం లేదని. చెపితే ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి, సభ్యులు ఏమైనా సమాచారం తమ పెద్ద ఉంటే ఇవ్వండి. తప్పనిసరిగా నేను ఇంపార్షియల్ ఎంక్వయిరీ చేయిస్తాను. We will see that the culprits are booked definitely.

శ్రీ గౌతు లచ్చన్న :— ఇదివరకు ప్రిసిడెంట్స్ ఉన్నాయని మంత్రిగారు అంటున్నారు. నాగిరెడ్డి గారు చనిపోయినప్పుడు అది నేచురల్ డెత్ అనేది అందరికీ తెలిసిన విషయమే. సంజీవరెడ్డిగారు అప్పటికి రాష్ట్రపతి కాకపోయినా అంతటి స్టేటస్ కలిగిన వ్యక్తి పోస్ట్‌మార్టం లేకుండా ఆ డెడ్ బాడీని ఇవ్వమనీ అడిగితే అందుకు చట్టం ఒప్పుకోదు అని తిరస్కరించడం జరిగింది అంతేకాకుండా మొన్న అఖిలపక్ష యాజిటేషన్‌లో బెజవాడలో పోలీసువాళ్ల తుపాకీ గుండు తగిలి గోవిందు అనే వ్యక్తి మరణించాడు. ఆయన డెడ్ - బాడీని ఇవ్వండి, మీరే చంపారు కదా. ఆయన డెడ్ - బాడీని పోస్ట్‌మార్టం చేయకుండా ఇవ్వండి, కాల్చుకుంటాం అంటే కలెక్టరుగారు, ఎస్. పి. గారు అలా ఇవ్వడానికి వీలులేదని చెప్పి పోస్ట్‌మార్టం చేసాకే ఇవ్వడం జరిగింది. అందువల్ల ప్రసిడెంట్ ఉందని చెప్పి తప్పించుకొనే ధోరణి మంత్రిగారి సమాధానంలో ఉందన్న సంగతి వారు కూడా ఒప్పుకొంటారనే నా నమ్మకం. దాటవేసే ధోరణి కాకుండా ఆలోచించాలి ఇలా చట్టాన్ని డెలిబరేట్‌గా వాయిలెట్ చేసినప్పుడు దానికి సంబంధించిన పోలీసు అధికారులపై వెంటనే చర్య తీసుకొంటారా అన్నది మొదటి విషయం. ఇకపోతే రెండవ విషయం ఏమిటంటే గౌరవ సభ్యులు యిచ్చిన సమాచారాన్ని కన్సర్డు ఆఫీసరుకు పంపిస్తామనే మాట చెప్పడం న్యాయం కాదు. కాబట్టి స్టేట్ లెవెల్లో డైరెక్టుగా స్పెషల్ బ్రాంచి చేత దానిమీద ఎంక్వయిరీ కండక్టు చేయిస్తారా ?

శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి : — ఇదివరకే సెంట్రల్ సి. ఐ. డి. కి వప్పజెప్పాం. దర్యాప్తు జరుగుతోంది. ఒక వనిషికి కాదు, ఒక సంస్థకు ఒప్పజెప్పాం. ఇకపోతే రైల్వే పోలీసు అధికారులు ఎవరు చేసారో వారిపై కూడా తప్పనిసరిగా తక్షణమే చర్య తీసుకోబడుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్‌నగర్) :— ఆడపిల్లలు సూయిసైడ్ చేసుకొంటే చేసుకోవచ్చుగాని సాధారణంగా వాళ్ళు బావిలో పడిగాని, ఉరి వేసుకొని గాని చస్తారే గాని రైళ్ళ క్రింద పడి చనిపోవడం అనేది సహజం కాదు ఇది ఒక్కటే కాదు. వాళ్ళను రేప్ చేసి రైళ్ళ క్రింద పడివేసేటటువంటి అనేక కేసులలో ప్రభుత్వం ఎంక్వయిరీ చేయించిన తరువాత చివరకు వాటిని సూయిసైడ్ అంటున్నారు. కర్నూలులో ఇద్దరు కాలేజీ గరల్స్ కాలేజీకి వెళ్ళి తిరిగి వచ్చేటప్పుడు రైలు క్రింద పడ్డారని చెప్పడం జరిగింది. కాని అక్కడ అంతా చిందరవందరంగా వున్న పరిస్థితి ప్రజలందరికీ విదితమే. కాబట్టి లేడీస్‌కు రక్షణ కల్పించడానికి ఏం చేస్తున్నారు ? ముఖ్యంగా కాలేజీ గరల్స్ రైలు క్రింద పడడం అనేది సహజం కాదు. ఈ విధంగా రైలు క్రింద పడిన కేసులన్నీ అనుమానాస్పదమైన కేసులే. ఎందుకంటే రైళ్ళక్రింద పడే టెండెన్సీ గరల్స్‌లో సహజంగా లేదు. ఇది ఒక్కటే కాదు, ఈ విధంగా ఎన్నో జరుగుతున్నాయి. ఇదే ఫస్ట్. క్రైం కాదు. అందువల్ల వాళ్ల ఆత్మరక్షణ కోసం గరల్స్‌కు కాలేజీలలో గాని, స్కూల్స్‌లోగాని ఏదైనా ట్రెయినింగు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యవతి (నిడుదవోలు) :— అధ్యక్షా, ఈ స్త్రీని కాల్చి వేసారా లేక పూడ్చివేసారా అనేది నా అనుమానం కాబట్టి మంత్రిగారు ఆ విషయం చెప్పాలని కోరుతున్నాను. ఇట్లాంటి అన్యాయాలు జరుగుతున్నాయి. కనీసం ఏ డిగ్రీస్ తీసుకున్నా, ఏ మందు త్రాగినా పోస్ట్‌మార్టం చేయందే వదలరు. నేను ఎరుగుదును. I know each and every thing about hospitals అటువంటప్పుడు ఈ కేసులో పోస్ట్‌మార్టం ఎందుకు చేయలేదు. తప్పనిసరిగా దీని వెనక ఏదో బ్యాక్‌గ్రౌండ్ వుంది. ఈ నాడు ఈ స్త్రీకి ఇట్లా జరిగితే దేశంలో వేలాది మంది స్త్రీల పట్ల ఏ విధంగా అఘాయిత్యాలు జరుగుతున్నాయనేది తమ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య :—రైలుపట్టాల మీద పడ్డ తరువాత పోలీసులు చూశారు. కేసు రిజిష్టర్ చేసుకొన్నారా? పోస్టుమార్టమ్ చేయలేదు. అది చేయనందువల్ల ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత కన్సరన్డు ఆఫీసర్స్‌పైన చర్యలు తీసుకున్నారా?

శ్రీ కె ప్రభాకరరెడ్డి :—కేసు రిజిష్టర్ చేయ పోవడం అనేది ఎట్లా జరుగుతుంది ? These are basic things; they have been done' రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ సి. ద్వారా మొదలు జరిగింది. పోస్టుమార్టమ్ లేకుండా యిచ్చారు. కాబట్టి తిరిగి లోకల్ పోలీసు స్టేషన్‌కు అప్పజెప్పాము. ఉన్నతాధికారులు ఎంక్వయిరి చేశారు. రెండు మూడు అనుమానాలు ఉన్నాయి కాబట్టి The State Government itself has ordered for enquiry.

Written Answers to Question

Burning of Huts In Samsthana Narayanapuram Village

91—

4452-Q.-Sri Ch. Vittal Reddy:—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that 30 gundas under the leadership of Sri Yemdelli had raided and burnt down 40 huts constructed several years ago in the Chelfia adjacent to Samsthana Narayanapuram village of Nalgonda taluk and district when the hut dwellers were away from their dwellings on 24th March, 1979 also harrassed the women; if so, the action taken; 11-20 a.m

(b) whether it is also a fact that the hut dwellers have submitted several petitions to Government officials to issue "Homestead" certificates, if so, the reasons for not issuing Homestead Certificates; and

(c) whether steps will immediately be taken to issue Homestead Certificates or to assign the said land to those whose huts were burnt, by acquiring the same?

A.-

(a) In the month of March, 1979, the Communist Party has launched Land Grab Movement. As a part of this movement, the party workers of Samsthana Narayanapuram village have tress passed into the private patta lands bearing S.Nos 115, 461 and 459 and raised some purely temporary huts with twigs, etc., They also hoisted party flags, It is not correct that their huts were existing for the last 30 years. It is however, a fact that some of the land owners tried to remove these huts but it is reported that no hut has been burnt during the course of removal of the huts.

(b) No applications for issue of Homestead Certificates have been received in the Tahsil Office Nalgonda from the tresspassers.

(c) The Revenue Divisional Officer Nalgonda who is the Land Acquisition Officer has selected Acs. 4.00 of land in S.No. 461 at Samsthana Narayanpur village for provision of house-sites to46 eligible beneficiaries. Necessary further action in this regard is being taken by the Revenue Divisonal Officer Nalgonda under the Land Acquisition Act.

Waiving of Penal Interest On Loanees of Co-operative Institution

92-

5759-(B)-Q.—Sri C. Janaga Reddy:— Will the Minister for Co-operation be pleased to state:

(a) whether penal interest and other charges on all outstanding loans issued by Co-operative Institutions have been exempted prior to June, 1979:

(b) if so, whether it has been properly implemented;

(c) whether the exemption applies to the amounts already collected and adjusted to their loan accounts;

(d) if not is it not putting a premium on defaulters as sincere snnocent people are penalised while those who could evade payment, could get exemption from penal interest;

(e) whether other charges are also covered by this exemption; and

(f) whether the Government issue specific orders as to the period of exemption mode of adjustment if the loan is not closed and of returning the amounts collected if the loan is closed?

A.—

(a) and (b) Orders had been issued on 17th March, 1979 waiving penal interest only in respect of those loanees who could not ay the loans which became due as on 30th June, 1978 but not paid

provided they repay the the loans in full before 30th April, 1979. This concession, was extended from time to time for payment of Co-operative loan without penal interest. The last extended date is 30th June, 1982.

(c) Yes, Sir.

(d) Does not arise.

(e) No, Sir.

(f) Orders had been issued to adjust the penal interst already collerted towards principal. These orders apply to loans that are not closed Mode of returning the principal amount already collected in respect of loans not outstanding is under examination.

Planting of Saplings In Nalgonda District

93—

6875-Q.—Sri N. Raghava Reddy:—Will the Minister for Forest be pleased to state:

(a) the expenditure incurred during the years 1978–79 and 1979–80 for planting saplings and growing trees in Nalgonda district;

(b) the number of saplings planted and the number that survived; and

(c) whether steps will be taken to plant the saplings on the sides of all roads as the saplings planted on tank beds could not survive?

A.—(a) The expenditure incurred during 1978-79 and 1979-80 is as follows :–

| 1978-79 | 1979–80 |
|---|---|
| Rs. | Rs. |
| 2,16,528.00 | 1,31,572.00 |
| 1,89,494.00 | 2,64,095.00 |
| 4,06,022.00 | 3,95,667.00 |

(b) Number of seedlings planted during :

| 1978–79 | 1979-80 |
|---|---|
| 7,36,550 | 5,96,782 |

Number of seedlings survived during

| 1978-79 | 1979-80 |
|---|---|
| 2,49,854 | 2,81,995 |

(c) The work of raising avenue plantations along National and State Highways was already taken up by the Forest Department

during the year 1975–76 with the funds provided by Chief Engineer, Roads and Buildings in various districts of Andhra Pradesh. During the year 1977-78, 40,745 seedlings were planted in Nalgonda district along the State Highway from Mallepalli to Nagarjunasagar and also on the PublicWorksDepartment road form Dindi toMallepalli in Deverkonda taluk.Out of these 12,720 plants have survived Since the Roads and Buildiugs Department are not providing funds for planting avenues along the roads the work of maintenance of avenue plantation was transferred to Roads and Buildings Department.

Separation of Srikakulam Regular Minor Irrigation Circle at Visakhapatnam

94—

*6596-Q.–Sri B. Narayana Swamy:—Will the Minister forMinor Irrigation be pleased to state:

(a) whether the Government have received proposals from the Srikakulam District Collector to separate the Srikakulam Regular Minor Irrigation Division which is functioning at present under the Minor Irrigation Circle at Visakhapatnam and to include the same in Vamsadhara Circle, Srikakulam as per the resolution passed by the Srikakulam District Irrigation Development Board; and

(b) if so, the action taken thereon by the Government?

A.—

(a) No, Sir.

(b) Does not arise.

Printing of Diaries by Directorates of their own choice

95—

6458-Q.—Sri M. Omkar :—Will the Minister for Printing be pleased to state;

(a) the policy of the Government in permitting the Directorates to print Diaries of their own choice at varying costs;

(b) whether the Government get all the diaries of Government printed through one Agency, i.e., Government Printing Press:; and

(c) the amount involved Directorate-wise in printing diaries of 1980?

A.—

(a) Government will not give permission to Directorates to print Diaries of their own. The Diaries will be got printed in the

Government Central Press, Hyderabad as per the instruction of Government and will be supplied to all Departments according to their requirments every year.

(b) Yes, Sir,

(c) Does not arise.

Export of Excise Note Books by State Trading Corporation to Gulf Countries.

96—

6554-I-Q —Sri P. Janardhan Reddy :—Will the Minister for Commerce and Export Promotion be pleased to state:

(a) whether it is a fact that State Trading Corporation, Andhra Pradesh has exported Exercise Note Books to Gulf Countries; and

(b) if so, what is the quantity and cost of export?

A.—

(a) No, Sir.

(b) Does not arise.

Illegal occupation of Poramboke land in Anumarlapudi of Guntur Taluk.

97—

3213-Q.—Sarvasri M. Omkar, K. Satyanarayana and Smt. M. Swarajyam:—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Sarpanch, Karnam and their henchmen of Anumarlapudi village in Guntur taluk and district have occupied illegally about 25 acres of poramboke land bearing S.No. 56 situated in Anumarlapudi village;

(b) whether it is also a fact that prior to 1972, the said land was under the possession of about 50 harijan families and they were illegally evicted by the said Sarpanch, Karnam, etc;

(c) whether it is fact that the said 50 harijan families have been fighting for the said land since then;

(d) whether it is a fact that the said land has been assigned to the said Sarpanch, Karnam, etc., on 5th June, 1978 ignoring the claims of the harijans: and

(e) if so, the reasons therefor?

A.—

(a) Yes, Sir. The Sarpanch, the then Karnam, Village Munsiff and Upa-Sarpanch and their henchmen of Anumarlapudi village,

Guntur district have occupied illegally an extent of Ac. 22.38 in S No. 56 of Anumarlapudi.

(b) As the Village Officers are said to have connived with the Sarpanch and Upa Sarpanch, the occupations of the 50 harijan families might have not been booked in the adangals, and that in the absence of entries in the adangals nothing can be known whether the 50 harijans were in occupation of the land in the said S. No prior to 1972.

(c) Yes, Sir.

(d) No, Sir.

(e) Does not arise.

Distribution of Pattas to Landless Harijans in Malkapuram Village

98—

3933-Y Q.—Sarvasri Ch. Vittal Reddy, K. Govinda Rao and Poola Subbaiah :—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that Sri Ch. Vittal Reddy, M.L.A , had addressed a latter to the Hon. Minister for Revenue on 9th February, 1979 stating that pattas should be given to the landless harijans and to the people belonging to the weaker sections for the Government lands, i.e.,Gairan, poramboke and Karijkatta lands available in Malkapuram village of Sangareddy taluk, Medak district and also for 400 acres of surplus land available under Land Reforms Act, the Masaipet village of Medak taluk, Medak district; and

(b) if so, the steps taken and proposed to be taken in the matter?

A.—

(a) Yes, Sir.

(b) It is reported by the Collector, Medak that the entire Government land available at Malkapur village have been got demarcated by the Assistant Director of Survey and Land Records, thereafter it was revealed that an extent of 13–16 acs, is under occupation of ineligible sivaijamadars who have been issued notice under section 7 of Land Encroachment Act. Further 14 cases of irregular Assignments have been detected, which are being cancelled.

Regarding surplus land at Maisaipet village, assignment was made to the landless poor to an extent of 428–02 acs. out of 451–23 acs. Remaining 23-61 acs. is unfit for cultivation.

Suspension of Village Munsiff of Bantumilli, Krishna District.

99—

6808-Q.—Sri B. Niranjana Rao :—Will the Minister for Revenue be pleased to state :

(a) whether Sri B. Balaram Murthy, Village Munsiff, Bantumilli, Krishna district was suspended on 4th October, 1977 and reinstated on 17th June, 1978 ;

(b) if so, the reasons therefor;

(c) whether it is a fact that Sri B. Niranjan Rao, M.L.A., in his letter, dated 8th June, 1980 brought to the notice of the Collector, Krishna district, several receipts issued by the said Village Munsiff without date and remittances made after a lapse of six months;

(d) whether a copy of the enquiry report relating to the said matter, will be placed on the Table of the House; and

(e) the action the Government propose to take against the Village Munsiff in the light of the serious allegations made against him and the findings contained in the enquiry report?

A.—

(a) Yes, Sir.

(b) No misappropriation of Government money was involved and no mala fide intention in delay in remitances was proved.

(c) Yes, Sir.

(d) No, Sir.

(e) A severe warninng was given to the Village Munsiff that recurrence of such lapses will be viewed seriously.

Collection of Toll Gate Fee at the Bridge over Gosthani River.

100—

5941 Q.--Sri Veesam Sanyasi Naidu:-Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that toll gate fee is being collected at the bridge constructed over the Gosthani river on Madrass-Calcutta road;

(b) the amount collected during 1979-80; and

(c) the expenditure incurred towards staff appointed to collect the toll tax?

A.—

(a) Yes. Sir.

(b) the amount collected during 1979-80 (i.e. from October, 1979 to March, 1980) is Rs. 28,048.75.

(c) Rs. 5,8185-00 on staff.

Police Outpost at Badapahad Darga.

101—

5996 Q.-Sri Gulam Samdani:--Will the Minister for Home be pleased to state:

(a) whether any proposal for establishing a Police Outpost at Badapahad Darga of Jalalpoor village, Banswada taluk was sent by Superintendent of Police, Nizamabad to the Government in the year 1970 or subsequent to it :

(b) if so, when the orders were passed; and

(c) if not, whether any Outpost will be opened immediately as the said place is daily visited by hundreds of persons?

A.—

(a) No. Sir.

(b) Does not arise.

(c) Adequate bandobust arrangements are made on the days when pilgrims visit the shrine. A proposal for opening an Outpost at Dargah Badapahad is under consideration.

Re-employment of officers in the year 1979-80.

102---

6711 Q.- Sri Poola Subbaiah:---Will the Minister for Finance, Planning and Sports be pleased to state:

(a) the number of Joint Secretaries, Deputy Secretaries and Assistant Secretaries to Government, Deputy Collectors and equal cadre of employees who are retired and re-employed in the year 1979 and 1980 together with the names:

(b) the reasons for their re-employment: and

(c) whether it is a fact that giving re-employment to the above retired employees is against the Government policy?

A.—

(a) Nine Officers were re-employed by Government. The names of the re-employed Officers are given in the statement below:

STATEMENT SHOWING THE OFFICERS WHO HAVE BEEN RE-EMPLOYED IN THE YEARS 1979 AND 1980

| Sl. No. | Name of the person re-employed with designation | | Name of the Department where re-employed. |
|---|---|---|---|
| (1) | (2) | | (3) |
| | Sarvasri | | |
| 1. | D.Subramanyachari | Assistant Secretary. | Assistant Secretary to Govrenor. |
| 2. | M.Anguraj | Joint Secretary | Joint Secretary to Government, Legislature, |
| 3. | C.Mare Gowd | Deputy Secretary | Law Department |
| 4. | G.Limba Reddy | Special Grade Deputy Collector | Special Deputy Collector Land Acquisition Unit, Sriram Sagar Project. |
| 5. | B.Satya Murthy | Revenue Divisional Officer, Kandukurr | Revenue Divisional Officer, Chittoor. |
| 6. | M.Babanna | Deputy Secretary | District Adult Education Officer |
| 7. | P.Rangachari | Deputy Secretary | Personal Secretary to Minister (Panchayat Raj) |
| 8. | A.V.Prabhakara Sastry | Assistant Secretary | Personal Secretary to Minister (Rural Development). |
| 9. | G.V.Ramana Reddy | Assistant Secretary | Personal Secretary to Minister (Transport). |

(b) Wherever it was felt that there was dearth of duly qualified and experienced hands or where Government felt that the experience of an officer was useful to Government, re-employment was given.

(c) No, Sir.

Cancellation of House-sites in Kankipadu Villnge of Vijayawada Taluk

103—

3309 Q.—Sarvasri M. Yarraiah Reddy, A. Lakshminarayana, M. Omkar and Smt. Swarajyam:—Will the Minister for Social Welfare and Harijan Welfare be pleased to state:

(a) whether it is a fact that the Government are contemplating to cancel the allotment of house-sites made to 51 homeless poor harijans to the extent of 2 1/2 acres of land at Kankipadu village of Vijayawada taluk in Krishna District; and

(b) if so, the reasons therefor?

A.— (a) No, Sir.

(b) Does not arise.

Recommendations of Vice-Chancellor's Conference held at Visakhapatnam

104—

4877-R Q.— Sarvasri K. Satyanarayana, M. Omkar and Smt. Swarajyam:—Will the Minister for Education be pleased to state:

(a) the recommendations of the Vice Chancellors' Conference recently held at Visakhapatnam; and

(b) the Government's action on the above recommendations?

A.—

(a) The Vice-Chancellors' Conference held at Waltair accepted the various recommendations made by the following committees:

(a) Prof. Ram Reddy Committee on University Administration and Amendments to Unievrsity Acts to bring in Democratisation:

(b) Dr. Santappa Committee on Master Plan for Location of Future Colleges and Manpower Requirements;

(c) Prof. Venkataramaiah Committee on Combination of Courses and Review of Examination System in Universities; and

(d) Sri Apparow Committee on Indepth Study of Invloment of N. S. S.

(b) Copies of the proceedings of said conference were sent to all the Universities for information and necessary action.

Collapse of Schools in Prakasam District due to recent Cyclone

105—

5070 Q.—Sri B. G. Prakasam:—Will the Minister for Education be pleased to state

(a) the number of schools collapsed in Prakasam district due to recent cyclone;

(b) whether repairs to the schools are nearing completion;

(c) whether the educational institutions will be reopened on 2nd July or the date of re-opening will be extended; and

(d) how these days of vacation will be adjusted ?

A.—

(a) 102 Schools.

(b) Yes, Sir.

(c) Schools were reopened on 2nd July, 1979.

(d) The number of days postponed were condoned.

Taking over of Private Arts and Science College, Armoor by the Government

106—

5772(N)Q.—Sarvasri S. Santosh Reddy and A. Kishan Das :—Will the Minister for Education be pleased to state :

(a) whether there is any proposal pending before the Government to take over the private Arts and Science College, Armoor in Nizamabad district;

(b) if so, when; and

(c) if not, the reasons therefor?

A.—

(a), (b) and (c) Orders were already issued in G.O. Ms. No. 870, Education, dated 2nd December, 1980 for the takeover of this College by Government.

Teaching Staff to Government Junior Colleges at Ramayanpet and Gajwel Taluks

107—

6795 Q.—Sri Ch. Vittal Reddy ;—Will the Minister for Education be pleased to state :

(a) whether the new Colleges opened at Ramayanpet and Gajwel Taluk Headquarters do not have the required staff to teach the students; and

(b) if so, the action taken thereon?

A.—

(a) No, Sir. The Government Junior Colleges Ramayanpet and Gajwel, Medak district are having the required teaching staff to teach the students.

(b) All the required posts of teaching staff at Government Junior College, Ramayanpet and Gajwel, Medak district have already been filled in.

Junior College at Kothakota

108—

7832 Q.– Sri M. Jayaramulu :—Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Government have started a Junior College at Kothakota, Wanaparthy taluk, without sanctioning the posts of Lecturers; and

(b) if so, when the Government will sanction the said posts?

A.—

(a) and (b) It is a fact that a Govt. Junior College was sanctioned at Kothakota in Wanaparthy taluk of Mahaboobnagar district during 1979–80 by converting the Zilla Parishad High School, Kothakota. Orders sanctioning a post of Principal and 11 Junior Lecturers of the Government Junior College were issued in G.O. Ms. No. 921, Education, dated 15th October, 1979.

District Industrial Centres

109—

6801–A Q.—Sri M. Jayaramuloo :—Will the Minister for Small Scale Industries be pleased to state :

(a) whether it is a fact that in view of the establishment of fourteen District Industrial Centres so far by the Government, the Government are considering to establish eight more District Industrial Centres; and

(b) the time by which the Government propose to develop Mahaboobnagar district as an Industrial Centre?

A.—

(a) and (b) In February, 1981 orders have been issued by the Government for the establishment of 8 more District Industrial Centres. Mahaboobnagar is one among these eight Centres. These eight Centres are likely to start functioning shortly.

Protected Water Supply to Problematic Villages.

110—

7788 Q.—Sri V. Shivarama Krishna Rao : —Will the Minister for Rural Water Supply be pleased to state :

(a) whether it is a fact that the Government has decided to give Protected Water Supply to the problematic villages and to the Taluk Headquarters; and

(b) if so, whether Badvel town in Cuddapah district is included for this year; if not why?

A.—

(a) Government have decided to give Protected Water Supply Schemes to problem villages in the State. There is no separate provision for Taluk Headquarters. Protected Water Supply Schemes are being considered for Taluk Headquarters provided they find place in problem villages.

(b) Badvel village included in additional problem villages (IInd list at S.No. 104 ) The list has been furnished to Government of India for approval and after receipt of approval from Government of India the villages of IInd list will be considered for Protected Water Supply Schemes.

## Matters Under Rule 329

### re: (1) Farmers' Welfare Trust and its Activities in influecning the Administration of Agricultural University

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఫార్మర్స్ వెల్ ఫేర్ ట్రస్టు, హైదరాబాద్ అనే సంస్థ ఇటీవల ఏర్పడింది. అది ఫార్మర్స్ వెల్ ఫేర్ సంస్థ కాదు భూస్వాముల వెల్ ఫేర్ సంస్థ. దీనికి సెక్రటరిగాను, లేదా ఆఫీస్ బేరర్ గాను ఉన్నటువంటి శ్రీ కె. రఘోత్తమరెడ్డిగారు ఈ ఫార్మర్స్ వెల్ ఫేర్ ట్రస్టు అనే సంస్థతో అగ్రికల్చర్ యూనివర్శిటి మీదనే పూర్తిగా దీని ప్రభావాన్ని వేస్తున్నారు. మహబూబాబాద్ తాలూకాలో మల్యాల అనే గ్రామంలో లాండ్ సీలింగ్ యాక్టుకు వ్యతిరేకంగా బినామి ట్రాన్స్ఫర్స్ చేసుకొన్నటువంటి సుమారు 153 ఎకరాల భూములను ఈ ఫార్మర్స్ ట్రస్టుకు దఖలు పరచి యూనివర్శిటి ఫండ్స్ మొత్తం కొన్ని కోట్ల రూపాయలు కాజేయుంచడానికి కుట్రలు పన్నుతున్నారు. ఈ కుట్రలో తమతో సహకరించరనే అనుమానంతో డీన్ ఆఫ్ అగ్రికల్చర్. డాక్టర్. హామీద్ అలీగారిని ఆ పోస్టు నుంచి తప్పించడం జరిగింది. ఆయన 30 నవంబరు 1981 తేదీన రిటైర్ మెంట్ కావలసి వున్నది. ఈ మధ్యన ఆ పోస్టు నుంచి తీసివేసి డైరక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్కు పెట్టారు. డైరక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్కు ట్రాన్స్ఫర్ చేస్తున్నామని బోర్డ్ ఆఫ్ మేనేజిమెంట్ లో డైరక్టర్స్తో రిజల్యూషన్ చేయిస్తారు. తరువాత ఎప్పాయింట్ మెంట్ అని ఆర్డరు పంపుతారు. ఇరెగ్యులారిటీస్ అనేక రకాలుగా ఉన్నాయి. చివరకు బాపట్లలో ఉన్నటువంటి ఆపరేషనల్ రిసర్చి ప్రాజెక్టు కూడ తీసుకువచ్చి ఈ జమిందారీ ఇళ్లలో మల్లెలతో పెట్టుకొన్నారు. ఆ మల్లెల మానుకోట తాలూకాలో వున్నది. అగ్రికల్చర్ యూనివర్శిటి రాజేంద్రనగర్, హైదరాబాద్లో వున్నది. ఏదైనా

అభివృద్ధి కోసం, రిసర్చి కోసం లాంక్ తీసుకోవాలంటే ఈ పరిసర ప్రాంతాలలో తీసుకోవచ్చు. ఇది ఒక పెద్ద కుంభకోణంగా తయారైంది ఒక హౌస్ కమిటీని వేసి విచారణ జరిపించాలి అని కోరుతున్నాను.

శ్రీ ఎన్. భాస్కరరావు (వ్యవసాయ శాఖ మంత్రి) :—అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవహారాలలో రైతు సంక్షేమ ట్రస్టువారు జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణకు సంబంధించిన వ్యవహారం యిది. దీనికి వివరణ తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. వరంగల్ జిల్లా మహబూబాద్ తాలూకా మల్యాలలోని కొన్ని భూములను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి బదలీ చేయదలిచారు. శ్రీ రఘోత్తమ రెడ్డి గారు 5-5-1981 న ప్రభుత్వానికి ఈ విషయాన్ని గురించి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. అందులో ఆయన క్రింది విధంగా వివరించారు.

సదరు గ్రామంలో 151 ఎకరాల భూమి వున్నది. 70 ఎకరాలు రైతు సంక్షేమ ట్రస్టుకు, 40 ఎకరాలు జన్నారెడ్డి వెంకటరెడ్డిగారి ఛారిటరి ట్రస్టు క్రింద చెంది ఉన్నాయి. మిగిలిన 41 ఎకరాలు రఘోత్తమరెడ్డిగారివి ఇందులో 4,012 పండ్లు కాస్తున్న చెట్లు ఉన్నాయి. 1234 లేత చెట్లు ఉన్నాయి. ఈ భూములను పెడిగ్రి ప్లాంట్ పరిశోధన ఉత్పాదన కొరకు ఉపయోగించవచ్చు. వ్యవసాయ శాఖ వారుగాని, వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు గాని యిద్దరూ గాని ఈ పొలాలను అమ్మకానికి గాని, దీర్ఘకాలిక లీజ్‌కు గాని తీసుకోవచ్చు. అయితే అమ్మకానికి మరింత ప్రాధాన్యత యిస్తున్నారని రఘోత్తమ రెడ్డిగారు అన్నారు. ప్రభుత్వం ఎంత ప్రతిఫలం యివ్వదలచుకొన్నప్పటికి ఆ పైకాన్ని పూర్తిగా రైతు సంక్షేమ ట్రస్టుకు చెల్లిస్తామని ఆయన అన్నారు. ఈ భూములలో నెలకొల్పదలిచిన కేంద్రానికి తన తండ్రిగారి పేరు పెట్టాలని అన్నదొక్కటే ఆయన కోరికగా వెలిబుచ్చారు. 26-6-1980 న సదరు వినతి ప్రభుత్వ రిమార్క్సు కోరినది. వ్యవసాయ శాఖ విశ్వవిద్యాలయము నుండి పత్రంపై విశ్వవిద్యాలయ రిజిష్ట్రారు, వ్యవసాయ డైరెక్టరు యిద్దరి నుండి కూడా ఈ శాఖ జాయింట్ డైరెక్టర్, హార్టికల్చర్, విశ్వవిద్యాలయంలో సీనియర్ సైంటిస్టు. హార్టికల్చర్ శాఖాధిపతితో కూడిన వ్యవసాయ శాఖ, విశ్వవిద్యాలయం సిబ్బంది గల అధికార బృందం ఒకటి ఆ భూములను సందర్శించి ఉమ్మడి నివేదిక ఒకదానిని సమర్పించారు. ఆ భూములలో ఉన్న ఫల వృక్షాలు, పెడిగ్రి ప్లాంట్స్ ఉత్పాదనకు తగి ఉన్నాయి. అంతేగాక అక్కడ ఫిజియాలాజికల్, న్యూట్రిషన్ ప్రయోగాలు కూడ చేపట్టవచ్చునని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదిక ఆధారంగా హార్టికల్చర్ అభివృద్ధి నిమిత్తం రాష్ట్రప్రభుత్వానికి విశ్వవిద్యాలయానికి కూడ ఈ భూములు ఉపయోగకరంగా ఉంటాయని ఈ శాఖ డైరెక్టరు 10-7-1980 న వ్యక్తం చేశారు. 4-8-1980 న విశ్వవిద్యాలయం రిజిష్ట్రారు ఈ నివేదికను విశ్వవిద్యాలయం పరిశోధన శాఖ డైరెక్టరుకు పంపారు. తూర్పు తెలంగాణా వారి అవసరాలు తీర్చేందుకు హార్టికల్చర్ రిసర్చి కేంద్రాన్ని ప్రారంభించుటకు ఈ భూములు ఉపయోగపడతాయని

డైరక్టరు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఈ క్షేత్రాన్ని సేకరించి విశ్వవిద్యాలయానికి అప్పగించవలసిందిగా ఆయన గట్టిగా సిఫార్సు చేశారు. ఈ విషయాన్ని పరిశీలనలోకి తీసుకొనేందుకు ముందు కలెక్టరు నుండి ఈ భూములకు మార్కెటు విలువ ఎంత ఉన్నదో తెలుసుకొని తమకు తెలుపవలసిందిగా 16-8-1980 న విశ్వవిద్యాలయం రిజిస్ట్రారును ప్రభుత్వం కోరినది. రిజిస్ట్రారు నుండి ఈ విషయంలో తదుపరి నివేదిక యింకా అందవలసి ఉన్నది. 24-2-81 న ఈ సంవత్సరం మొదట్లో జరిగిన విశ్వవిద్యాలయం మేనేజిమెంట్ బోర్డ్ సమావేశంలో ఈ విషయాన్ని పరిశీలించారు అని 10-3-81 వ తేదీన రిజిస్ట్రారు తెలిపారు. ఈ భూములలో క్షేత్రాన్ని నిర్వహించడానికి పరిశోధన చేయడానికి మొక్కలు వేసే సామాగ్రి ప్రచారం చేయడానికి ఉపయోగపడతాయని బోర్డు అభిప్రాయపడింది. భూసేకరణ చట్టం క్రింద ఆ భూములను సేకరించడానికై కలెక్టరుకు ఈ విషయాన్ని గురించి వ్రాయమని కూడ యూనివర్శిటి బోర్డ్ కోరింది. గవర్నమెంట్ కాదు. దీనికి సంబంధించిన పరిస్థితి ఈ దశలో ఉన్నదని తమరి ద్వారా గౌరవసభ్యునికి తెలియజేసుకుంటున్నాను.
గవర్నమెంటు కాదు, యూనివర్శిటీ దేనికి సంబంధించిన పరిస్థితి యీ దశలో వున్నదని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :-దీని విషయంలో చాలా కుంభకోణం వుంది కాబట్టి హౌస్ కమిటీని వేశారా? 11-30 a. m

శ్రీ ఎస్. భాస్కరరావు:-అధ్యక్షా, ఈ విషయం యింకా ప్రభుత్వ పరిశీలలో ఉన్నది. ఫైనల్ డెసిషన్ గౌరవసభ్యులకు తమ ద్వారా, మనవి చేస్తున్నాను,

re : Insufficiency of Water in Thugabhadra Low Level Canal.

Sri H. Satyanarayana:—This matter is very urgent in the sense that ground-nut crop in 60,000 acres-which is a commercial crop is likely to be affected. The reason is that we are not getting sufficient water from Tungabhadra dam. The Hon'ble Minister may say that the water released from Tungabhadra dam is about 1880 cusecs. Though they have released 1880 cusecs at the dam site, by the time it comes to our area, we are only getting 630 cusecs. As a matter of fact we are entitled on the Andhra side for 730 cusecs of water. Unfortunately during the last 15 to 20 days we did not get more than 681 cusecs on any day. I have got statistics to show that starting with 681 to came to 612 on 7-3-81. The Speaker may kindly note this. As a result, we are not getting sufficient water: this is a well-known proposition. Unfortunately, the Superintending Engineer and the Executive Engineer who work for the Andhra side at Tungabhadra project are not putting pressure or persuading the authorities there. When I put supplementaries during question hour, the Hon'ble Minister who

knows everything said that we are getting more water. That is why I have to explain at length now. We are not getting sufficient water and we are getting only 612 cusecs. You also know that in this month and also next month the crop will be there till April first week. Because of the summer there will be a lot of evaporation and even the 612 cusecs may be lessened and this is the most crucial time. If we do not get sufficient water the crop which is in partsformation will wither away and there will be no crop at all. I request the Hon'ble Minister through the Hon'ble Speaker to make such arrangements as are necessary or at least contact the Karnataka Government and see that we get water immediately. Time is of the essence. If you get water by 1st April, there is absolutely no use. I request the Hon'ble Minister to take such steps as are necessary to get our entitlement

Sri K. Venkataramayya,—We have given a question on Tungabhadra high level canal. Tungabhadra has two channels-high and low level canals. My question relating to high level canal has been clubbed with that of Sri Satyanarayana. He is interested in the low level canal. I may be permitted to raise my question seperately. Otherwise I do not get any reply. My question may be taken up separately and it may be answered.

శ్రీ జి. సుందరరామయ్య:-అధ్యక్షా, అదేవిధమైన అవస్థ గురించే మేముకూడా అడిగింది, పెన్నార్ డెల్టాకు నీరు రావడం లేదు; మీరు 28 తేదిన ప్రామిస్ చేశారు, ఇంతవరకూ రాలేదు, పైర్లు ఎండిపోతున్నవి. మేము 329 క్రింద పంపిస్తే లో లెవల్ కెనాల్‌కు సంబంధించిన దానిలో మా పేరు ఇరికించారు.

'The matter under discussion relates to shortage of water whereas we are suffering without any water.

Sri K. Venkataramayya :—We have not given any notice under Rule 329. We have asked separately about the high level cannal; that question relates to difficulties of ryots in regard to water-Particularly Anantapur people. Our question is clubbed with a matter under Rule 329.

మిస్టర్ స్పీకర్ :--పొరపాటు జరిగింది, రిఎగ్జామిన్ చేస్తున్నామని చెబుతున్నాను.

శ్రీ జి. సుందరరామయ్య:—మంత్రిగారి వద్ద అ సమాచారం కూడా వుంటే దానిపై మాట్లాడతాను.

Mr. Speaker :—If the Minister is prepared and is having information, he may satisfy all the three members.

Sri G. V. Sudhakar Rao :—Mr. Speaker, Sir, as the hon.Member has spoken in English, you will kindly permit me to make my statement in English. Before I make the statement, I wish to draw the attention of the House to one fact–that there is drought in the

Tungabhadra area and we are persistently at it and we are trying to persuade the Tungabhadra Board authorities to release as much water as they can. Three days back also there was a meeting of the Tungabhadra Board; in K.C, Cannal there is this problem. Government will do maximum to get as much water as possible. Now, with your permission, I make a statement on low level canal and not on other issues that have been raised in this House.

As per the approved working table of the Tungabhadra Board for the water year 1980-81 the quantity of the water for Khariff season that could be drawn from the Tungabhadra Project Low Level Canal from 1-6-1980 to 18-12-1980 is 14-52 TMC, For Rabi season from 19-12-80 to 20-4-81 the quantity is 9.523 TMC of water.

2. Due to prevailing drought conditions the Karnataka Government was requested at the highest level to releases extra water to save the Khariff crop to an extent of 43 579 acres As against 14.52 TMC entitlement the total drawal during the Khariff season was 15.63 TMC ie. 1.11 TMC extra.

3. The month-wise discharger as per working table finalised, the releases from the Tungabhdra Reservoir into the Low Level Canal at the Andhra Pradesh border to ensure irrigation for an extent of 1.7 lakh acres for Rabi season are as follows:—

| | |
|---|---|
| January 1981 | 575 c/s. |
| February 1981 | 705 c/s. |
| March 1981 | 699 c/s. |
| upto April 20th 81 | 600 c/s. |

Therefore, the question of Andhra Pradesh getting a normal discharge of 735 c/s. water does not arise as the maximum discharge required during 2/81 is only 705 c/s.

4. In view of the prevailing drought conditions the need for the drawal of extra water was again discussed at the highest level on 19-2-1981. as a result of which 5.503 TMC could be drawn into the Low Level Canal as against the eligibility of 4.404 TMC for the period, 19-12-1980 to 18-2-80.

5. Tungabhadra Board has been requested to ensure 735 c/s of discharge at A.P. Border in the Low Level Canal. Though a discharge of 1800 c/s into the Low Level Canal is being released at Tungabhadra Dam to ensure the equired discharge at the border, the discharges realised are less than 680 c/s. It is reported that this shortfall in the discharge is due to unauthorised irrigation and overdra-

wals in the Upper reaches in Karnataka area. The Superintending Engineer, Tungabhadra Board has reported that with a view to ensure the required discharge of water at the border, he checked all the places where unauthorised tapping is reported. The Executive Engineer, Low Level Canal Ballary, has also made night petrolling arrangements with the field staff to prevent unautherised drawals by the ryots during the night time The Superintendent of Police Ballary and the Deputy Commissioner, Ballary have been approached by the Superintending Engineer, Tungabhadra Board to provide protection to the field staff engaged in the night and to the Board property with a view to ensure that the required discharges are maintained at the border.

6. The Principal Secretary, Irrigation and Power and Chief Engineer (Major Irrigation and General) Andhra Pradesh discussed this matter with the Chairman, Tungabhadra Board, Chief Engineer (Tungabhadra Project) and Secretary (Tungabhadra Board) on 8-3-81 at Hyderabad. The Chirman instructed the Board officials to take all possible steps including obtaining the Police help from Karnataka Government to ensure 735 cusecs discharge in Low Level Canal at Andhra Border. It is hoped that the position would certainly improve hereafter.

11-40a.m. శ్రీ కె.ఆర్. హనుమంత రెడ్డి (యమ్మిగనూరు) :—అధ్యక్షా, కర్నాటక వారు ఎక్కువ నీరు వాడుకుంటున్నారని మంత్రిగారు సమాధానం చెప్పారు. అది నిజమే ఫిబ్రవరి 10 నుంచి ప్రతి రోజు 650, 660 క్యూసెక్స్ మాత్రమే వస్తున్నది. 730 క్యూసెక్స్ ఎప్పుడూ రాలేదు. 612 వచ్చిన దినాలు కూడా ఉన్నాయి. మేము చేయగలిగింది లేదంటే ఎట్లా? గోరు చుట్టుపై రోకటి పోటు అన్నట్లు ఐదు రోజుల క్రితం మరల కాలువ తెగిపోయింది. సుమారు 200 కి.మీ ల పొడవున తెగిపోయింది, ఇంకా తయారైనదో లేదో తెలియదు. అర్జంటుగా ఎక్కువ నీళ్ళు ఇచ్చి అక్కడ ఆదుకుంటే తప్ప 60 వేల ఎకరాలలో వేరుశెనగ నాశనమైపోతుంది. ఎకరానికి రెండు వేల చొప్పున పెట్టుబడి పెట్టి ఖర్చు చేసిన రైతులు ఏమి కావాలి? చాలా బాధ పడుతున్నారు. బోర్డులో మన అధికారులున్నారు. ఫిబ్రవరి 10 నుండి నీరు తక్కువ వస్తుంటే వారేమి చేస్తున్నారు? నిద్రపోతున్నారా? ఏమైన పని చేస్తున్నారా? మాకు తెలియడం లేదు. మేము ఎన్నో టెలిగ్రాములు ఛీఫ్ ఇంజనీరుకు పంపాము. జవాబు లేదు. నీరు రావడం లేదు. రెండు మూడు రోజులలో నీరు ఎక్కువ తీసుకుని సప్లయి చేయకపోతే 60 వేల ఎకరాలలో పంట నాశనమై పోతుందని మంత్రి గారికి విన్నవిస్తున్నాను.

re: (3) The decoity in Kothapalem village, Madhira taluq, Khammam district on 2-3-1981

Sri K. Prabhakar Reddy :—On the intervening night of 1/2-3-1981, five unknown culprits armed with axes, sticks and a gun went to Kothapalem, h/o, Remidicherla village in Madhira Police Station limits, woke up a ryot sleeping in his fields and forcible took him to the village. They asked him to tell names of rich ryots in the village and when he told the names, one of them asked him in broken Telugu to show the house of Sri Narasayya, one of the rich ryots. The person who spoke to the villagers in broken Telugu was interpreting his answers to others in some language which is not known to the villagers. The culprits entered the compound of Sri Narasayya and tied him to a pole of the pendal and indiscriminately beat him and stabbed the inmates who were sleeping under pendals. While one was keeping watch over persons whom they beat, three persons entered into the rooms of the thatched house, the doors of which were not locked. Meanwhile on hearing noise two neighbourers namely Sri Ramayya from the next door and Sri Rama Rao from opposite house came out from their houses. One of the culprits who was armed with a gun and keeping watch outside the house opened fire twice in two directions in which they came. The firing resulted in the death of Sri Rama Rao and injuries to Sri Ramayya on his thigh and forehand. They carried away two suit cases containing clothes valuables and ransacked them in fields. They have taken only gold ornaments worth of Rs. 15,000 and cash Rs. 1,000 and abandoned the suit cases and clothes. In all, 5 inmates and one farm servant of the complainant received stab or axe injuries and two neighbourers received pelted injuries of which one died on the spot. Of the remaining 7 injured, four were admitted in Government Hospital, Madhira and 3 at Headquarters Hospital Khammam. All the injured are out of danger and they are progressing. The culprits appear to be non-locals who do not know local language. The Superintendent of Police, Khammam and Deputy Inspector-General of Police, Warangal Range visited the scene on 2-3-1981. Special Police parties were formed to work out clues in this case and sent them to neighbouring villages and police stations of Krishna District. Patrolling is being made in the village and in the neighbouring villages to boost up the morale of the public.

శ్రీ సి హెచ్. కాశయ్య :—లూటీ చేయబడిన కుటుంబాల వారు, చని 11-50 a m
పోయినవారు చాల పేదవారు. ఇటువంటి సందర్భాలలో వారికి ఏమైనా సహాయం చేస్తున్నారు. కాని ఏమైనా డిస్‌క్రిషనరీ గ్రాంటు నుంచి యిస్తున్నట్లు ఏమీ చెప్పలేదు. పోలీసు డిపార్టుమెంటు ఎంక్వయిరీ చేస్తున్నది, చనిపోయిన

వారి కుటుంబాలకు, గాయపడిన వారికి ఏదైనా సహాయం ప్రభుత్వం చేయవలసిన అవసరం వుంది. అటువంటి చర్యలు తీసుకోనవలసినదిగా మనవి చేస్తున్నాను.

శ్రీ బి. ప్రసాదరావు (మధిర) :—అధ్యక్షా, రామారావు అనే అతను చని పోయాడు సాలె రామయ్య గాయపడినాడు. 7 గురు దెబ్బలు తగిలినవారు వున్నారు. చనిపోయినవారి కుటుంబాలకు 5000 రూపాయలు యిచ్చి సహాయ పడాలని దెబ్బలు తగిలినవారికి కొంత ఆర్థిక సహాయం చేయాలని మనవి చేస్తున్నాను, ఒక అమ్మాయికి గాయాలు తగిలినా ఆమెను హాస్పిటల్‌లో అడ్మిట్ చేసుకోనలేదు, ఎందుకు చేసుకోనలేదని హాస్పటల్ సూపరింటెండెంటును నేను వెళ్లి అడిగితే పోలీసు రిపోర్టులో ఆమె పేరు లేదు. రిపోర్టు తీసుకురండి అన్నారు. నేను కలెక్టరును, ఎస్.పి ని కోరాను. ఈ విషయంలో కలెక్టరు, ఎస్.పి. రిపోర్టు ఏమైనా అందినదా లేదా తెలియచేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—కాశయ్య గారు చెప్పినట్లు రామారావుగారి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా పేమెంటుగా వీలుగా వుంటే కలెక్టరుద్వారా ప్రభుత్వం యిస్తుందని చెబుతున్నాను. ప్రసాదరావు గారు చెప్పినట్లు ఈ దుస్సంఘటన జరగడం, పోలీసులు తెల్లవారి వెళ్లారు, ఎస్.పి. గారు వెళ్ళారు. గాయపడిన వారిని హాస్పిటల్‌లో చేర్చారు. అలస్యము ఏమాత్రము జరగలేదు. అన్ని విధాల పరిశోధన జరుగుతున్నది. సెంట్రల్ సి.ఐ.డి. విచారణ చేస్తున్నది. ఆ ప్రాంతమంతా రోమింగ్ జరుగుతున్నది. ఎవరో ఒకామెను హాస్పిటల్‌లో అడ్మిట్ చేయలేదని చెప్పారు. కలెక్టరుతో మాట్లాడి ఆ ఏర్పాటు చేయబడు తుంది.

## re: (4) Attrocities committed by the Police at Khaderpalli, Proddatur taluk, Cuddapah District.

శ్రీ ఎం. ఓంకార్ :—దారుణమైన సంఘటన జరిగింది. ఖాదరపల్లి గ్రామంలో ఫిబ్రవరి 16 నుంచి 19 వరకు సారా కంట్రాక్టర్లు, వారి గూండాలు, అక్కడున్న పోలీసు కలిసి గ్రామంలో పురుషులు ఎవ్వరూ లేకుండా కొట్టి తరిమి వేశారు. ఇండ్లలో జొరబడి స్త్రీలను కొట్టడమే కాకుండా స్త్రీలను చెరిచారు, లూటీ చేశారు. ఫోటోలు వున్నాయి. 90 ఏళ్ళ ముసలివాని కాళ్లు, తల ఎలా విరుగకొట్టారో చూపుతున్న ఫోటోలు వున్నాయి. స్త్రీల జాకెట్లు, చీరలు ఊడబెరకడమే కాకుండా అప్పుడు ఏర్పడిన రక్తపు మరకలు కూడ అట్లాగే వున్నాయి. తలుపులు పగులగొట్టారు. పంచాయతీ ఆఫీసులోని రేడియో, లౌడ్ స్పీకరును ధ్వంసం చేశారు. వీరంతా ముస్లిమ్ కమ్యూనిటీకి చెందినవారు. ఆ గ్రామమంతా కాంగ్రెసు ఐ కి బలము వున్న గ్రామమే. గ్రామ సర్పంచ్ ఖాసిమ్ పీరా గ్రామములో లేకున్నప్పటికి ఫస్ట్ ఎక్యూజ్డ్‌గా ఆయనను చేసి హత్యా నేరాన్ని మోపడం జరిగింది. పోలీసులు ఇచ్చిన స్టేటుమెంటును చదివి మమ్ము లను తృప్తి పరచడానికి మంత్రిగారు ప్రయత్నం చేయవద్దు. పూర్తిగా విచారణ చేయాలి. ఆడవారితో కూడిన ఒక హౌస్ కమిటీని పంపి విచారణ చేయిస్తే స్త్రీల మీద జరిగిన అత్యాచారాలు బయటకు వస్తాయి. ఏ స్త్రీ తనకు జరిగిన

హత్యాచారాన్ని బయటకు చెప్పుకోనలేదు. తేలికగా చూడకుండా పూర్తి విచారణ జరిపించాలి. ఫొటోలను మీకు పంపిస్తున్నాను.

(ఫొటోలు స్పీకరుగారికి అందచేయబడినాయి)

కేసులను ఉపసంహరించండి. మొత్తము విచారణ జరిగిన తరువాత కేసుల మీద నిర్ధారణకు రండి. దౌర్జన్యము జరిపిన పోలీసులను అక్కడ లేకుండా చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. విఠలరెడ్డి :— అధ్యక్షా, ఈ సంఘటన వివరాలను నేను మీ దృష్టికి తెచ్చాను. దాని పర్యవసానమే 329 గా మీరు అడ్మిట్ చేశారు. మైనారిటీ వర్గానికి సంబంధించిన సమస్య. ఇళ్ళలో కడి జమానీబీ అను ఆమెను చెరిచారు. బికార్ బీ, ఇమామ్ బీ ఇండ్లలో దూరబడి దౌర్జన్యానికి పూనుకొని హింసాకాండకు పూనుకొన్నారు. ఈ విషయాలు మీ దృష్టికి వ్రాత పూర్వకముగా తెస్తున్నాను. హోమ్ మంత్రిగారు పోలీసులు యిచ్చిన రిపోర్టు మీద ఆధారపడి ఇక్కడ స్టేటుమెంటు చదువుతారు. హౌస్ కమిటీని వేసి పూర్తిగా విచారణ చేయాలని, అది సాధ్యము కాదంటే ఉన్నతాధికారులను పంపి సమగ్రమయిన విచారణ చేయించి హౌస్‌కి అందిస్తే బాగుంటుంది. వ్రాత పూర్వకముగా వివరాలను మీ దృష్టికి తెస్తున్నాను కాబట్టి హోమ్ మినిష్టరుగారికి ఆదేశాలిచ్చి పూర్తి విచారణ జరిపించేలా చేస్తారని విశ్వసిస్తున్నాను. వచ్చిన రిపోర్టును చదవడం కాకుండా పూర్తి విచారణ చేయించాలని ఆదేశాలిస్తారని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :— అధ్యక్షా, గౌరవ సభ్యుల సమాచారము ఏమిటో కాని చాల ఆవేదనతో కొన్ని సంఘటనలు జరగనివి చెప్పారు ఎప్పుడూ పదే పదే అసెంబ్లీలో చెబుతూ వుంటారు. ప్రభుత్వం ఎప్పుడూ అధికారుల రిపోర్టు పైన ఆధారపడి వుంటారని చెబుతూ వుంటారు. కాంగ్రెసేతర ప్రభుత్వాలు వున్న వెస్టు బెంగాలు, తమిళనాడు, కేరళ ప్రభుత్వాలలో ఈ సమాచారము తెప్పించుకొనడానికి ఏమైనా యితర ఏజన్సీలు వున్నాయా అని తెలుసుకొనడానికి ప్రయత్నం చేశాను. ఎక్కడైనా, ఏ ప్రభుత్వం వచ్చినా మనము ఆధారపడవలసినది ఆఫీసర్లు యిచ్చే రిపోర్టులపైనే అని మనవి చేస్తున్నాను. 12-00 noon

మన ఆఫీసర్స్ పార్షియాలిటీతో చేస్తున్నారని, డెకాయిట్స్‌ను, రేప్ చేస్తే వారిని ఎంకరేజ్ చేస్తున్నారని అనుకోవడము సమంజసం కాదని అనుకుంటున్నాను. ఆ రిపోర్టు నా వద్ద వుంది. లోకల్ పోలీసులద్వారానే కాకుండా సెంట్రల్ ఇంటలిజెన్స్, సి.బి.సి.ఐ.డి. ద్వారా వచ్చిన వాటిని చూశాను. గౌరవ సభ్యులతో వ్యక్తిగతంగా మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నాను. ఖాదరపల్లి గ్రామం మొదటినుండి ఇలిసిట్ డిస్టిలేషన్‌కు కేంద్రంగా వుండి అక్కడ నుండి ఇతర కేంద్రాలకు అమ్ముకోవడం జరుగుతూవుంది. అక్కడకు ఎక్సైజ్ ఆఫీసర్స్ వెళ్లారు. 4 సర్కిల్ ఇన్స్‌పెక్టర్స్, ఇరవై ముప్పయి మంది కలిసి అక్కడ ఇలిసిట్ డిస్టిలేషన్ జరుగుతున్నదని తెలుసుకుని అక్కడ రెయిడ్ చేశారు. అక్కడ కొంత

మందిని అరెస్టు చేసి గ్రామం బయటకు వచ్చినప్పుడు అక్కడ సర్పంచ్ నాయకత్వంలో కొంతమంది వచ్చి జీపును ఆపి అరెస్టు చేయటానికి వీలు లేదని చెప్పడం, రాళ్లు వేయడం జరిగింది. తరువాత పోలీసు వారు వెళ్ళినప్పుడు కొంతమందికి దెబ్బలు తగలడం వాస్తవం కావచ్చు. ముందు సబ్ఇన్స్పెక్టరు వెళ్ళినప్పుడు తలుపులన్నీ మూసివున్నాయి. తరువాత మాజీ పార్లమెంటు సభ్యులు ఈశ్వర రెడ్డిగారితో డి. ఎస్. పి ఆ గ్రామానికి వెళ్ళినప్పుడు ఎక్సైజ్ ఆఫిషియల్స వెళ్ళినప్పుడు ఘర్షణ జరిగిందని చెప్పారు కాని రేప్ జరిగినట్లు ఆ నాడు చెప్పలేదు. డి ఐ.జి. ఇవన్నీ క్షుణ్ణంగా ఇన్వెసిగేట్ చేస్తున్నారు. వారి నుండి రిపోర్టు వచ్చిన తరువాత దోషులపై చర్యలు తీసుకుంటాము ఇప్పటికే ఒక హెడ్ కానిస్టేబుల్ త్రాగి ఏదో చేశాడంటే సస్పెండ్ చేయడం, తీసివేయడం కూడా జరిగింది. కొన్ని చర్యలు తీసుకున్నాము. నాకు వచ్చే ఫయిల్స్లో ఎక్కువ సస్పెన్షన్స, డిస్మిసల్స ఎక్కువగా వుంటున్నాయి. అధికారులను షీల్డ్ చేస్తామని కాదు. డి ఐ. జి. రిపోర్టు రాగానే ఎటువంటివి ఏవైనా జరిగినట్లుంటే చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్ :— లేడి ఆఫీసరును పంపి విచారణ చేయించండి.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి:— లేడి ఐ. పి. ఎస్. ఆఫీసర్లు వున్నారని నేను అనుకోను.

మిస్టర్ స్పీకర్:— ఏమైనా ప్లీజ్ కన్సిడర్.

re: (5) Attack by the students of Malakpet Junior College on the students of Mumtaz College

Sri K. Prabhakara Reddy :—Mumtaz College is situated in Malakpet Colony. Asafia High School functions in a separate building within the perimeter of Mumtaz College. To the south of Mumtaz College near the entrance, the Government Junior College, Malakpet and High School are situated. Mumtaz College and the Government Junior College are separated by a compound wall.

On 7-3-1981 at about 12-00 Noon a group of Government Junior College, High School Section boys approached the main gate of Mumtaz College and got into an argument with a group of Mumtaz College boys over alleged teasing of one of the school girs. Before the two groups exchanged blows, Sri Raheem Khan, Member of the Disciplinary Committee-cum-English Lecturer of Mumtaz College intervened separated and pacified the groups.

At about 12-15 p.m. Mohammad Munnavar Ali Khan a student of B.Sc. (Final) along with Shafeez, Aziz Mohd. Khan and five other students left the College premises to have tea near the bus stop.

On the way near the shop of a milk vender about 8 to 10 persons assulted this group with sticks and in the process, Munawar Ali

Khan, Safeez Ahmed and Aziz Mohd. Khan received minor injuries. The Mumtaz College students ran back to the College followed by the assailants.

The assailants were joined by Malakpet Junior College boys and there was free exchange of stone throwing by both the groups. The roof of Malakpet Junior College was damaged. Just then three unknown persons came in a Jawa Motor Cycle and one of them inflicted a knife injury to M.A. Hameed, a B.Sc. 1st year student on the right side of the stomach. The miscreants who came on a Jawa Motor Cycle made good their escape. On information Circle Inspector of Police, Chaderghat and Asst. Commissioner of Police, Div. VII with available force and Peter VI i.e. patrolling vehicle with force mobile rushed to the spot and got the situation under control.

M.A.Hameed was rendered first aid and sent to Osmania General Hospital. All the injured, in all five were treated as out-patients. On a complaint from Sri Rahim Khan, Lecturer of Mumtaz College, a case in Cr. No. 16/81 us 147, 148, and 324 IPC was registered at Police Station Malakpet and investigation taken up by the Circle Inspector of Police, Chaderghat.

During the course of investigation, it has come to light that Brahmam, Raju, Prashant, Venkatesh, residents of Malakpet Colony and Satyanarayana, ex-student of Govt. Junior College, Malakpet, resident of Saidabad are responsible for the above offences.

They are all absconding from their residences. There is defennite clue about the persons who have come on a Jawa Motor Cycle and participated in the incident. Persistent efforts are being made to trace them out and arrest them.

It is in correct to say that the Police failed to maintain law and order as they reached the spot in time soon after receipt of information and controlled the situation. At present, one platoon of Armed reserve is posted at Mumtaz College and the local police is patrolling the area. The situation is normal.

اسکے علاوہ آج صبح میں تین لوگون کو گرفتار کیا گیا ھے - ان کے نام ھیں بال‌راج - ستدارائن - اور شکر ریڈی -

The latest positon is that three persons who came on Jawa vehicle were arrested. · One Balraj is notorious person and who is involved in number of cases. Further investigation is going on.

شری امان اللہ خان - یہ پہلا واقعہ نہین ھے - اس سے پہلے بھی دو واقعات ھوچکے ھیں - ممتاز کالج اور آصفیہ ھائی اسکول مائنارٹی انسٹیں ٹیوشن ھیں - اس کے علاوہ اس کے سامنے جو گورنمنٹ کالج ھے وہ آر یس یس کے کنٹرول میں ھے -

Government Junior College students are under the control of R.S.S. This incident came in Urdu Paper Munsif also. It seems they are under the control of R.S.S.

اگرچہ واقعہ محض طلباء کے درمیان ہوتا تو نظر انداز کیا جا سکتا تھا لیکن تین سال سے مسلسل ممتاز کالج کو بند کرنے کے لیے اری دلاؤڈ طریقہ پر ایک مہم چلائی جاتی ہے۔ ایک نام نہاد اور بوگس واقعہ کو لئے کر کمپلینٹ کیجاتی ہے۔ان کالوکل پولس بھی ساتھ دیتی ہے۔ ماد هوربڈی سب انسپکٹر بھی گورنمنٹ جونیر کالج کے آر ایس ایس کے والنیٹرس کے ساتھ دیے ہیں۔

That is why I am saying that a complete enquiry would throw light on this.

گزشتہ سال ماد هوریڈی صاحب کا صرف ٹرانسفر کیا گیا۔ لوکال پولس ان سے ملی کرحملہ کرتی ہے۔ باہر سے آنے والے عناصر لڑکیوں کوچھیڑتے ہیں۔ لیکن ہمارے یہاں کمیونل نہیں ہیں۔ وہ چھیڑ چھاڑ نہیں کرتے۔ اس کے متعلق لوکال پولس کے رویہ کے تعلق سے کمپلینٹ بھی کی گئی ان سب انسپکٹر کا تبادلہ کیا گیا لیکن یہ کافی نہیں ہے۔مجھے امید ہے کہ منسٹر صاحب متعلقہ لوگوں کے ساتھ سختی سے پیش آئیگے

Sri K. Prabhakar Reddy:— I have already informed the House, Sir that we have taken immediate action. Some of the students may be from R.S.S., but all of tham may not belong to R.S.S.

شری باقر آغا :— کیا کسی لڑکی نے شکایت کی ہے کہ اسکو چھیڑا گیا —

شری پربھاکر ریڈی :— عام طور پر کوئی شکایت کرنے کے لیے پولس میں نہیں جاتی۔ دوسری طرف سے شکایت ہوتی ہے۔ ایسا ہوتا آرہا ہے۔ عام طور پر لڑکیوں کو چھیڑا جا رہا ہے۔

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re: Law and Order situation in Warangal taluk due to high-handedness of the arrack contractors.

Sri K. Prabhakar Reddy :—It is not a fact that the law and order situation has come to its lowest ebb in Warngal Taluk and particularly in Warangal city area due to the high-handedness of the arrack contractors of Warangal group. Some stray incidents have occurred and action has been taken by the police promptly on the basis of complaints received. To prevent illicit sale of arrack the excise officers move about in the city in jeeps assisted by armed

police to detect the illicit sellers. The contractor's men naturally held the excise and police officials with information about illicit distillers, in controlling sale of illicit liquor as it hampers their business. A complaint was lodged at Mills colony Police Station on 12-9-1980 by Smt. Zainab Bee stating that her son Shaik Hussain was missing. A case in Cr. No. 97/80 under manmissing was registered on 12-9-80 in Mills Colony Station and investigated into. During the course of investigation it came to light that the decased was taken away by the then Excise contractor's men to his arrack depot at Warangal and was beaten up resulting in his death. So the section of law was altered to 302 I.P.C. on 19-11-1980. However, the dead body could not be located, As the investigation was in progress, the Crime Branch, C.I.D. took over investigation on 6–1-1981. The C.B.C,I.D. has made satisfactory progress in the collection of valuable evidence in tracing the dead body of Shaik Hussain which was abondoned in Yellandu Forest of Khammam District, All possible steps are being taken to finalise the investigation quickly.

Regarding the murder of Sri Yadagiri it is reported that on 5-2-1981 at 1800 hours, a dead body was found by a cattle grazer named Kusa Venkataiah aged about 8 years in the outskirts of Onti-mamidipalli hamlet of Inavole village within the Police Station limits of Wardhannapet about 20 K.Ms. away from Warangal. The police patel received the information at 1300 hours on 6-2-1981. And after verifying the presence of the dead body he reported the matter to Wardhannapet Police Station at 1700 hours on 6-2-1981. The Sub-Inspector of Police, Wardhannapet 'registered this case in crime No. 21/81 u/s 174 Cr, P.C. and proceeded to the scene of offence. He held inquest over the dead body on 7-2-1981. During the course of inquest the identity of the deceased was established as Nagapuri Pedda Yadagiri, son of Mallaiah aged about 50 years, Kalal, R/O Fort Warangal. The deceased was known to be indulging in illicit distillation. Since the deceased was in the habit of selling arrack illicitly the blood relations and panchayatdars at inquest suspected that the deceased might have been killed by the arrack contractor's men and so the section of law altered to 302 I P.C. on the same day and investigation was taken up by the Circle Inspector of Police, Mamnoor under the supervision of S,D.P.O. Warangal Rural Dr. P. Sunder, Tuter Forensic Medicine, Kakatiya Medical College, Warangal, conducted the post-mortem on 8-2-1981. The accused concerned in this case also are not yet identified and the case is under investigation.

Sri Burra Ramulu a known PDSU Extremist wing Organiser of Warangal organised a procession on 8-2-1981 and took the deadbody in a lorry. On the way to Fort Warangal, some of them entered into the arrack depot and assaulted one Devendra Chowdary and Seetharamaiah. On seeing them, the wardors of arrack depot came out and retaliated. Meanwhile police intervened and averted major clash. On a complaint from Devendranath Chowdery, a case in Cr. No. 48/181 u/s 147 and 323 I.P.C. was registered at Matwada Police Station on 8-2-1981 against Burra Ramuluand 13 others. Burra Ramulu was arrested and released on bail. On a canplaint given by Burra Ramulu and 2 others, a case in Cr. No. 49/81 u/s 324 read with 34 I.P.C. of Matwada Police Station was registered and investigated against the men of the liquer contractors Out of 6 accused concerned in this case, 3 of the accused namely Manda Yadagiri Reddy, Seetharamulu and Kutumba Adinarayana were arrested on 1-3-1981 and further efforts are continued to arrest the other three also. The wound certificates in this case are received from the M.G.M. Hospital, Warangal on 20-2-1981 and the cases are being charged against the accused.

Thus, as and when complaints are received they are being promptly registered and prompt action is also being taken to investigate and prosecute the offenders. In fact on complaints of harassment by the contractor's men during 1980, 4 cases were registered and investigated against them and two of them are pending trial in the court. Law and order is being maintained as effectively as necessary in the Town as also in the rural areas.

(Sri A. Eswar Reddy in the Chair).

శ్రీ కె. బుచ్చయ్య :—అధ్యక్షా, ఈ కేసుల్లో ఎక్సయిజు కాంట్రాక్టరు దినచర్యగా రోజు కొంత మందిని తీసుకువెళ్ళి వారి డిపోలో చిత్రహింసలు చేస్తున్న విషయం పదే పదే పోలీసు ఆఫీసర్లకు వరంగల్‌లో చెప్పడం జరిగింది. ఎవరైతే చిత్రహింసలకు గురి అవుతున్నారో వారు పోలీసు స్టేషనుకు వెళ్ళి కంప్లైంటు యివ్వరు, వారిపై తిరిగి దాడి చేస్తారేమో, హత్య చేస్తారేమోనని భయం. పై అధికార్లకు చెప్పడం జరిగినప్పటికి, ఆ సారా డిపోల్లో పోలీసు అధికారులు, ఎక్సయిజు అధికారులు ఆన్ ది స్పాట్ వుంటారు. ఈ విషయములో ఎక్సయిజు అధికారులకు పోలీసు అధికారులకు చెప్పినా ఎవరైనా క్రయిం చేసినట్లయితే, దొంగ సారా అమ్మితే వారిని కోర్టుల్లో హాజరు పర్చాలి గాని స్వంతగా నడుపుకునే డిపోల్లోకి తీసుకుపోయి చిత్రహింసలు చేయకూడదని చెప్పినప్పటికి ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. ఆ కారణం ప్రభుత్వానికి తెలుసు, అందరికి తెలుసు. ఎక్సయిజు డిపార్టుమెంటు, పోలీసు డిపార్టుమెంటు అధికారులు, కాంట్రాక్టర్సు క్రింది లెవలులో కలసి ఒక ముఠాగా అయిపోవడం

సహజమే. ఆఫీసర్లను అడిగితే, యిది రెవిన్యూకు సంబంధించిన విషయం, రెవిన్యూను రాబట్టడానికి సహకరించాలి అంటారు. సహకరించకూడదని నేను చెప్పను. కాని లీగల్‌గా ప్రొసీడ్ కావాలి. యిల్లిసిట్ చేస్తే వరంగల్‌లో సాయంత్రం అయితె ముఖ్యంగా హరిజనులు వుండే ప్రాంతాలలోకి ఎవరు కూడ ఎంటర్ కావడానికి వీలు లేదు. నాలుగైదు ఎక్సైజువాండ్ల జీపులు, రెండు మూడు పోలీసువారి వ్యాన్స్, ఎక్సైజు అధికారులు, వారి గూండాలు 50 మంది దాకా వుంటారు. భీభత్సం క్రియేట్ చేస్తున్నారు. ప్రతి వార్డులో. అందువల్ల పోలీసు అధికారులకు మనవి చేశాను. హోం మినిస్టరుగారికి మనవి చేస్తున్నాను. డిపోల్లో ఎక్సైజు అధికారులు, పోలీసు అధికారులు వుండకుండా చేయాలని. గత సంవత్సరము హత్య కేసులో నాలుగు నెలలు ప్రయత్నం చేయగా, హోం మినిస్టరుగారికి స్వయంగా రిప్రజంటు చేస్తే హోం మినిస్టరు గారే యాక్షను, తీసుకున్నారు లోకల్ పోలీసు తీసుకోలేదు. ఇందాక చెప్పినట్లు డెడ్ బాడీ దొరికింది. చచ్చిపోయిన యాదగిరికి త్రాగడం అలవాటు వుంది. వరంగల్ పట్టణములో రేటు ఎక్కువగా వుంది. ఐనోలు యింకా నాలుగైదు గ్రామాలకు కలిపి వేరే అతను వుండి తక్కువ ధరకు సారాను పోస్తారు. అక్కడికి పోయి సారాను తెచ్చుకుని అమ్మేవాడు. నేరం చేశాడు. అంతకుముందు రెండు మూడుసార్లు అతనిని సారా డిపోలో పెట్టి చిత్రహింసలు పెట్టారు. మరొకసారి బాగా దెబ్బలు కొట్టి ఐనోలు ప్రక్క వూరివద్ద అతనిని పడవేయడం జరిగింది, ఈ సందర్భములో నా విషయాలు ఒకటి రెండు చెప్పుకోవాలి. మంత్రిగారికి నేను రిప్రజంటేషను యిచ్చిన తరువాత చౌదరి గారి స్టేటుమెంటు కూడ అదే పేపర్లో వచ్చింది. దానికంటే ముందు ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందినవారు కూడ స్టేటుమెంటు ఇవ్వడం జరిగింది. అక్కడ జరుగుతున్నవి వరంగల్ పౌరులందరికి తెలుసు. ఓంకార్ గారు కూడ స్టేటుమెంటు యిచ్చారు. నేను 14 వ తేదీన స్టేటుమెంటు యిచ్చాను. 11 వరకు యిక్కడే వుంటిని. ఆ స్టేటుమెంటుకు, చౌదరి గారు, కాంట్రాక్టరు ఒక స్టేటుమెంటు ఇచ్చారు. అతను ఏమంటాడు అంటే నేను వేరే ప్రాంతమునుండి వచ్చినవాడిని, యిక్కడ వరంగల్‌లో యిది చేసుకుంటుంటే వారికి కండ్లమంట వుందని. నాకెందుకు వుంటుంది. నేను ఎందుకు వ్యతిరేకం చేస్తాను, నాకైతే యిల్లు కూడ లేదు. నాకు అంత స్తోమత లేదు. సారా కాంట్రాక్టరు కావాలంటే 30, 40 లక్షలు కావాలి. అంత డబ్బు నావద్ద వుండి వుంటే నేను పాలిటిక్స్‌లోకి వచ్చేవాడిని కాదు. బీద కాంగ్రెస్ కార్యకర్తగా వుండి పని చేస్తున్నాను.

తరువాయి ఇంకొక అపవాదు ఉంది. ఆయన వేరే ప్రాంతంవాడు కనుక ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టే విధంగా నేను వ్యవహరిస్తున్నానని అంటున్నారు. ప్రాంతీయ తత్వం అంటే నాకు అర్థం కాలేదు. నేను సెపరేట్ తెలంగాణా ఉద్యమంలో కాని సెపరేట్ ఆంధ్ర

ఉద్యమంలో కాని పాల్గొనలేదు. నేను స్టూడెంట్సుగా వున్నపుడు విశాలాంధ్ర ఉద్యమంలో స్టూడెంట్స బాయ్ కాట్ చేస్తే నేను చదువు వదిలిపెట్టి బైటకు వచ్చాను. ఈ విధంగా నామీద దుష్ప్రచారం చేస్తున్నారు. మంత్రిగారు ఒక విషయం చెప్పారు. చనిపోయినటువంటి రాములు ఎక్స్ట్రిమిస్టుగా పనిచేస్తూ ఉండేవాడు. ఆయన గౌడు. వీరంతా బంధువులు. ఆ డెడ్ బాడీని తీసుకొని వస్తూ ఉంటే ఘర్షణ జరిగింది. ఆ సమయంలో 60 సంవత్సరాల వృద్ధునియొక్క కాళ్లు విరగగొట్టారు. ఇంకొకతని బట్టలు విప్పి నానా చిత్రహింసలు చేసారు. ఈ విషయాలన్నీ పత్రికలలో వచ్చాయి. వారితో అధికారులు కుమ్మక్కయి ఉంటారు కనుక హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారిని అక్కడికి పంపించి ఎంక్వయిరీ చేయిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో మంత్రిగారు అంగీకరించారు. కాంట్రాక్టరు నా మీద ఏవైతే ఆరోపణలు చేస్తున్నాడో, ఏ అపవాదులైతే వేస్తున్నాడో వాటి మీద హౌసు కమిటీ వేసి విచారణ చేయిస్తే బాగుంటుదని కూడా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— అధ్యక్షా, ఇది చాలా పెద్ద కుంభకోణం. నలుగురు, ఐదుగురు వ్యక్తులు మరణించిన విషయం. 10, 20 మంది లాఠీ దెబ్బలకు గురై హాస్పిటల్‌లో ఉన్నారు. ఈ కాంట్రాక్టరు అన్ని పార్టీల నాయకుల మీద విరుచుకొని పడుతున్నాడు. ప్రతిపక్షాలలో ఉన్న సభ్యులు, కాంగ్రెస్ — ఐ పక్షంలో ఉన్న సభ్యులు ఈ కాంట్రాక్టరుకు వ్యతిరేకంగా ఎన్నో మెమోరాండములు ఇచ్చారు ఇదివరకు ఎంతోమంది ఎక్సయిజు కాంట్రాక్టర్లు వచ్చి పోయారు. కాని వీరు విచిత్రమైన పంథాను అవలంభిస్తున్నారు. ఆయనకు వ్యతిరేకంగా ఎవరు కనబడితే వారిని చంపిస్తున్నారు. వ్యతిరేకంగా ఉన్నవారిని కారులోనో. జీపులోవో కూర్చోబెట్టుకొని నలుగురైదుగురు గూండాలు 40, 50 మైళ్లు తీసుకొనిపోయి జంగల్‌లో చంపడం జరుగుతున్నది. ఆయన చేతులలో నలుగురు చనిపోయారు. యాదయ్య, ఒక ముస్లిం, ఇంకో ఇద్దరు చనిపోయారు. ఒకవ్యక్తిని చంపిన తరువాత అతనులేడని జరిగిన 15 రోజులకు వారి కుటుంబానికి తెలిసింది. అందుకే గ్రూప్ కాంట్రాక్టులు ఎక్కువ ఇవ్వవద్దని ఇదివరకు మేము చెప్పాము. ఈ కాంట్రాక్టరు పేరు మాగంటి దేవేంద్ర చౌదరి, ప్రజలలో ప్రాబల్యాన్ని సంపాదించడానికి కొందరు నాయకులు ప్రాంతీయతత్వం లాంటి చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఒక స్టేట్‌మెంటు యిచ్చాడు. మేము తెలంగాణా వారం. ఆ ఎక్సయిజు కాంట్రాక్టరు ఆంధ్రాయన. తెలంగాణాలో 2, 3 లక్షలు పెట్టి బిజినెస్ చేసేవారు ఎక్కడున్నారు. తెలంగాణా వారికి దోచుకోనడం తెలియదు. ఇక్కడివారిని చంపుతూ ఉంటే ఎట్లాగ ఊరుకుంటారు చెప్పండి. మంత్రిగారు స్టేట్‌మెంట్ చేసారు. పి. డి. ఎస్. యు వారు ప్రొపెసను తీసారని అన్నారు. ఎవరినైనా కొట్టాలని అనుకున్నప్పుడు మరల పి.డి.ఎస్.యు వారు చంపారని అంటూ ఉంటారన్నమాట. అక్కడ ఎస్. పి. ఆంధ్రుడు,

డి. ఎస్. పి, ఆంధ్రుడు, ఎక్సయిజు సూపరింటెండెంటు ఆంధ్రుడు, డెప్యూటీ కమీషనరు ఆంధ్రుడు. నేను ఆంధ్రుడను కనుక నన్ను హింసిస్తున్నారు అంటే వారు కో-ఆపరేషను చేయాలని అడగడం అన్నమాట. ఇట్లాగ ఆంధ్రులు మోసం చేస్తూ వుంటే ఎవరు ఊరుకుంటారు? ఇంకా చాలా ప్రమాదాలు రాబోతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోకపోతే చాలా ప్రమాదాలు జరుగుతాయి. లేదా చాలా చావులు అవుతాయి. కనుక అక్కడ మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ లేకపోతే జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే ప్రజా సంక్షేమం జరుగుతుందని మనవిచేస్తున్నాను. లేకపోతే నానా భీభత్సం జరుగుతుందని కూడా మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. యతిరాజారావు (చెన్నూరు) :— అధ్యక్షా, ఈ ఎక్సయిజు కాంట్రాక్టరుగారు చెప్పిన ఆరోపణతోబాటు వరంగల్ ఎస్. పి. గారు కూడా ఒక స్టేట్‌మెంటు చేసారు. శ్రీ బుచ్చయ్యగారు స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత ఎస్. పి. గారు స్టేట్‌మెంటు ఇచ్చారు. ఇది కాంట్రాక్టు దొరికినవారి, దొరకనివారి మధ్య సంఘర్షణ అని చెప్పడమే కాకుండా ఎస్. పి. గారు ఒక పక్షం వహించి ఇటువంటి ఆరోపణలు వస్తూ ఉంటాయి, ఇటువంటి ఘర్షణలు జరుగుతూ ఉంటాయి, దీనికి ప్రాధాన్యత లేదని స్టేట్‌మెంటు ఇచ్చారు. కాబట్టి ఇక్కడి నుంచి ఎడిషనల్ ఐ. జి. పి. ని పంపించి విచారణ చేయిస్తే బాగుంటుంది లేకపోతే శ్రీ బుచ్చయ్యగారు చెప్పినట్లు హౌసు కమిటీని అయినా వేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :— అధ్యక్షా, ఇదివరకే గౌరవసభ్యులు శ్రీ బుచ్చయ్యగారు నా దృష్టికి తీసుకొని రావడం తక్షణమే వాటిపైన చర్య తీసుకొనడం సి.బి.సి.ఐ.డి కి ఈ కేసు అప్పగించడం జరిగింది. ఆ అధికారులు, పోలీసులు, సి.బి సి.ఐ డి అంతా కలసి ఆ డెడ్ బాడీని పొందగలిగారు శ్రీ యతిరాజారావుగారు చెప్పినట్లు ఇక్కడనుంచి ఉన్నతాధికారిని పంపించి ఎందుకు ఈ విధంగా జరుగుతున్నదో తెలుసుకుంటాను ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారిని పంపి ఇన్వెస్టిగేషను చేస్తాము. ఒకవైపు ఎక్సయిజు కాంట్రాక్టర్సు, ఎక్సయిజు డిపార్టుమెంటు పోలీసువారు సహాయం చేయడం లేదు పెద్ద ఎత్తున ఇలిసిట్ లిక్కర్ జరుగుతున్నప్పటికి అని అంటున్నారు. ఎక్కడైనా ఎక్సయిజు కాంట్రాక్టర్లు కాని లోకల్ ఎక్సయిజు అధికారులు కాని ఇలిసిట్ లిక్కర్ అమ్మకుండా చేయడానికి పోలీసు సహాయం కావాలని అడిగితే మాకు వీలైతే తప్పకుండా వారికి సహాయం చేయాలి. ఇటువంటి దుర్మార్గాలు ఎక్కడా చేయకూడదు, ఆ విధంగా పోలీసు డిపార్టుమెంటునుంచి నిర్లక్ష్యం జరిగినా, దానికి వారు బాధ్యులైనా వారు ఎంత పెద్ద ఉద్యోగులైనా ఈ ప్రభుత్వం వారి మీద చర్యలు తీసుకొనడానికి వెనుకంజ వేయదని మనవి చేస్తున్నాను. ప్రాంతీయతత్వాలు అనేవి ఇటువంటి చిన్నవాటిలో ఇరుపక్షాలకు ఉండకూడదని మనవి చేస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి 33 సంవత్సరాలు అయిన తరువాత కూడా ఈ ప్రాంత అధికారులు, ఆ ప్రాంత అధి

కారులు, అని అనుకోకూడదు. ఆ అధికారులను ఏ ప్రాంతంలో వేసినా చేయవలసిన ధర్మం ఆ అధికారుల మీద ఉంటుంది. వారు తప్పు చేస్తే ఏ ప్రాంతం వాడైనా ఎంతపెద్ద వాడైనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—అక్కడ ముగ్గురు చనిపోయారు. వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయించాలని మనవి చేస్తున్నాను,

శ్రీ కె. ప్రభాకరరెడ్డి .—కలెక్టరుకు చెప్పి ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయిస్తాము

శ్రీ ఎ. బుచ్చయ్య :—జరిగిన హత్య గురించి ఎంక్వయిరీ చేయిస్తామని మంత్రి గారు చెప్పారు. కాని ఇది దినచర్యగా అయిపోతున్నది, ఎవరినో ఒకరిని జీపులోనో కారులోనో తీసకొనిపోయి వారిని చిత్రహింసలు చేయిస్తున్నారు. దానిమీద ఏమి చర్యలు తీసుకుంటారు. ఎక్సయిజు అధికారులు కాని పోలీసు అధికారులు కాని డిటెక్టు చేయడానికి నాకు అభ్యంతరం లేదు. ఆ అధికారులు తీసుకొని పోయిన వ్యక్తులను వారి ఆఫీసుద్వారా చేయాలి కాని ఎక్సయిజు కాంట్రాక్టరు డిపోలో వారి సర్వెంటుగా చేసే పద్ధతి ఉండకూడదు.

Sri K. Prabhakara Reddy —I agree with the Hon'ble Member. ఇలిసిట్ లిక్కర్ కార్యక్రమాలు ఆ ప్రాంతంలో జరుగకుండా చర్యలు తీసుకొంటున్నాము. We are taking all the necessary steps. వరంగల్ తప్ప ఎక్కడా ఇటువంటి పరిస్థితులు లేవు. ఉన్నతాధికారిని పంపించి ఇక ముందు ఈ రకంగా జరుగకుండా ఆ ప్రాంతంలో ఏవిధంగా చర్యలు తీసుకోవాలని ఆలోచించి కావలసిన నిర్ణయం చేస్తాము.

## Paper Laid on the Table.

### Amendments to the A. P. P. S. C. Regulations, 1963.

Sri M. Manik Rao :—Sir, on behalf of the Chief Minister I beg to lay on the Table a copy of the Amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 issued in G. O. Ms. No. 82, General Administration (Services–A) Department dated 2–2–1980 together with Govt, Memo. No. 2298/Ser.A/79–3, General Administration (Services.-A) Department date 20–11–8 as required under clause (5) of article 320 of the Constitution of India.

### Amendment to the A. P. Entertainments Tax Rules, 1939.

Sri M. Manik Rao :—Sir, I beg to lay on the Table copies of the following notification amending the Andhra Pradesh Entertainments Tax Rules, 1939 as required under section 16 (6) of the Andhra Pradesh Entertainments Tax Act, 1939.

| Sl. No. | G. o. Ms. No. and Date | Reference to the Gazette and date. |
|---|---|---|
| 1. | G. O. Ms. No. 1339, Revenue, dated 3–4–1980 | Published at page 129 of the Rules Supplement to part I of the A. P. Gazette date 4–12–1980. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 2. | G. O. Ms. No. 3826, Revenue, dated :19.8.1980 | Published at page 606 of the Rules Supplement to Part II of the A. P. Gazette dated 27-12-1980 |

Chairman :—Papers laid on the Table.

## GOVERNMENT BILL

The Andhra Pradese Appropriatior (Vote on Account) Bill, 1981

Sri G. Rajaram : — Sir, I beg to move,

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1981 be taken into consideration"

Chairman :—Motion moved.

The question is :

"That the Andhra Pradesh Apporiation (Vote on Account) Bill, 1981 be taken into consideration"

The Motion was adopted.

Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and long Title.

***

Chairman : — The question is;

"That Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title of the Bill do stand part of the Bill".

The motion was adopted and clauses 2, 3 Schedule, Clause 1, Enacting Formula and long Title of the Bill were added to the Bill.

Sri G. Rajaram :—Sir, I beg to move.

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1981, be passed."

Chairman :—Motion moved.

The question is :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1981 be passed,"

The Motion was adopted and the Bill was passed.

## STATEMENT BY THE MINISTER FOR FINANCE

re ; Revised rates of D. A. to Government Employees.

Sri G. Rajaram:—Sir, with your permission, I am to announce the following :

As the Hon'ble Members are aware, the Government had last raised the rates of D. A. with effect from 1-11-1980 to the following rates :

| | | |
|---|---|---|
| Up to Rs. 500/- | —— | 15% of pay |
| Above Rs. 500/- | —— | 12% of pay subject to a minium of Rs. 75 and a maximum of Rs. 180/-. |

Consequent on a further increase in the 12 monthly average of All India Consumer Price Index; Government have decided to further revise the rate of D A. as follows with effect from 1-[illegible] i. e for the pay for the month of January, 1981 ·

| | | |
|---|---|---|
| Upto Rs. 500/- | —— | 20% of pay |
| Above Rs. 500/- | —— | 16% of pay subject to a minimum of Rs. 100/- and maximum of Rs. 240/- |

(b) The relief to pensioners be revised as follows :—

(i) 20% of pension for drawing a pension upto Rs. 500/—p. m

(ii) 16% of pension subject to a minimum of Rs. 100/— and a maximum of Rs. 240/- to those drawing a pension of above Rs, 500/- p. m.

(c) Adhoc relief of Rs. 10/- p. m. be given to all the village officers and village servants ;

(d) That the D. A. to teaching staff drawing pay in A. P. revised pay scales of 1976 recommended by the Three Man Committee be revised on par with the rates applicable to the employees of the Govt. of India with effect from 1.1 1981 i. e. for the pay from January, 1981 onwards.

Further the Gover ment have decided that hereafter the revision of D. A at the following rates whenever there is an the 8 point increase in 12 monthly average of the All India Consumer Price Index as is being done by the Govt. of India-Upto Rs-500—2.5% of pay and Above Rs. 500/— 2% of pay subject to a minimum of Rs. 12.50 and maximum of Rs 30/—.

శ్రీ ఎం. ఓంకార్ :— ఈ వేళ ఈ ఎనౌన్సుమెంటు చేయకముందే ఇది పత్రికలలో వచ్చింది. ఎట్లా వచ్చింది ?

శ్రీ జి. రాజారామ్:— నిన్న కౌన్సిలులో ఎనౌన్సు చేశాను. ఇప్పుడు ఇక్కడ ఎసెంబ్లీలో ఎనౌన్సు చేస్తున్నాను.

శ్రీ ఎం. శ్రీనివాసరావు:—ఎప్పటినుంచి డ్యూ ఉంటేఅప్పటినుంచి ఇవ్వాలని ఒక ఎగ్రిమెంటు అయింది. ఆ ఫైలు ఇప్పుడు ముఖ్యమంత్రిగారి ముందు ఉన్నది. 12-30 p.m. ఇది సెప్టెంబరు 80 నుంచి ఇవ్వవలసి ఉంది. కాబట్టి దీనిని జనవరి 1 నుంచి కాక సెప్టెంబరు 80 నుంచి ఇవ్వడానికి ఆలోచిస్తారా?

శ్రీ జి. రాజారాం;— ఇది ఎగ్రిమెంటుకు ముందు డ్యూ ఉన్నది. ఇప్పుడు ఇస్తున్నాము. ఇక మీదట ఇచ్చేవి ఎగ్రిమెంటు ప్రకారం గవర్నమెంటాఫ్ ఇండియా ఇచ్చినట్లుగానే మేము ఇస్తాము.

## ANNOUNCEMENT

re: Extending the date for elections of the three financial Committees.

Sri E. Ayyapu Reddy:—With your permission, I want to move the motion that:

The time for the receipt of the nominations to the three Committees i.e. Public Accounts Committee, Public Undertakings Committee and Estimates Committee be extended to 17th 1981 instead of having the last day to-day.

Chairman :—Motion moved.

"In accordance with the Regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix the revised programme of dates for elections to the Committee on Public Accounts for the year 1981–82, Committee on Estimates for the year 1981–82 and Committee on Public Undertakings for the year 1981–82.

| | |
|---|---|
| (i) The last date for making nominations. | .. 2-00 p.m. on 17–3–1981 |
| (ii) The date for scrutiny of nominations. | .. 3-00 p.m. on 18–3–1981 |
| (iii) The laste date for withdrawal of candidatures. | .. 1-30 p.m. on 26–3–1981 |
| (iv) The date on which a poll shall, if necessary, be taken. | .. 10-00 a.m. to 2-00 p.m. on 30—3—1981 in the Committee Room of the Assembly Buildings. |

## STATUTORY RESOLUTION

re: Disapproving the A. P. Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Amendment) Ordinance 1981.

Sri M. Omkar :—Sir, I beg to move:

This House disapproves the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 1 of 1981) promulgated by the Governor on 16th January, 1981.

Chairman :—The Statutory Resolution moved.

GOVERNMENT BILL

The Andhra Pradesh Gram Panchayats and Panohayat Samithis and Zilla Parishads Acts (Amendment) Bill, 1981.

Sri P. Seshavataram :—Sir, I beg to move.

That the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Amendment) Bill, 1981 be taken into consideration.

Chairman .—Motion moved.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి).— ఎలక్షన్సు వాయిదా వేస్తున్నట్లు పత్రికలలో వచ్చింది. ఇప్పుడు వీరు ఈ బిల్లు ప్రవేశపెట్టి ఈ ఎక్సర్ సైజు అంతా చేసే బదులు దయచేసి అసలువారు ఏమి చేయదలచుకున్నారో అసలు ఏమైనా నిర్ణయం తీసుకున్నారా, ఎలక్షన్సు జరువుతారా లేదా? పత్రికలలో వచ్చినది నిజమా కాదా? తెలియజేస్తారా?

శ్రీ పి. శేషావతారం:— ఇప్పుడు మన ముందు ఉన్న సమస్య అదికాదు. ఈ బిల్లుని మువ్ చేసిన తరువాత ఈ బిల్లుని పాస్ చేస్తారా లేదా అని, బిల్లుని మువ్ చేసిన తరువాత వేరే విషయం ఆలోచించడం మంచిదికాదు.

శ్రీ జి రాజారాం:— ఎన్నికలు జరపాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వము ఈ సవరణ తీసుకువచ్చింది.

శ్రీ కె. గోవిందరావు:— పత్రికలలో వచ్చిన ప్రకారము పంచాయతీ రాజ్ మంత్రి ఒక గ్రామంలో పంచాయతీ అధ్యక్షుల ఎడ్వయిజరీ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు వాయిదా పడతాయి అని అన్న మాట వాస్తవమా కాదా?

శ్రీ పి శేషావతారం:—మేడ్చెల్ పంచాయతీ సమితిలోని కీసరలో జరిగిన సమావేశంలో వారందరు కూడా నీటి ఎద్దడితో ఉన్నా అనావృష్టితో బాధ పడుతున్నప్పటికి కూడా ఎన్నికలు జరపమని నన్ను ప్రోత్సాహం చేశారు. అందుకు నేను వారిని అభినందించాను,

Sri K. Govindarao:— Why should you evade the statement,

కాంగ్రెసు-ఐ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో జరిగిన చర్చలో అన్నట్టు పత్రికలలో వచ్చాయి.

శ్రీ ఎమ్. ఓంకార్ :— అధ్యక్షా, నేను ఈ ఆర్డినెన్సును వ్యతిరేకించడానికి ప్రధానమైన కారణాలు ఉన్నవి. మొదటి విషయం అసలు అసెంబ్లీకి ఉన్న అధికారాలను గానీ గౌరవాన్ని గానీ సభ్యతను గానీ కించపరుస్తూ న్యూనత పరుస్తూ, ఎగ్జిక్యూటివ్ తన నిరంకుశత్వాన్ని ప్రదర్శించడానికి పూనుకొన్నది. కనుక, ఇలా ఆర్డినెన్సులు జారీ చేయడం అనేది ఒక అలవాటుగా పెట్టుకొన్నది కనుక అందుకు వ్యతిరేకత తెల్పడం జరుగుతున్నది, రెండవది అసలు ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడో జరుపుతామని చెప్పి ప్రతిసారి వాయిదా వేస్తూ వస్తున్నారు, ఈ వాయిదా వేయడానికి వారు చెపుతున్న కారణాలు ఎలా ఉన్నాయంటే—తాడిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డికోసం అన్నట్లుగా ఉన్నాయి. ప్రధానంగా చూస్తే-పాలక పక్షం యొక్క అంతర్గత కుమ్ములాటలతో, వారిలో వారు జుట్లు జుట్లు ముడివేసుకుంటూ ఉండడంవల్లనే ఈ ఎన్నికలు ఇప్పటివరకు వాయిదా పడుతూ వస్తున్నాయి ఇకముందు కూడా వాయిదా పడతాయి, ఈ సంస్థలలో ప్రజాస్వామ్య విధానాలను విచ్ఛిన్నం చేసే విధంగా ఇవి జరుగుతున్నాయి, మాలో మాకు మన స్పర్థలు లేవు. సఖ్యంగా ఉన్నామని వారు అంటున్నారు. సఖ్యంగా ఉంటే ఎవరికీ అభ్యంతరం లేదు, సఖ్యత లేనందుననే బల్లెలతో పొడుచుకోడం జరుగుతున్నది, నలుగురిలో అభాసుపాలు అవడం జరుగుతున్నది, ఈ గ్రామ పంచాయతీలకు సమితీల జిల్లా పరిషత్తులకు జరగవలసివున్న ఎన్నికలు వాయిదా వేయడంలో ప్రధానమైన, ప్రమాదకరమైన ధోరణులు ఇమిడి ఉన్నాయి. ప్రజలు ప్రత్యక్షంగా పరిపాలనా విధానంలో పాల్గొనాలి అన్నది ముఖ్యమైన విషయం, సుమారు, 15, 16 సంవత్సరాలుగా ప్రజలు ఇందులో పాల్గొనకుండా ప్రభుత్వం అడ్డుపడుతున్నది. గ్రామ పంచాయితీల అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన నిధులు కేటాయించడం లేదు. నిధులు లేవు. ఉన్నటువంటి డబ్బు కేవలం ఉద్యోగస్థుల జీతాలకు సరిపోతున్నది. జీతాలకు సరిపడే బడ్జెటు కేటాయింపులు మాత్రమే జరుగుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు బొత్తిగా లేకుండా పోతున్నాయి. మూడవది—అసలు ఈ ప్రభుత్వం గ్రామ పంచాయితీ వ్యవస్థను అధికార వికేంద్రీకరణ జరిపే ఉద్దేశంతో పని చేయకుండా పోయినసారి సవరణ బిల్లు తీసుకువచ్చినప్పుడు హరిజనులకు, గిరిజనులకు మేలు చేస్తున్నాము, వారికి రిజర్వేషన్సు పెడుతున్నాము, సమితి అధ్యక్షులుగా, గ్రామ సర్‌పంచ్‌లుగా, జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా, మున్సిపల్ చైర్మన్‌లుగా వారు అయ్యేట్లు చేస్తున్నామని చెప్పారు, చెప్పడం బ్రహ్మాండంగా చెప్పారు కానీ ఆచరణలో జరిగింది ఏమిటి? అప్పుడు ఈ సవరణ బిల్లు పెట్టినప్పుడు మేము స్పష్టంగా చెప్పాము. మీరు పెట్టేదానివల్ల అధికార కేంద్రీకరణ పెరుగుతుంది గానీ వికేంద్రీకరణ ఏమీ జరగదు, మీరు నిరంకుశంగా ఉద్యోగుల ద్వారా పరిపాలన చేయడానికి చేస్తున్నారు అని చెప్పాము, ఈ హరిజనుల, గిరిజనుల విషయం వచ్చేప్పటికి మేము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు. మీరు అవలంభిస్తున్న విధానాల ద్వారా హరిజనులకు, గిరిజనులకు న్యాయం జరగకపోగా తీవ్ర అన్యాయం జరుగుతుందని హెచ్చరించాము.

మేము ఒక ప్రాముఖ్యమైన ప్రతిపాదన చేశాము. మొత్తము రాష్ట్రంలో అన్ని పంచాయితీలలో, సమితిలలో హరిజనుడు, గిరిజనుడు రెండు సంవత్సరాలకు తగ్గకుండా విధిగా అధ్యక్షుడుగా ఉండే అవకాశం కల్పించాలని ప్రతిపాదన చేశాము. కానీ ఆరోజు తమకు ఉన్న ఒక పెద్ద మెజారిటీతో దానిని త్రోసి పుచ్చారు. ఎన్నికలు జరిపేప్పుడు కూడా వాటిలో అవకతవక విధానాలు అవలంభిస్తున్నారని చెప్పాం స్టాండింగ్ కమిటీలకు, సమితి అధ్యక్షులకు ఒక విధానం అవలంభిస్తున్నారు గ్రామ పంచాయితీలకు పార్టీ టిక్కెట్ల మీద కాకుండా ఇండిపెండెంట్లుగా నిలబెట్టాలి అని చెప్పారు. మేము చేసిన హెచ్చరికలు అన్నీ నిజమని రుజువు అయింది మీరు తీసుకువచ్చిన అవకతవకలవల్ల కోర్టుల్లో ఛాలెంజి చేస్తారు అని చెప్పాం. మీరు మా మాట ఖాతరు చేయలేదు. కోర్టులకు వెళ్ళితే స్టే తెచ్చుకొన్న తరువాత ఎన్నికలు జరగకుండా చేయడానికి మీరు కడుపులో ఇది పెట్టుకొని తప్పుడు చట్టాలు చేస్తున్నారని చెప్పాము మా హెచ్చరికలు నూటికి నూరుపాళ్లు నిజమని తేలిపోయింది. ఈ బిల్లులో ఇంకొక హాస్యాస్పదమైన విషయం ఏమంటే జనాభాలో సగం ఉన్న స్త్రీలకు రిజర్వేషను లేదు. ఇంక వారు తీసుకువచ్చిన సవరణ ఏమిటి సగంకంటే ఎక్కువ ఉన్న స్త్రీలకు రిజర్వేషను లేకపోవడానికి వారు ఏమి పాపం చేసుకొన్నారు. సగాన్ని మించిన జనాభా ఉన్నవారికి—స్త్రీలకు ఎందుకు రిజర్వేషన్స్ ఉండకూడదు? ఆ రోజున మేము స్పష్టంగా చెప్పాము. స్త్రీలను పంచాయితీలలో, సమితిలలో పాల్గొనడానికి వీలులేకుండా చేయడం మంచిది కాదని చెప్పాము. ప్రభుత్వం తమకు మెజారిటీ ఉందని ప్రతిపక్షాలు చేసే సముచిత సలహాలు పెడచెవిన పెట్టడం ఓడించడం మంచిది కాదు అందులోని మంచిని తీసుకొని, చట్టంలో అవసరమైన మార్పులు తీసుకువచ్చి అందరూ మెచ్చుకునే విధంగా చేయాలని చెపుతున్నాను. నేను ఈ ఆర్డినెన్సును బలంగా వ్యతిరేకిస్తూ దీనిని తిరస్కరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, బిల్లులో ఉన్న అంశాల గురించి ఓంకార్ గారు చెప్పారు. కానీ అసలు ప్రధాన అంశం సామాన్య ప్రజలలో, దఫదఫాలుగా ఎన్నికలు జరపాలని చెప్పడం, చట్టాలు తీసుకురావడం, కమిటీలు వేయడం, ఆ కమిటీ రిపోర్టులు తెప్పించుకోవడం, దానికి చాలా డబ్బు ఖర్చు పెట్టడం, రికమెండేషన్సు రావడం జరుగుతున్నాయి. ప్రజలు అప్పుడే మరచి పోలేదు. కానీ ఇలా జరగడంవల్ల ప్రజలలో ఫ్రస్ట్రేషన్ వస్తున్నది, ఒక గ్రామంలో ఒక పంచాయితీ అధ్యక్షుడు 12 సంవత్సరాల క్రితం ఎన్నికైనా, అతడు ఎంత దుర్మార్గుడైనా, ఎంత నీచుడైనా, అతన్ని కొనసాగనివ్వాల్సిందే గానీ అతన్నీ నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టి తీసివేయడానికి వీలులేదు. ప్రత్యక్ష ఎన్నికలు లేవు కదా అతను ఎంత చెడ్డవాడైనా తీయడానికి వీలులేదు ప్రజాస్వామ్యానికి అవకాశం లేని విధంగా ఉండడం దురదృష్టకరమైన విషయం. ప్రజలకు అనేక సందేహాలు కలుగుతున్నాయి. ప్రభుత్వం చెప్పే మాటలపైన,

ఈ బిల్లుల పైన ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారు. మాకు ఇలా ఎందుకు చెప్పాలి? ఇప్పుడు గెజెట్‌లో ప్రకటన చేశారు. దానిని పంచాయితీ సమితీలకు పంపించడం జరుగుతున్నది. ప్రభుత్వం ఇలా చెప్పిందని మేము చెప్పడం, చివరకు ఏమీ జరగకపోవడం, ప్రతిసారి ఇలానే జరుగుతున్నది. ఏమైనప్పటికీ ప్రజలలో దీని వల్ల చాలా తీవ్రమైన అలజడి, ఆందోళన కలుగుతుంది. అసలు ప్రజలు అనేది గ్రామాలలో ప్రజల అభిప్రాయం తెలుసుకోడానికి కొత్త వారిని ఎన్నుకోకుండా, ఆ రకమైన అవకాశం లేకుండా కొన్ని సంవత్సరాలనుంచి వారిని వారు మ చిపోయేటట్లు పరిపాలన సాగించడం జరుగుతూ ఉంది. కాబట్టి, దయచేసి ఇప్పటికైనా సకాలములో ఎలక్షన్లు పెట్టకపోతే గ్రామాలలోని ప్రజలకు విశ్వాసము తగ్గిపోతూ ఉంది కేవలం శాసనసభ్యులు తమకు సర్వాధికారాలు చేతిలో పెట్టుకోవాలనే ఉద్దేశముతో ఇలా వాయిదాలు వేస్తున్నారన్న గాఢమైన అభిప్రాయం ప్రజలలో ఏర్పడింది. వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఎలక్షన్లు వెంటనే పెట్టమంటున్నాను. ఈ లేడీస్ గురించి అప్పి రిజర్వేషన్లు చెప్పి ఆఖరుకు లేడీస్ గురించి మాత్రము చిన్న పంచాయితీలలో ఇవ్వవలసిన ప్రాతినిధ్యం లేదనేటట్లుగా ఇందులో కనిపిస్తూ ఉంది. ఇది ఎంతమాత్రమూ మంచిది కాదు. 50 శాతం దాటిన సంఖ్యలో వారు ఉన్నప్పుడు ఈ సెనెస్‌లో ఎంత ఉంటారో తెలియదు వారికి కావలసిన ప్రాతినిధ్యం మనము ఎందుకు తిరస్కరించామో అన్నది నాకు అర్థం కావడం లేదు. ఇప్పటికైనా దీనిని పొందు పరుస్తారని ఆసిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):—అధ్యక్షా, ఈ పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తులకు తీసుకువచ్చిన అమెండుమెంట్సును బలపరుస్తూ కొన్ని విషయాలు తమ ద్వారా సభ దృష్టికి తీసుకురాదలిచాను. ప్రతిపక్షాల వారి ప్రధానమైన అరోపణ ఏమిటంటే కావాలని చెప్పి ఈ ఎన్నికలను మనము వాయిదా వేస్తున్నట్లు కేవలం ఎన్నికలను వాయిదా వేసి ఎప్పటికప్పుడు ప్రజలను మభ్యపెడుతూ ఉన్నట్లుగా వారు చెప్పుతూ వచ్చారు. కాని వారికి నా ఒకటే సమాధానము ఏమిటంటే ఈ రోజున ఎన్నికలకు పోవడానికి ఇందిరా కాంగ్రెసు వారు ఎట్టి పరిస్థితులలోనూ భయపడవలసిన అవసరం లేదు. భయం లేదనేది పార్లమెంటు ఎలక్షన్లు లోనూ, అసెంబ్లీ ఎలక్షన్లు లోనూ, బై ఎలక్షన్లు లోనూ వారు చవిచూసిన నగ్న సత్యం. ఈరోజున ఇందిరా కాంగ్రెసు ఎన్నికలకు వెళ్లినప్పుడు నామమాత్రావశిష్టంగా మిగిలి ఉన్న పరిస్థితులలో పలుకుబడి లేనటువంటి ప్రతిపక్షాల వారిని ఎన్నికలలో ఫేస్ చేయడం అంటే సామాన్యమైన విషయమని మనవి చేస్తున్నాను. 12-50 p. m.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం ఓంకార్:—ఇప్పుడు ఎన్నికలు జరిపించినా కాంగ్రెసు వారే మెజారిటీతో గెలుస్తారు. మేము కాదనడం లేదు మేము అనేది వారితో వారే

జుట్లు ముడి పెట్టుకొని, పంచాయితీలు పెట్టుకొని ఎన్నికలు జరిపించడం లేదు. ప్రతిపక్షాల వారు మీ రాజ్యాన్ని కూలగొడతారని అనడం లేదు.

శ్రీ సిహెచ్. శ్యామలరావు — అది సరయినటువంటి ఆరోపణ కాదు. మరి కాస్త చరిత్ర నేర్పిన గుణపాఠాన్ని గుర్తు పెట్టుకొమని నేను కోరుతున్నాను. మరి ఏదయినా ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు వాయిదా వేయాలనే ఉద్దేశము మాకు లేదు. గోవిందరావుగారు మా పార్టీలో దీనిని గురించి వాయిదా వాయిదా వేస్తున్నామన్నారు. అది కూడా వాస్తవం కాదు. ఎన్నికలు జరిపి తీరాలి అన్నది మా పార్టి అభిప్రాయం. అందుచేత దాని గురించి వెనక్కుపోయే సమస్య లేదు. మరి ప్రతి పక్షాల వారు గతములో మేము చేసినటువంటి హెచ్చరికలను దృష్టిలో పెట్టుకోకుండా మీరు చట్టము చేశారు, ఆ హెచ్చరికలనే మరల ఈ వేళ సవరణల ద్వారా మీరు తీసుకువచ్చారని ఒక ప్రక్క చెపుతూ దీనిని తిరస్కరించాలసి ఓంకార్ గారు చెప్పడం అన్యాయం. ప్రతిపక్షాల వారు గవర్నరు ప్రసంగము మీద విమర్శ చేశారు, బడ్జెటు మీదా విమర్శ చేశారు. చివరకు గతములో వారు చెప్పినటువంటి సూచనలు అమెండుమెంట్సు ద్వారా తీసుకువస్తే వీటిని కూడా తిరస్కరిస్తున్నారు ఆ విమర్శ అనేది ఒక జాడ్యం. వారికి అది ఉగ్గుపాలతో పెట్టిన విద్య తప్ప మరొకటి కాదు. గతములో వారు చేసిన సూచనలను మేము సవరణల ద్వారా తీసుకువస్తే దీనిని వారు హర్షించి, అమోదించి, అభినందించాలి తప్ప ఈ రకంగా వ్యతిరేకించడం విచారకరమని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ వి. రంగారావు (బందరు) :—అధ్యక్షా, శ్యామలరావుగారు ప్రతిపక్షాలను ఏదో కొంచెము హుషారు చేస్తున్నారేమో అనుకుంటున్నాను. శ్యామలరావుగారు చాలా బాగా మాట్లాడతారు, అందులో సందేహము లేదు మరి వారి భాష ముందు నా భాష ఉపయోగపడదు అనుకుంటాను. మేము ఎవరం చెప్పినా కనుచూపు పరిస్థితులలో మిమ్మలను గెలుపిస్తాము ఎలక్షన్సులో అని అనడం లేదు. ఏదయినా పరిపాలకులు ధీమాగా, ధైర్యముగా, నీతిగా నిలబడాలి. మేము చెప్పేది మీరు ఎప్పుడూ కూడా చెప్పినది దక్కించుకోలేదు, ముందుకూడా దక్కించుకోరేమోనని మా అనుమానము. మీరు ఎలెక్షన్సు జరిపిస్తే మీరే గేలుస్తారు, మాకు తెలుసు. మాకు ఇంకొకటి కూడా తెలుసు— మీరు ఎలెక్షన్సు ఏర్పాటు చేస్తే దేశం సుభిక్షంగా ఉండి పనులు జరుగుతాయని అది జరపడానికి మీలో ఇంటరెస్టు ఉందో లేదో-మీలో లోపాలు ఉంటే మీ సంగతి బయట ఉన్న మాకేమి తెలుస్తుంది. ఏదో పంచాయతీ సమితులలో కూర్చునే ప్రెసిడెంట్సుగా ఉన్నారుతప్పితే ఏవరూలేదు పాడులేదు. అయినప్పటికి మీరు జీపులు ఎక్కి తిరుగుతున్నారు అది కూడా తప్పుతుందన్న అనుమానమేమో మాకెట్లా తెలుస్తుంది. ఇవి అన్నీ ఆలోచించకుండా శ్యామలరావుగారు విసిరితే అయిపోతుందా? శ్యామలరావుగారి కంటె వయసులో పెద్దవారము, మాకు చాలా

ఎక్కువ అనుభవం ఉంది. తీర్మానాలను వ్యతిరేకిస్తున్నారు అంటే ఉన్న విషయాన్ని కూలంకషంగా చెప్పి మీ దృష్టికి తీసుకువస్తున్నాము. ఇప్పుడైనా ఎలక్షన్స్ తప్పకుండా జరిపి ఈ దేశములో ప్రజాక్షేమాన్ని కాంక్షిస్తూ తిరిగి పరిపాలన చేయండని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరము) :—నేను మంత్రిగారిని ఈ సవరణలు తెచ్చినందుకు అభినందిస్తున్నాను. ఎందుకంటే రెండు సంవత్సరముల క్రిందటే ఈ మార్పు తీసుకువచ్చినప్పుడు వారు అప్పుడే చెప్పారు-పంచాయతీ అధ్యక్షులు సమితులలో మెంబర్సుగా లేకపోవడం అనేది చాలా అన్యాయం అన్నారు. పంచాయతీ అధ్యక్షులు సమితులలో సభ్యులుగా లేకపోవడం అనేది చాలా అన్యాయం. ఎక్కడైతే సమితికి, పంచాయతీకి లింక్ ఉండాలో అక్కడ లింక్ తీసివేయడం జరిగింది. ఎక్కడైతే జిల్లా పరిషత్తుకు, సమితికి ఎక్కువ సంబంధాలు లేకపోయినా అక్కడ వాళ్లను ఎక్స్—అఫిషియో మెంబర్స్‌గా చేసారు. కాబట్టి ఆ పొరపాటు ఇప్పటికైనా గ్రహించి పంచాయితీ సమితులలో ఎక్స్-అఫిషియో మెంబర్సుగా పంచాయతీ అధ్యక్షులను చేయడం అనేది చాలా సముచితమైన నిర్ణయం. అలా నిర్ణయం చేస్తూ ఈ అమెండ్‌మెంట్‌ను లేకుండా ఒకవేళ పంచాయతీ ఎన్నికలు పెట్టి ఉంటే పంచాయతీలకు, సమితులకు మధ్య ఒక అగాధం ఏర్పడి పంచాయతీలలో ఏమి జరుగుతుందో సమితులలో తెలియకుండా వుండి, అక్కడ జరగవలసిన కార్యక్రమాలు జరగకుండా పోయేవని మనవి చేస్తున్నాను. ఇక రెండవది రిప్రజెంటేషన్ ప్రప్రోర్షన్. అక్కడ ఉన్న సమితి సభ్యులు ఏడుగురు వున్నప్పుడు ఏ విధంగా చేసారన్నది కూడా సముచితమైన నిర్ణయం, ఈ రెండు మార్పులవల్ల పంచాయతీ సమితులకు, పంచాయతీలకు మంచి సంబందం ఏర్పడింది, పంచాయతీలకు, పంచాయతీ సమితులకు మధ్య ఇంకా ఎక్కువ అవినాభావ సంబంధం ఏర్పడి, అవి ఇంగా ఎఫెక్టివ్‌గా పని చేయడానికి అవసరమైన మార్పులు తీసుకురావలసివస్తే వెనుకాడకూడదని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు ఈ సవరణ తీసుకురావడంద్వారా మన రాష్ట్రంలో ఉన్న యావన్మంది మహిళలకు చాలా పెద్ద అన్యాయం చేసారు. సరే, ప్రధాన మంత్రిగారేమో అప్పట్లో ఆ జనాళ్లందరూ ధరలు పెరగడం మూలంగా చాలా ఇబ్బంది పడుతున్నారు, పంచదార దొరకడం లేదు, బంగారం ధర పెరిగిపోయింది ఈ జనతా వాళ్లవల్ల అన్నారు, సరే, ఆవిడ అధికారంలోనికి వచ్చిన తరువాత పంచదార రేటు ఎంత పెరిగిపోయింది. బంగారం ధర ఎంత పెరిగిందనేది మీకు తెలియంది కాదు. ఈ నాడు సవరణ తీసుకురావడం ద్వారా నూటికి సగం మంది ఉండే ఆడవాళ్ళకు రిజర్వేషను తీసివేయడం అంటే అంతకన్న అన్యాయము ఇంకొకటి లేదు. ఇన్నిసార్లు సవరణలు తీసుకురావడం అనేది ఒక ఫ్యాషెల్

ఎక్సర్ సైజు అని నేను భావిస్తున్నాము. లోగడ చెన్నారెడ్డిగారు అధికారంలోకి రాగానే ఇదిగో ఆరు నెలల్లో పెట్టిస్తున్నాం అన్నారు. ఇప్పటికి 3 ఏళ్లు అయి పోయింది. ఇక పంచాయతీరాజ్ మంత్రిగారేమో ఇదిగో ఇంకో నెలలో పెట్టి స్తున్నాంఅన్నారు. ఎంతసేపూ ఈ సూర్నులు తీసుకురావడం తప్పిస్తే ఎన్నికలు జరపాలనే ఆలోచనే కనపడడం లేదు. ఇదాక శ్యామారావుగారు చెప్పారు ఎన్నికల్లో తామే గెలుస్తామని. వారు గెలవవచ్చు. కాని ఒకటి మాత్రం స్పష్టంగా జరిగిపోతుంది. ఇక్కడ మేమేమో 30 మంది శాసనసభ్యులం ఉన్నాం, వారేమో 270 మంది ఉన్నారు, కాని ఈ దామాషాలో సీట్లు మాత్రం పంచాయతీ సమితి ఎన్నికలలో మాత్రం రావు, రావు అని స్పష్టంగా చెప్పగలం. అది మా గొప్పతనమేమీ కాదు. కాని వారి వైఫల్యాలే అందుకు కారణం. విచ్చలవిడిగా పెరిగిపోయిన అవినీతి అసలు ప్రభుత్వం ఉందనే భావాన్ని వారు ప్రజలలో కలుగజేయలేకపోతున్నారు. వారు చేసిన వాగ్దానాలను అమలు చేయలేకపోతున్నారు.

1. 00 p.m. శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) — అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్. శ్రీ వెంకటనాదీశ్వరరావుగారు ఈ రకంగా మాట్లాడుతున్నారు కదా, నాకు ఒక డౌటు ఉంది. తమద్వారా చెప్పేది ఏమిటంటే మేము ఇప్పుడు ఎలక్షన్స్ పెట్టము అని అంటే పెట్టాలని అంటున్నారు. మేము కావాలంటే వద్దంటారు. మేము వద్దంటే కావాలంటారు అదో ప్రిన్సిపుల్ అయిపోయింది. ఇప్పుడు చాలా జిల్లాలలో కరువు పరిస్థితులు ఉన్నాయి కాబట్టి ఎన్నికలు వద్దని మేమంటే వారు దానికి అపోజిట్‌గా చెపుతారు ఇప్పుడు ఎలక్షన్స్ పెడతామని అంటామే అనుకోండి. వారు అప్పుడేమంటారు అంటే చూడండి, ప్రజలు ఈ విధంగా మంచినీళ్లు లేక, కరువుతో బాధపడుతుంటే, వాళ్లు ఈ రకంగా చేస్తుంటే వీళ్లేమో ఓట్లు కావాలంటున్నారు అని చెపుతారు. కాబట్టి వారు కూడా జాగ్రత్తగా ఆలోచించాలి.

శ్రీ వి. వెంకటనాదీశ్వరరావు: — బాపిరాజుగారు చాలా అన్యాయంగా మాట్లాడారు. నేనుగాని, ఇతర ప్రతిపక్షాలవారు గాని ఎలక్షన్స్ జరపండి, తొందరగా జరపండి అన్నాము తప్పిస్తే వద్దన లేదు. ఎందుకంటే ఇప్పటికే రెండుసార్లు ఓటర్ల లిస్టు తయారుచేశారు. నిన్నగాక మొన్న మళ్లీ తయారు చేసారు. దీనికి ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయి? రాష్ట్రం మొత్తం మీద ఈ ఎలక్షన్‌కు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఎన్నికలు పెట్టాలని ఇష్టం లేనప్పుడు why dont you spend that money for some other welfare measure. ఆ డబ్బును ఏదో ఒక మంచిపనికి ఉపయో గించండి. రైతులకు, పేదవారికి మేలు చేయడానికి ఉపయోగించండి, అంతేకాని ఊరికేనే ప్రెస్ వాళ్లను బాగు చేయడం, మాస్టర్లకు అవసరమైన పనుల కల్పించడం

ఎందుకు? అదీ మేము చెప్పేది. ఇక రెండవ విషయం ఏమిటంటే లోకల్ శాసన సభ్యులను సమితి మీటింగ్స్‌లో ప్రిసైడ్ చేయమన్నారు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే అక్కడ డిఫరెన్సియేషన్ తెలియక పోవడం మూలాన సమితులలో బి.డి.ఓలు లంచాలు తీసుకొని మాస్టర్లను ట్రాన్స్‌ఫర్ చేసినా, ఏ ఇతర దౌర్భాగ్యపు పనులు చేసినా దానికి మమ్ములను ఇన్‌డైరెక్టుగా రెస్పాన్సిబులు చేసే ఒక శోచనీయమైన పరిస్థితిలో పెట్టారు. దాని సక్రమమైన పద్ధతిలో సెట్‌రైట్ చేస్తే మంచిది, లేదా మమ్ములను రిలీఫ్ చేస్తే మంచిది. అంతేగాని మమ్ములను మధ్యలో ఇరికించడం అవసరమని మనవిచేస్తూ ఈ సవరణను వ్యతిరేకిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వెంకటేశ్వరరావు :— అధ్యక్షా, ఈ సవరణ తీసుకురావడం చాల సంతోషం. ఎంతో కాలంగా మేము ఆశించిన దానిని జాగ్రత్తగా పరిశీలనచేసి ప్రజాస్వామ్యానికి అనుకూలంగా, అందరికీ వీలుపడేలాగా ఈ పంచాయితీ రాజ్ బిల్లును ప్రవేశపెట్టినందుకు వారిని నేను అభినందిస్తున్నాను ఎన్ని మంచి పనులు చేసినా సపోర్టు చేసే అలవాటుగాని, నిర్మాణ కార్యక్రమాలు చేసే అలవాటుగాని లేదు, కాని విధ్వంసక కార్యక్రమం చేసే అలవాటు ప్రతిపక్షాలవారికి ఎప్పుడూ ఉంది. కాబట్టి ఇటువంటి మంచి పనులను వారు సపోర్టు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యవతి :— అధ్యక్షా, పంచాయితీ ఎన్నికలు వాయిదా వేయడం వల్ల ప్రజల సొమ్ము చాలా దుర్వినియోగం అవుతుందని చెప్పడం అతిశయోక్తి కాదని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు శోభనాద్రీశ్వరరావు గారు చెప్పినట్టుగా ముఖ్యంగా సమితులలో బి.డి.ఓలు ఎం.ఎల్.ఏల మాట వినకుండా, డబ్బును దుర్వినియోగం చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా లంచాలు తింటూ టీచర్లను తమ ఇష్టానుసారంగా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు లేనందున గ్రామాలు పూర్తిగా స్థంభించి పోయాయి. తినేవాడు తింటున్నాడు, బాగుపడేవాడు బాగుపడుతున్నాడు. కాని ప్రజలకు మాత్రం మంచి చేకూర్చడం లేదని మనవిచేస్తున్నాను. ఇదిగో ఎలక్షన్స్ ఇప్పుడు వచ్చేస్తున్నాయి, అప్పుడు వచ్చేస్తున్నాయని చెపుతూ ఓటర్ల వివరాల సేకరణకోసం టీచర్లను గ్రామ గ్రామాలలో తిప్పుతున్నందున వాళ్ళు పాఠాలు సక్రమంగా చెప్పలేని పరిస్థితి ఏర్పడి విద్యార్థుల చదువు కొనసాగడంలేదు. మళ్ళీ ఇప్పుడు ఎన్నికలు వాయిదా వేస్తున్నారంటే అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకూ అన్ని విధాలుగా నష్టం కలుగుతుంది కాబట్టి పంచాయితీ ఎన్నికలను వెంటనే జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :—అధ్యక్షా, మమ్మల్ని తలా రెండు రెండు నిముషాలు మాత్రమే మాట్లాడమనడం చూస్తే తమకు పంచాయతీ వ్యవస్థమీద మోజు ఉన్నట్లుగా కనిపించడం లేదు. అసలు ప్రజాస్వామ్యానికి మూల స్థంభం పంచాయతీ రాజ్యం అని 30 సంవత్సరాలుగా చెపుతున్నారు. గాంధీజీ, నెహ్రూజీలు కూడా అదే చెప్పారు. ఇప్పుడు ఇందిరాగాంధీగారు కూడా చెపుతున్నారు. అయినా అమెండ్ మెంట్ విషయంలో తక్కువ టైమ్ మంచిదే అనుకోండి. తమరు తక్కువ టైమ్ ఇచ్చారు. దీనిలో తమకుగాని, మెంబర్స్‌కు గాని అంత సీరియస్ నెస్ లేదనిపిస్తోంది హౌస్ అటెండెన్స్ చూస్తే.

Mr. Chairman :- That is why I den't have interest myself.

శ్రీ పి జనార్థన్ రెడ్డి :—నేను మనవిచేసేది ఏమిటంటే పంచాయితీరాజ్ వ్యవస్థపై మనకు ఉన్న శ్రద్ధ ఇది చెప్పక చెపుతున్నది మంత్రివర్యులు కొత్తగా వచ్చారు, వారు సరిచేస్తే మంచిదే. నరసింహం కమిటీ రిపోర్టు మొన్న టేబుల్ మీద పెట్టారు. చాలా క్షుణ్ణంగా స్టడీ చేసి ఇచ్చిన రిపోర్టు అది. ఆ రిపోర్టులోని విషయాలను పొందుపరిచి ఒకేసారి సమగ్రమైన బిల్లు పెట్టేబదులు రెండు రోజుల కొకసారి బిల్సు పెట్టడం ఈ కాంగ్రెసు ప్రభుత్వానికి అలవాటైపోయింది. దీనిని నేను ఖండిస్తున్నాను. ఎందువల్లనంటే దీనికి తొందరలేదు. అంజయ్యగారు ఇచ్చిన స్టేట్ మెంట్ ఈ రోజు చూసాను అక్టోబర్, నవంబర్ లలో పెడతాం, లేకపోతే ఒక సంవత్సరానికి పెడితే పెడతాము లేకపోతే లేదు అని ఢిల్లీనుంచి వ్రాసారు. ఎలక్షన్స్ లేనప్పుడు ఈ మంత్రిగారికి తొందర ఏమి వచ్చింది? నర్సింహంగారి కమిటీ దేశమంతటా తిరిగి, చాలా క్షుణ్ణంగా స్టడీ చేసి రిపోర్టు ఇస్తే దానిని వదిలిపెట్టి ఏవో రెండు అమెండ్ మెంట్స్ పెట్టి, రెండు రెండు నిముషాలు మమ్మల్ని మాట్లాడమని అధ్యక్షులవారంటె మేము ఏం మాట్లాడ తాము? జిల్లా పరిషత్ ఎలక్షన్స్. జిల్లా పరిషత్‌లో గ్రామ పంచాయతి సర్‌పంచ్‌లు అంతా వోటర్స్‌గా ఉండాలని మనవి చేస్తున్నాను. స్త్రీలకు రిజర్వేషన్ ఎంత అయితే కేటాయించాలో అంతా కేటాయించాలని మనవి చేస్తున్నాను. 12 సంవత్సరాల నుంచి ఎలక్షన్ జరగలేదు. ఇండిపెండెంట్ ఎలక్షన్ కమిషన్ ఫర్ పంచాయితీరాజ్ ఉన్నప్పుడే న్యాయమైన ఎలక్షన్ జరుగు తుందని మనవి చేస్తున్నాను. శ్యామలరావుగారు బాగా మాట్లాడారు. దానికి సమాధానం యిచ్చే టైమ్ లేదు. శ్యామలరావుగారు కోక శృంగారం మనిషి. బాపమాట్లాడారు గాని దానితో ఏమి వున్నది? ఏమి లేదు. ఈ కాంగ్రెస్‌కు దేశంలో వచ్చినది 40 పర్సంట్. మాకు, జనతాకు వచ్చినది 80. కాంగ్రెస్ యు కు వచ్చినది 20 పర్సంట్. మేము 120 మంది సభ్యులము. బలం ఉంటుందని అందరిని గుంజుకు పోయి, వాపు బలం అనుకుంటే కాదు. దేశమంతా చూస్తే కాంగ్రెస్-ఐ కి 34 పర్సంట్ రాలేదు. ఇందిరమ్మకు యిక్కడ 40 పర్సంట్ మాత్రమే. ఇప్పుడు ఎలక్షన్ పెడితే ఏమి గెలుస్తారు? మాకు తెలుసు. మేము గెలుస్తామని శ్యామలరావుగారి బుకాయింపు. కోక శృంగారం

మాటలు మాట్లాడితే అసలు దేలేదు. ఆంధ్రదేశంలో ఎలక్షన్స్ పెడతామని బెదిరిస్తున్నారు కాంగ్రెస్ వారు. మా అంజయ్యగారిని బలపరిస్తే బలపరచండి. మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌లో జనరల్ ఎలక్షన్స్ పెడతారట. ఏమి పెడతారు? అధ్యక్ష పరిపాలన ఒక దిక్కు, ఎలక్షన్ పెడతామని ఒక దిక్కు. గ్రామ పంచాయితి కోఆపరేటివ్ ఎలక్షన్ లేకుండా చేయడం ఒక దిక్కు. ఇదంతా ప్రజాస్వామ్యాన్ని బొందల పెట్టడానికి శ్యామలరావుగారు గడికట్టినారని నా ఉద్దేశ్యం.

శ్రీ కె. వెంకటరామయ్య :—అధ్యక్షా, పంచాయితిరాజ్ మంత్రిగారు ప్రవేశ పెట్టిన రెండు సవరణల సారాంశాన్ని వదలి వేసి ఉపన్యాసాలు జరుగుతున్నాయి. ఇక్కడ పెట్టిన ఎమెండ్‌మెంట్స్ ఏమిటి? చేసే ఉపన్యాసాలు ఏమిటో నాకు అర్థం కాలేదు. ఇది సమంజసమైన ఎమెండ్‌మెంట్. షెడ్యూల్డ్ ట్రైబ్స్, మిగతా వారికి ఉపయోగకరమైన ఎమెండ్‌మెంట్స్ తీసుకువస్తే దానిని వదలి వేసి ఏదో వేరే ఉపన్యాసం చేస్తే ఉపయోగం లేదు. ఇందులో ప్రొవిజో 3 బి యిందులో అప్పోజ్ చేయడం ఏమిటో నాకు అర్థం కాలేదు. 1-10 p.m.

It is clear in Third Proviso-B. "The following proviso shall be substituted.

Provided also that all the officers and Sarpanches and Gram Panchayats in the scheduled areas and such member officers of Sarpanch in a block comprising of an area other than the scheduled areas as may be fixed by the Commissioner having due regard to the proportion of the population of the S. T., to the population of the district shall be reserved for the members belonged to the Scheduled Tribes. . .

So, it is in the interest of the Scheduled Tribes. Likewise the other clause also says. . .

Mr. Chairman :—No, there is no need for you to read out the clauses.

Sri K. Venkataramaiah :—I have to follow the method and explain the things clearly. . . So, as it is in the interest of the S. Ts., I think one need not object and such things should be passed unanimously.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, ప్రతిసారి ఆర్డినెన్స్ తెచ్చుకుంటూ ఏదో విధంగా పంచాయితి చట్టంలో లోపాలు ఉన్నాయని చెపుతూ వాయిదా వేస్తున్నారు. మెయిన్ యాక్టులోనే ఎన్నో లోపాలు ఉన్నాయని ప్రతిపక్షం వైపు నుంచి చెప్పాము. ఈ లోపాలు తీసివేయాలని ఆ వాడు చెప్పాము.

చెప్పినప్పటికి తన యొక్క సంఖ్యాబలం ఉపయోగించుకొని పాస్ చేసుకుంటూ వస్తున్నారు. ప్రతిసారి యాక్ట్ చేయడం, కోర్టులకు పోవడం, న్యాయ స్థానాలలో స్టే ఆర్డర్స్ యివ్వడం జరుగుతూ వచ్చినాయి. ఆ కారణాల వల్ల ఎన్నికలు జరగడం లేదని చెప్పుకుంటూ వస్తున్నారు. ఈ సారి మరల ఆర్డినెన్స్ తెచ్చారు. అప్పుడు డేట్స్ ప్రకటించారు. 19న నామినేషన్స్ ఉన్నాయి గాని యిప్పుడు ఎమెండ్‌మెంట్స్ తెచ్చారు. దానిని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సారికూడ ఎన్నికలు జరుపుతారని నమ్మకం లేదు. మన ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చారు

" Elections of Gram Panchayats and Zilla Parishads and Municipalities would be held either during June/July or December/October/November and the date will be finalised by the Chief Minister". శ్యామలరావుగారు ఎన్నికలు యిప్పుడు జరిపిస్తాము, సిద్ధంగా ఉన్నామని అన్నారు కాని Congress (I) Legislature Party Unanimously adopted a resolution and members may authorise the Chief Minister'.... ముఖ్యమంత్రిగారు అక్టోబరులో జరుపుతాము అంటున్నారు. వారు అథరైజేషన్ యిచ్చారు. ఎన్నికలు జరిపే పరిస్థితిలో లేరు, ఎమెండ్‌మెంట్స్ తెచ్చి వారికి రిజర్వేషన్స్ యిస్తున్నాము. వీరికి రిజర్వేషన్స్ యిస్తున్నామని ఆశలు చెప్పి ఎన్నికలు వాయిదా వేసేటందుకు ప్లాన్ కాబట్టి యిది సరైనది కాదు. ఎన్నికలు ఖచ్చితంగా ఖచ్చితంగా జరిపిస్తామని మంత్రిగారు ప్రకటించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఆదెయ్య:— అధ్యక్షా, పంచాయితీరాజ్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన సవరణ విషయంలో ప్రతిపక్షాల వారు పదే పదే ఎన్నికలు వాయిదా వేస్తున్నారు అని అనడం జరుగుతున్నది. అయితే ఎన్నికలు ఏవిధంగా జరగాలి, దాని ప్రాతిపదిక ఏమిటి అని నిర్ణయం తీసుకోవడం కోసం సవరణ ప్రవేశపెట్టారు. పెట్టినది సరైనదా కాదా అనేది చర్చనీయాంశంగా చేయాలి తప్ప ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు, మంత్రిగారు ప్రకటన చేశారు అనేది యిప్పుడు అప్రస్తుతం. ఈ పెట్టిన రెండు సవరణలు ఆమోద యోగ్యంగా ఉన్నాయా లేదా? పంచాయితీ ప్రెసిడెంట్‌గాని, పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌గాని జిల్లా పరిషత్‌చైర్మన్‌ను గాని ఎన్నుకోనడం కోసం దీనిలో రూపొందించబడింది. షెడ్యూల్డ్ ఏరియాలోగాని, నాన్ షెడ్యూల్డ్ ఏరియాలోగాని, హరిజనులు, గిరిజనులకు 15 పర్సెంట్, 5 పర్సెంట్ ఆ రేషియో ప్రకారం ఆ రిజర్వేషన్స్ యింప్లిమెంట్ చేయడం కోసం దీనిలో రూపొందించి చేయాలనే ఉద్దేశ్యం మంత్రిగారికి వున్నది. దానిని యింప్లిమెంట్ చేయడం కోసం మనం అంతా సహకారం చేస్తే ఎన్నికలు ఎప్పుడు చేయాలో ప్రభుత్వం నిర్ణయిస్తుంది. మీరె ఎందుకు ఆతృత పడిపోవడం? అన్ని పరిస్థితులు సక్రమంగా ఉన్నపుడు ఎప్రాప్రియేట్ టైములో ఎన్నికలు జరుపుతారు,

ఆ విధంగా సహకారం చేసి ఆ కార్యక్రమాన్నంతా ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. శేషావతారం:— అధ్యక్షా, శ్రీ ఓంకార్ గారు స్టాట్యుటరి రిజల్యూషన్ ద్వారా ఈ బిల్లును వ్యతిరేకించడంతో ఎన్నికల విధానానికి ఆయన ప్రత్యేకంగా వ్యతిరేకం అనే అభిప్రాయం వారు తెచ్చుకొన్నారని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఎన్నికలు జరవాలి అనే ఆదుర్దా అత్యుత చూపించి గౌరవ ఫిబ్రవరి నెలలోనే ఈ ఎన్నికలు నడిపించాలనే మాటగా ముఖ్యమంత్రిగారు ఈ ఆర్డినెన్స్ తీసుకురావడంకోసం త్వరపడవలసిన అవసరం వచ్చినదని మీ ద్వారా మనవి చేస్తున్నాను

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఫిబ్రవరిలో జరపడానికి ఓంకార్ వచ్చి ఆపినాడా?

శ్రీ పి శేషావతారం:— మా యొక్క ఆదుర్దాను వారు గుర్తించి అభినందించవలసింది పోయి దానిని వ్యతిరేకించడం అనేది చాల విచారకరమైనది. ఆ ఆర్డినెన్స్ లేకపోయినట్లయితే ఆ ఎన్నికలు జరపడంలో ఇబ్బందులు పడి ఉండేవారం. కేంద్రప్రభుత్వంనుంచి 1981 సెన్సస్‌కు కావలసినటువంటి ఎన్యూమరేషన్ జరగవలసిన అవసరం ఉండడం చేత ఎన్నికల యంత్రాంగం అంతా మరో విధంగా డైవర్ట్ అవుతోందనే కారణం చేత వారి ఆదేశానుసార ఎన్నికలు ఫిబ్రవరిలో జరపడ అనేది వాయిదా వేయడం జరిగింది, మేము ఆదుర్దా కొద్దీ తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌లో మా చిత్తశుద్ధిని, త్వరితంగా జరపాలనే కోరికను వారు గుర్తించకపోవడం చాలా విచారకరమని మనవి చేస్తున్నాను.

నరసింహంగారి కమిటి రిపోర్టు వచ్చినది, ఈ సందర్భంలో సమగ్రంగా ఆలోచన చేసి సమగ్రమైన బిల్లును తీసుకువస్తే బాగా ఉంటుందనే జనార్ధనరెడ్డిగారి కోరికతో ఏకీభవిస్తున్నాను ఇది మరల ఎన్నికలను వాయిదా వేయడానికి ఉపయోగపడుతుందనే భయం తప్ప కోరికను ప్రస్తుతం మన్నించలేక పోతున్నందుకు విచారిస్తున్నాను. కోటనాదీశ్వరరావుగారు ఈ ఎన్నికలలో ఆడవారి స్థానాన్ని యిప్పించలేదని, ఓంకార్ గారు గోవిందరావుగారు స్త్రీలకు ప్రాతినిధ్యమును తగ్గించామని చెపుతున్నారు. కాని యిది న్యాయంకాదు. గ్రామ పంచాయితిలో ఏడుగురు సభ్యులు లోపుగా, అయిదుగురు సభ్యులుగా ఉండేటటువంటి వాటిలో హైకోర్టుగాని, సుప్రీంకోర్టుగాని యిచ్చిన అనేక తీర్పులు 50 పర్సెంట్ మించి సగానికి మించి రిజర్వేషన్స్ ఉండకూడదనే న్యాయశాస్త్రపరమైన నిర్ణయాలు ఉన్నాయనే సంగతి గౌరవసభ్యులందరకు తెలుసు. ఈ ఐదు లోను తిరిగి సగం రిజర్వేషన్ కుపోతే, రాజ్యాంగరీత్యా మనకు సంక్రమించిన రిజర్వేషన్—యస్. సి., యస్. టి లకు మిగిలేదేమీ ఉండదు. అందుకొనే, ఆ సందర్భంలో అక్కడ స్త్రీలకు ప్రాతినిధ్యం తప్పనిసరిగా రెండు—నాట్ లెస్ దాన్ టు అని—వచ్చింది కాబట్టి ఆ విధంగా ఇవ్వవలసి వచ్చిందిగాని, దానికి మరొక కారణం కాదని మనవి చేస్తున్నాను. ఐతే, అక్కడ పురుషులే నిలబడాలనేమీ లేదు. అది పురుషుల స్థానం అని ప్రత్యేకంగా చెప్పలేదు. అక్కడ స్త్రీలు

పోటీ చేస్తే నిరోధించే వారెవరూ లేరు. నూటికి 50 పర్సెంటు ఓటర్సుగా కూడా వారే ఉన్నారు కాబట్టి, వారికి విజయం సంక్రమించే అవకాశంకూడా వుంది. ఇది పురుషుల స్థానం, ఇది స్త్రీల స్థానం అని మనమేమీ పెట్టలేదని గౌరవసభ్యులకు తెలుసు. కాబట్టి, దీనిని ఒక పెద్ద ఆక్షేపణగా ఎవరూ పరిగణించనక్కరలేదు. ఓంకార్ గారు షెడ్యూల్డు ట్రైబ్స్‌పై అభిమానంతో దీనిని ఆహ్వానించడంపోయి, దీనిని తిరస్కరించడం మాత్రం చాలా విచారించవలసిన విషయం క్రిందటి చట్టంలో యస్. టి. లకు షెడ్యూల్డు ఏరియాస్‌లో మాత్రం రిజర్వేషన్ సంక్రమించి వుంది. ఇప్పుడు నాన్–షెడ్యూల్డు ఏరియాలోకూడా రిజర్వేషన్ సంక్రమించే అవకాశాన్ని, యీ అమెండుమెంటు ద్వారా ఇప్పుడు మనం కలుగజేశాము కాబట్టి దీనిని ఆంధ్రదేశంలో వుండే యావత్ యస్.టి.లు ఆహ్వానిస్తుంటే వీరు దీనిని నిరోధించడం వేరే అభిప్రాయానికి దారితీస్తుంది కాబట్టి, వారి ఉద్దేశం ఏమి ఉన్నప్పటికి, యీ స్టాట్యుటరీ రిజల్యూషన్‌ద్వారా వారు ఎన్నికలకు వ్యతిరేకం, యస్ టి. లకు యీ ప్రత్యేకమైన రిజర్వేషన్ తీసుకురావడానికి వ్యతిరేకం అని ఎన్నో భావాలు రావడం, ఎంతో అప్రతిష్ఠను మొయ్యవలసివస్తుంది కాబట్టి దీనిని ఉపసంహరించుకుని యీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా మీ ద్వారా నేను మనవిజేస్తున్నాను.

మరొక విషయం. అసలు యీ బిల్లు తీసుకురావడం ఎలక్షన్సు పెట్టడం కోరకే, ఎలక్షన్సు పెట్టాలంటే యీ బిల్లు తీసుకురావాలి కాబట్టి, ఎలక్షన్సు కావాలి అన్నవారంతా కూడా, ఏకగ్రీవంగా యీ బిల్లును ఆమోదించవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు —అధ్యక్షా, జనాభాలో 50 పర్సెంట్ స్త్రీలు వున్నారనే విషయం నిజమే ఐతే, అధికారపక్షంనుంచి చూసినా, ప్రతిపక్షం నుంచి చూసినా మన సభలో–294 మందిలో పట్టుమని పదిహేనుమంది కూడా ఆడవారు లేరు, కనీసం పంచాయితీలలోనైనా వారికి రిజర్వేషన్ కల్పించడం ద్వారా యీ ప్రజాస్వామిక వ్యవస్థలో వారుకూడ పార్టిసిపేట్ చెయ్యడానికి అవకాశం కల్పించాలని మేము అడుగుతున్నాము. దానిని మంత్రిగారు ఇంకొక విధంగా అర్థం చేసుకుంటున్నారని నా అభిప్రాయం.

శ్రీ ఎం ఓంకార్ :— అధ్యక్షా, మంత్రిగారు నా మీద ఏ ఆరోపణలు చేసినా ఫర్వాలేదు. ఒక విషయానికి మాత్రం సూటిగా సమాధానం చెప్పమని అడుగుతున్నాను. నా స్టాట్యుటరీ రిజల్యూషన్ ఆర్డినెన్సుకు వ్యతిరేకం. ఆర్డినెన్సులో వారిప్పుడు చెప్పేదిలేదు. ఇప్పుడు నాన్‌షెడ్యూల్డు ఏరియాస్‌లో వీరికి రిజర్వేషన్ అనేది సవరణ రూపంలో తీసుకొచ్చారు అప్పుడు ఆర్డినెన్సులో అది ఎందుకులేదు ఎందుకిట్లా ఆత్మవంచన చేసుకుంటున్నారు ?

20 p.m. రెండవది-ఎలక్షన్సు జరపడం అనే పాయింట్‌కు వచ్చినప్పుడు-అసలు, మీరు ఒక నిర్దుష్టమైన విధానాన్ని అనుసరిస్తున్నారా ? నేను స్పష్టంగా ఆరోపణ చేశాను మిమ్మల్ని ఓడిస్తామనిగాని, మీ అధికారం లాక్కుంటామనే ఆశతో క్లెయిమ్

చెయ్యడంలేదు మేము. మీ అంతర్గత కలహాలవల్ల, మీరు జుట్లు జుట్లు పట్టుకుంటూ, మీ గ్రూపు తగాదాలోపడి తంటాలుపడుతూ వాయిదావేస్తూ వస్తున్నారు. తద్వారా మీ అంతర్గత కలహాలతో ప్రజాస్వామ్య వ్యవస్థను, మీ అంతరంగిక కలహాలతో గ్రామ వ్యవస్థను, చివరకు పంచాయితీరాజ్ వ్యవస్థనుకూడా నాశనం చేస్తున్నారు కాబట్టి నేను నా స్టాట్యుటరీ రిజల్యూషన్ ఉపసంహరించుకోవడం లేదు. దీనిని ఆమోదించమని, గెలిపించమని కోరతున్నాను.

Chairman :—The question is :

This House disapproves the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 1 of 1981) promulgated by the Governor, on 16th January, 1981.

The motion was negatived,

Chairman :—The question is

That the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Pariahads Acts (Amendment) Bill, 1981 be taken into consideration.

The motion was adopted.

Clause 2

Sri P. Seshavatharam :—I move :

"For sub-clause (2) of clause 2 substitute the following:—
'(2) in section 12, in sub-section (1),——

(a) In the first proviso, after the words 'member of Panchayat Samithi', the brackets and words '(other than as Sarpanch)' shall be inserted;

(b) for the third proviso, the following proviso shall be substituted, namely:—

'Provided also that all the officers of Sarpanch of the gram panchayats in the Scheduled Areas, and such number of offices of Sarpanch in a Block, comprising an area other than the Scheduled Areas, as may be fixed by the Commissioner, having due regard to the proportion of the population of the Scheduled Tribes to the total population of the districts shall be reserved for the members belonging to the scheduled tribes in the manner prescribed; so however, that the gram panchayats in respect of which the office of Sarpanch is so reserved in areas other than the Scheduled Areas, shall, as far as practicable, be the gram panchayat where the proportion of the population of the scheduled tribes to the total population of the village is the largest."

Mr. Chairman :—Amendment moved.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, మంత్రిగారు తెచ్చిన కొత్త సవరణ ఎన్నికలు వాయిదా వెయ్యడానికి, హైకోర్టుకు మళ్ళీ పెటిషన్ వెయ్యడానికే దారి తీస్తుంది తప్ప వారి సదుద్దేశం ఇందులో ప్రతిబింబించడం లేదని మనవి చేస్తున్నాను. మీరు సదుద్దేశంతో చెయ్యవచ్చునుగాని, మీ ఫార్ములాలవల్ల, డిస్క్రిమినేషన్ పాయింట్‌పై ఎవరయినా హైకోర్టుకు పోయే అవకాశం కల్పిస్తున్నారు. సెక్షన్—12 (బి) లో

"Provided also that all the offices of Sarpanch of the gram panchayats in the Scheduled Areas, and such number of offices of Sarpanch in a Block, comprising an area other than the Scheduled Areas, as may be fixed by the Commissioner, having due regard to the proporation of the population of the Scheduled Tribes to the total population of the districts shall be reserved for scheduled tribes.. అని వుంది, మేము అర్థం చేసుకున్నంతవరకు—షెడ్యూల్డు ఏరియాస్ మినహాయించి మిగిలిన దగ్గర—అంటే నాన్-షెడ్యూల్డు ఏరియాస్‌లో ఎన్ని సీట్లు నిర్ణయించాలనేది యీ కమీషనర్‌కు అధికారం ఇవ్వడం జరిగింది. ఈ కమిషనర్ మొత్తం జిల్లాలో షెడ్యూల్డు ట్రైబ్స్ జనాభా ఎంతవుందో చూసి, టోటల్ పాపులేషన్‌లో, లేక బ్లాకులో మొత్తం జనాభా చూసి. ఏ ప్రపోర్షన్‌లో ట్రైబ్స్ వుంటారో దాని ప్రకారం బ్లాక్సు నిర్ణయించాలి, ఆ బ్లాక్సులో సీట్సు పంచాయితీ సర్‌పంచెస్—నిర్ణయించాలి అన్నారు. ఇదివరకు వున్న యాక్టు ప్రకారం—నాకు గుర్తు వున్నంతవరకు—షెడ్యూల్డు ఏరియాస్‌లో ట్రైబల్ పీపులే సర్‌పంచెస్‌గా ఉండాలి, అక్కడ వుండే పర్సెంటేజ్‌నుబట్టి. దానిని ఎక్స్‌క్లూడ్ చేసిన తరువాత—నాన్-షెడ్యూల్డు ఏరియాస్‌లో, మొత్తం జిల్లాలో వున్న షెడ్యూల్డు జనాభా ఎంతో దృష్టిలో పెట్టుకుని, దాని ప్రకారం వారికి ఎన్ని సీట్లు రావాలో దృష్టిలో పెట్టుకుని, నాన్-షెడ్యూల్డు ఏరియాస్‌లో సీట్లు నిర్ణయించాలని ఉన్నది. ఆ సూత్రం ప్రకారం—షెడ్యూల్డు ట్రైబ్స్ జనాభాబట్టి గాక, జిల్లాలో మొత్తం జనాభా తీసుకోబడింది, షెడ్యూల్డు ట్రైబ్స్‌తో కూడా కలిపి. నేను ఒక లీగల్ పాయింట్ రైజ్ చేస్తున్నాను. మీరు అనుకునే సదుద్దేశం నెరవేరాలంటే నాది ఒక సూచన. నాన్-షెడ్యూల్డ్ ఏరియాల్లో షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు ఇప్పుడు మీరు రిజర్వ్ చేస్తున్నారు, అటువంటప్పుడు నాన్-షెడ్యూల్డ్ ఏరియాలలో ఉన్న మొత్తం జనాభాకు ఉన్న దామాషాను బట్టి మీరు రిజర్వ్ చేస్తే స్పష్టంగా ఉంటుంది, అర్థం ఉంటుంది. షెడ్యూల్డ్ ఏరియాల్లో ఎట్లాగు ట్రైబ్స్ వారే ఉంటారు. కనుక నాన్-షెడ్యూల్డ్ ఏరియాల్లో ఈ రకంగా చేస్తే బాగుంటుంది. అట్లా కాకుండా షెడ్యూల్డ్ ఏరియాల్లో షెడ్యూల్డ్ ట్రైబ్స్ వారు ఎట్లాగు ఉండగా, నాన్-షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ మొత్తం జనాభాకు మొత్తం షెడ్యూల్డ్ జనాభా ఉండే దామాషాను బట్టి చేస్తే అది డిస్క్రిమినేషన్ క్రిందకు వస్తుంది, నాన్-షెడ్యూల్డ్ ఏరియాల్లో ఉండే వారెవరైనా కోర్టుకు పోవచ్చును. కోర్టుకు వెళ్ళిన తరువాత తొందరగా

జడ్జిమెంటు రాదు. అక్టోబరులో జరుపుకోవాలి అనుకున్న ఎన్నికలు కావు. మీరు స్పష్టంగా వ్రాయకపోతే మీ ఉద్దేశాలు నెరవేరవని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శేషావతారం :—వారు చెప్పిన ఉద్దేశం, నేను అనుకున్న ఉద్దేశం ఒకటే. టోటల్ పాపులేషన్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్ లో షెడ్యూల్డ్ ట్రైబ్స్ జనాభా ఎంత దామాషా ఉంటే అంత నాన్-షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వు చేస్తారు. 1-30 p.m. ఇదివరలో స్టేటు మొత్తాన్ని యూనిటుగా తీసుకుంటే ఇప్పుడు జిల్లాను యూనిటుగా తీసుకుంటాము. షెడ్యూల్డ్ ఏరియాల్లో యథాతథంగా ట్రైబ్స్‌కు వస్తుంది. నాన్-షెడ్యూల్డ్ ఏరియాల్లో కూడా టోటల్ పాపులేషన్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్‌లో షెడ్యూల్డ్ ట్రైబ్స్ జనాభా దామాషాను బట్టి రిజర్వేషను వస్తుంది. ఇందులో వారి అపోహకు కారణం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—నేను చెప్పింది వేరు, వారు అనుకున్నది వేరు వారు నేను చెప్పింది పొరపాటుగా అర్థం చేసుకున్నారు. మొత్తం జిల్లాలో తీసుకుంటే 5 శాతం అన్నారు. ఒప్పుకుంటాను. ఖమ్మం, వరంగల్లు జిల్లాలు తీసుకోండి. ఖమ్మం జిల్లాలో షెడ్యూల్డు ఏరియాలు ఎక్కువగా ఉన్నాయి. ట్రైబ్స్ జనాభా ఎక్కువగా ఉంది. షెడ్యూల్డు ఏరియాల్లో సర్పంచులు ఎట్లాగు ట్రైబ్స్ వారే ఉంటారు. టోటల్ పాపులేషన్‌లో షెడ్యూల్డు ట్రైబ్స్ దామాషా తీసుకుని నాన్-షెడ్యూల్డు ఏరియాల్లో రిజర్వు చేస్తే వారికి 5 శాతం మించి వస్తుంది, 10-20 శాతం రావచ్చును. జిల్లాలో 5 శాతమే రిజర్వు చేయాలి. అంతకంటే ఎక్కువ రావాలంటే షెడ్యూల్డు ఏరియాలను సపరేట్‌గా డీల్ చేయండి. నాన్-షెడ్యూల్డు ఏరియాల్లో కూడా ట్రైబ్స్ ఉంటారు. ఆ ఏరియాల్లో ఉండే జనాభాలో ట్రైబ్స్ ఎంత శాతం ఉన్నారో ఆ శాతం మేరకు రిజర్వు చేస్తామంటే క్లియర్‌గా ఉంటుంది. అప్పుడు డిస్క్రిమినేషను కాదు. లేకపోతే హైకోర్టులో డిస్క్రిమినేషన్ క్రింద క్వశ్చన్ చేయడానికి వీలుంటుంది.

శ్రీ పి. శేషావతారం :—వారు చెప్పిన ప్రకారం అయితే తగ్గుతుంది, నేను చెప్పిన ప్రకారం హెచ్చు వస్తుంది.

శ్రీ పి. సుందరయ్య :—తక్కువ వద్దు, హెచ్చు వద్దు. సమానం చేయండి.

శ్రీ పి. శేషావతారం :—నేను సమానం చేయదలచుకోలేదు. హెచ్చు చేయదలచాను.

శ్రీ పి. సుందరయ్య :—అది కోర్టు ఒప్పుకోదు.

శ్రీ పి. శేషావతారం :—ఇదివరకు ఉన్న పద్ధతి ప్రకారం రాష్ట్రం మొత్తం మీద షెడ్యూల్డు ఏరియాలుగా ప్రకటించినవి 5 శాతం జనాభాను బట్టి చూస్తే 17 పంచాయతీ సమితులు మాత్రమే వారికి రావాలి. ఇప్పుడు మార్పులు ప్రకారం షెడ్యూల్డు ఏరియాల్లో 20 పంచాయతీ సమితులు వస్తాయి. ఈ సవరణ ప్రాతిపదికగా 29 పంచాయతీ సమితులు వారికి వస్తాయి. మరొక 9 పంచాయతీ

సమితులు వారికి దఖలుపడే అవకాశం ఉంది. వారు చెప్పినట్లు చేస్తే వారికి 20 పంచాయతీ సమితులే వస్తాయి. నా సవరణ పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—మంత్రిగారు అంగీకరిస్తే వారి సవరణకు నాది ఒక ఓరల్ సవరణ.

శ్రీ పి. శేషావతారం :—నా ప్రొవిషన్ స్పిరిట్‌ను కోరి చేసేదైతే ఫరవా లేదు.

శ్రీ పి. సుందరయ్య :—ఉన్న జనాభాకు రెండు రెట్లు రిజర్వేషన్ ఇస్తామంటే అది డిస్క్రిమినేషను అవుతుంది. ఇల్లీగల్ అవుతుంది. ఎక్కువ ఇవ్వాలి అనుకుంటే ప్రపోర్షనేట్ టు ది టోటల్ పాపులేషన్ అగకుండా ప్రపోర్షన్ ఎంత ఉన్నప్పటికి ఇస్తామనండి—వాటెవ్వర్ మే బి ది పర్సంటేజి అనండి.

Sir, I move that:

"Add 'Non-scheduled areas of the' in between the words 'Scheduled Tribes to the total population of the' and 'districts shall be' in the official amendment to Clause 2 moved by the Minister."

Mr. Chairman:—Amendment moved.

Sri P. Sundaraiah :—In the non-scheduled areas of the district అంటే షెడ్యూల్ ఏరియాలో వారు ఎట్లాగూ యిస్తున్నారు. నాన్ షెడ్యూల్ ఏరియాలో ట్రైబల్ పీపుల్ ఎంతమంది వుంటే అక్కడున్న మొత్తము పాప్యులేషన్‌ని బట్టి వస్తుందంటే లీగల్ గార్డ్ వుండదు. అందువల్ల నాన్ షెడ్యూల్ ఏరియాలో వున్న మొత్తము పాప్యులేషనులో యస్. టి. పాప్యులేషన్ ప్రొపోర్షన్‌ని బట్టి రిజర్వ్ చేయాలని చెబుతున్నాను. జిల్లా అంతా తీసుకొని యివ్వాలంటే మంత్రిగారు చెప్పిన దాని ప్రకారం తగ్గుతుంది.

శ్రీ పి. శేషావతారం :—తక్కువ యివ్వకూడదు అని కాని ఎక్కువ ఇవ్వకూడదని లేదు.

శ్రీ పి. సుందరయ్య :— 20 సీట్లు యివ్వండి, 50 సీట్లు యివ్వండి. కాని నా సవరణ యిది, "having due regard to the proportion of the population of the Scheduled tribes to the total population of the non-scheduled areas of the districts shall be reserved for the members belonging to the scheduled tribes in the manner prescribed;" ఆ మేరకు అదనముగా వారికి రిజర్వ్ చేయాలనేది నా సవరణ.

శ్రీ కె. గోవిందరావు :— ప్రభుత్వం చేస్తున్న దాని ప్రకారం గిరిజనులకు ఎక్కువ స్థానాలు కల్పించబడుతున్నాయి కదా అని మంత్రిగారు అంటున్నారు. ఆ ప్రిన్సిపుల్‌కి అభ్యంతరం లేదు, లీగల్‌గా వచ్చేసరికి నాన్ షెడ్యూల్ ట్రైబ్ ఏరియాలో వారు చేసే దానివల్ల కోర్టులో క్వశ్చన్ చేయవచ్చు. It is liable to be questioned in a

court of law and, therefore, there will be more postponement for a longer period which is not good. అందుచేత ఈ అమెండుమెంటును అంగీకరించాలి.

శ్రీ పి. శేషావతారం :—లేదు. అదర దేన్ షెడ్యూల్ ఏరియా అంటే నాన్ షెడ్యూల్ ఏరియా క్రింద వస్తుంది. షెడ్యూల్ ట్రైబ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా రావడానికి వర్తిస్తుంది. నిషేధం లేదు. అనుకొన్నది వస్తుంది. వారు భయపడవలసిన అవసరం లేదు.

Mr. Chairman:—The question is that: 1-40 p.m.

"Add 'Non-scheduled areas of the 'in between the words 'Scheduled Tribes to the total population of the' and 'districts shall be in the official amendment to clause 2 moved by the Minister."

Sri P. Sundaraiah pressed for division and the House devided thus :

Ayes .. 10
Noes .. 36
Neutrals .. Nil

The amendment was lost.

Mr. Chairman :—The question is that for sub-clause (2) of Clause 2 substitute the following :

"(2) in section 12 in sub-section (2),—

(a) In the first proviso, after the words 'member of Panchayat Samithi', the brackets and wards '(other than as Sarpanch)' shall be inserted;

(b) for the third proviso, the following proviso shall be substituted, namely;—

Provided also that all the offices ot Sarpanch of the gram panchayats in the Scheduled Areas, and such number of offices of Sarpanch in a Block, comprising an area other than the Scheduled Areas, as may be fixed by the Commissioner, having due regard to the proportion of the popnlation of the Scheduled Tribes to the total population of the districts shall be reserved for the members belonging to the scheduled tribes in the manner prescribed; so however, that the gram panchayats in respect of which the office of Sarpanch is so reserved in areas other than the Scheduled Areas, shall, as far as practicable, be the gram panchayat where the proportion of the population of the Scheduled Tribes to the total population of the village is the largest."

The motion was adopted.

Sri P. Sundarayya :—Sir, I move for sub-clause (1) (3) (b) of clause 2, substitute the following:

"(b) Not withstanding anything in sub-section (1), it shall be obligatory to reserve seat or seats for women in respect of a gram panchayat, if necessary it shall be made obligatory to have at least one seat for women elected from the seats reserved for Scheduled Castes, Scheduled Tribes where the number of reservation for Scheduled Castes Scheduled Tribes only exceeds one half of the total strength of the Gram Panchayat as determined under section (7)."

Mr. Chairman :—Amendment moved.

శ్రీ పి. సుందరయ్య,—నా సవరణను మూవ్ చేస్తున్నాను. మంత్రిగారు న్యాయంగా అంగీకరించాలి, కాని వారి పార్టీ మెజారిటీ చూసుకొని అంగీకరించక పోవచ్చు ఐదుగురు వున్న పంచాయతీలో సగానికన్న ఎక్కువ రెండున్నర చేయలేము కాబట్టి 3 అయినా చేయాలి. 2 అయినా చేయాలి. 3 అయితే 50 పెర్సెంట్ దాటుతుంది. అందువల్ల సగము అంటే 2 అవుతుంది. యస్. సి., యస్. టి లకు చెరి ఒకటి యివ్వాలన్నపుడు అవి తగ్గించాలనడం లేదు. ఎస్. సి. ఎస్ టి అని పెట్టి 2 కన్న రిజర్వేషన్ ఎక్కువ చేయకుండా వుండాలంటే ఎస్.సి, ఎస్.టి. లకు రిజర్వ్ చేస్తున్న దానిలో one of them shall be Sheduled Caste or Sheduled Tribe woman' అని పెడితే వుమన్ రిప్రజెంటేషన్ తీసి వేయవలసిన అవసరం వుండదు ఎస్.సి; ఎస్ టి. లను మినహాయించవలసిన అవసరం వుండదు ఎవరికీ ఏమీ ప్రమాదం వుండదు. స్త్రీలు జనాభాలో సగము వున్నప్పటికి సగము అడగడం లేదు. 'One of the Scheduled Caste or Scheduled Tribe shall be woman' అని చెబితే ఏమీ ఇబ్బంది వుండదు. ఎస్, సి. వారు కోప పడతారు, మగవారిని వదిలిపెట్టి ఆడవారిని ఎందుకు పెట్టారు అని అంటే దానిని వారు తట్టుకోవాలి.

శ్రీ ఎం. ఆదెయ్య:— 5 మంది వున్న గ్రామ పంచాయతీలో ఎస్. సి; ఎస్. టి. లకు రెండు సీట్లు పోతాయి. అందులో ఏదో ఒక సీటు లేడీ ప్రిఫరబుల్ అని సుందరయ్యగారు చెబుతున్నారు. కాని ఈ రెండూ కాకుండా యింకా 3 సీట్లు వున్నాయి. ఆ మూడింటిలో ఒకటి లేడీ అని పెడితే సరిపోతుంది.

శ్రీ పి. సుందరయ్య :—సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్ సగం కంటె ఎక్కువ వుండకూడదు. ఎస్.సి; ఎస్.టి. కాకుండా మిగిలిన మూడు సీట్లలో వుమన్‌కి ఒక సీటు రిజర్వేషన్ అంటే మొత్తము 3 అవుతాయి. సగము జనాభా వున్నా ఇక్కడ స్త్రీలు లేకుండా చేస్తున్నారు. Whether for Scheduled Caste or Scheduled Tribe or women, you cannot reserve seats in any name more than 50%. లీగల్ గా చెల్లుతుందా లేదా అంటే 50 పెర్సెంటు కన్న రిజర్వేషన్ వుండకూడదని సుప్రీం కోర్టు చెప్పింది.

శ్రీ ఎం. ఆదెయ్య:—3 సీట్లు రిజర్వు చేయాలనడంలేదు. జనరల్ సీట్స్ 3 నుంచి ఒక లేడీ పెట్టుకోండాని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. శేషావతారం:—దీనిలో "Not withstanding anything in sub-section(1), it shall not be obligatory to reserve seat or seats.." అని వున్నది. అంటే పెట్టుకుంటే వద్దు అని నిషేధం లేదు. స్త్రీలను తీసేశామనే మాట లేదు. వారికి రిజర్వేషన్ తగ్గించటానికి చేశామని కాదు. అన్ని సీట్స్‌కు స్త్రీలు నిలబడ్డా నిషేధించే విషయం ఏమీ లేదు. అవన్నీ పురుషులకు కేటాయించిన సీట్స్ అని అనలేదు. స్త్రీలు కూడా నిలబడవచ్చు. కాన్‌స్టిట్యూషన్ ఇచ్చిన రైట్స్ మాత్రం పాటించి తీరాలి. మిగిలిన వాటిలో స్త్రీలకు నిషేధం ఏమీ లేదు. 1-50 p.m.

శ్రీ పి. సుందరయ్య:—స్త్రీలకు రిజర్వేషన్ ఇచ్చితే మరొకరు నిలబడటానికి వీలులేదు. జనరల్ సీట్స్‌లో అందరూ చేయవచ్చు....

శ్రీ పి. శేషావతారం:—కోర్టులో ఛాలెంజ్ చేయబడకుండా చూడాలి.

శ్రీ పి. సుందరయ్య:—50 పర్సెంట్ దాటితే కోర్టులో ఛాలెంజి చేయబడుతుంది. స్త్రీలు కాని, హరిజనులు గాని ఎవరైనా జనరల్ సీటుకు పోటీ చేయవచ్చు, కాని గ్యారెంటి చేయాలంటే రిజర్వుసీటులోనే గ్యారెంటి చేయాలి. అది జనరల్ సీటులో సాధ్యం కాదు. మంత్రిగారు ఆబ్లిగేటరి కాదన్నారు. అంటే స్త్రీలకు ఇస్తే ఇవ్వచ్చు, లేకపోతే లేదు. అప్పుడు మీరిచ్చే గ్యారెంటి పోతుంది.

శ్రీ పి. శేషావతారం:— 7 మందిలోపు సభ్యులు గల పంచాయితీలకు మాత్రమే ఇది వర్తిస్తుంది. 11, 9, 13, 15 వున్న పంచాయితీలకు ఇది వర్తించదని సభ్యులకు గుర్తుచేస్తున్నాను. మోర్ దాన్ ఆఫ్ వుండాలి కనుక ఇవి విధిగా చేయవలసివచ్చింది.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:— స్త్రీల విషయంలో సుందరయ్యగారు చెప్పిన విషయాన్ని పరిశీలించాలి. స్త్రీలకు ఎవరో భిక్షం ఇస్తే తీసుకునే పరిస్థితియే కన్పిస్తున్నది. కనీసం అలా లేడీస్ అనే పంచాయితీలు ఏర్పాటు చేసారా? అందరూ స్త్రీలు సభ్యురాండ్రుగా వుండే పంచాయితీలను, సమితులను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. హెచ్. శ్యామలరావు.— పురుషులు, స్త్రీలు కాని నపుంసకులు వున్నారు. వారికి కూడా రిజర్వేషన్ సౌకర్యం కలుగచేస్తారా?

శ్రీ పి. సుందరయ్య:— నపుంసకుడుకు సరైన నిర్వచనం శ్యామలరావు ఇస్తే ఫరవాలేదు.

Chairman:—Now the question is that for Sub-clause (1) (3) (b) of clause 2 substitute the following:

"(b) Not withstanding anything in sub-section (1), it shall be obligatory to reserve seat or seats for women in respect of a gram panchayat, if necessary it shall be made obligatory to have atleast one

seat for women elected from the seats reserved for Scheduled Castes, Scheduled Tribes where the number of reservation for Scheduled Castes and Scheduled Tribes only exceeds one half of the total strength of the Gram Panchayat as determined under Section (7)."

Sri P. Sundaraiah pressed for division and the House then divided.

| | |
|---|---|
| Ayes | 10 |
| Noes | 42 |
| Neutrals | Nil |

The motion was negatived and the amendment was lost.

Clause 2 amendment 2

Sri Ch. Vittal Reddy:—Sir I move that add the following at the end of clause 2:

"The reservations being given to the Girijans in respect of the posts of Sarpanchas and Presidents of the Samithis may be extended to those posts in the non-scheduled areas also."

Chairman:—Amendment moved.

శ్రీ పి. శేషావతారం — దీనిపై అఫిషియల్ ఎమెండ్ మెంట్ వుంది కనుక సభ్యులు విత్ డ్రా చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:- షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనులకు వారి జనాభా ఎక్కువగా వుంటుంది కనుక వారికి షేర్ ఇచ్చే అవసరంలేదు. నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో మాత్రం రిజర్వేషన్ వుండటం అవసరం, గవర్నమెంటు ఎమెండ్ మెంట్ వున్నది చదవండి. నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో 5 పర్సెంటు గిరిజనులు వుంటే సమితి అధ్యక్షుడుఅయ్యే అవకాశం వుండాలి.

శ్రీ పి. శేషావతారం:-సభ్యులు అపోహలో పడి మాట్లాడుతున్నారు. వారి అభిప్రాయం అఫిషియల్ ఎమెండ్ మెంట్ లో క్యారీ అవుట్ చేయబడింది. కనుక వారు దానిని విత్ డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను

శ్రీ కె. గోవిందరావు:-వుయ్ ఆర్ నాట్ ప్రెస్సింగ్ ఇట్ సర్.

Clause 2 amendment No. 3

Chairman:—The question is that leave be granted to withdraw the following amendment:

"Add the following at the end of clause 2:

'The reservations being given to the Girijans in respect of the posts of Sarpanchas and Presidents of the Samithis may be extended to these posts in the non-scheduled areas also."

The leave was granted and the amendment was withdrawn.

1.00 p.m. Sri Ch. Vittal Reddy:— Sir, I move that the following may be added at the end of clause 2:

"Reservations shall be made for women for the posts of Sarpanchas, Presidents of Samithis and Chairmen Zilla Parishads

during the elections that would be held in village panchayats, Samithis and Zilla Parishads."

Chairman :— Amendment moved.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనటువంటిది. సంఘములో సగం కంటే ఎక్కువ మంది ఆడవారు వున్నారు. వారికి యిందులో రిజర్వేషను లేదంటున్నారు. ఇంతవరకు చర్చ జరిగింది. అయిదుగురు వుండే పంచాయతీ సమితిలో యివ్వవలసిన అవసరం లేదు, 7, 9, 13 గ్గురు వుంటే కన్సిడ రేషను వుందని.

శ్రీ యం. ఆచయ్య :— విఠల్ రెడ్డిగారికి చెప్పేది, మేము చెప్పింది స్త్రీలకు రిజర్వేషను వద్దు అనలేదు. మేము అన్నింటికి సిద్ధమే. అయితే ఎస్. సి; ఎస్. టి. లకు యిచ్చిన వాటిపైన ఎంక్రోచ్ మెంటు వద్దు అని. తక్కినవాటిలో యివ్వమన్నాము.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి : — నా అమెండుమెంటు స్త్రీల గురించి పెట్టాను. ఎస్. సి; ఎస్. టి. ల సమస్య గాదు. ప్రత్యేకంగా స్త్రీల గురించి పెట్టాను.

శ్రీ కె. గోవిందరావు :— దీనికంటే యాక్చువల్ గా కన్సిడరు చేయవలసిన అమెండుమెంటు వుంది క్లాజు 3 లో.

Chairman:— The question is that the following may be added at the end of clause 2 :

"Reservations shall be made for women for the posts of Sarpanchas, Presidents of Samithis and Chairmen of Zilla Parishads during the elections that would be held in village panchayats, Samithis and Zilla Parishads."

The Amendment was lost.

Chairman :—Now the question is that :

"Clause 2, as amended, do stand part of the Bill."

The motion was carried and Clause 2, as amended, was added to the Bill.

CLAUSE 3

Sri P. Seshavataram:—Sir, I move that for sub-clause (3) of clause 3, substitute the following :

"(3) in section 5, in sub-section (2), ——

(a) for the second proviso, the following proviso shall be substituted, namely :—

Provided further that all the offices of President of the Panchayat Samithis constituted for the Block, wholly

situated in the Scheduled Areas and such number of offices of President of the Panchayat Samithis constituted for the Block in areas other than the Scheduled Areas, as may be fixed by the Government, having due regard to the proportion of the population of the Scheduled Tribes to the total population of the district, shall be reserved for the members belonging to the Scheduled Tribes in the manner prescribed ; so however, that Panchayat Samithis in respect of which the office is so reserved in areas other than the Scheduled Areas shall, as far as practicable, be the Panchavat Samithis where the proportion of the Scheduled Tribes to the total population of the Block is the largest."

(b) the fifth proviso shall be omitted."

Chairman :—Amendment moved.

(Pause)

Chairman :—The question is that for sub-clause (3) of clause 3, the following may be substituted :

"(3) in section 5, in sub-section (2) —

(a) for the second proviso, the following proviso shall be substituted, namely .

Provided further that all the offices of President of the Panchayat Samithis constituted for the Block, wholly situated in the Scheduled Areas and such number of offices of President of the Panchayat Samithis constituted for the Block in areas other than the Scheduled Areas as may be fixed by the Government, having due regard to the proportion of the population of the Scheduled Tribes to the total population of the district, shall be reserved for the members belonging to the Scheduled Tribes in the manner prescribed ; so however, that the Panchayat Samithis in respect of which the office is so reserved in areas others than the Scheduled Areas shall, as far as practicable, be the Panchayat Samithis were the proportion of the population of the Scheduled Tribes to the total population of the Block is the largest."

(b) the fifth proviso shall be omitted.

The motion was adopted.

Sri K. Govinda Rao :—Sir, I move that that the following may be addedd at the end of clause 3 :

"With regard to the election of the Chairman of Zilla Parishad, in addition to the Legislators and the directly elected Samithi Presidents in the district, the directly elected Sarpanchas and the members of the Panchayat Samithis should also be enlisted as voters and cast their votes. Members of Zilla Parishads, Legislators and Samithi Presidents should be included."

Chairman :—Amendment moved.

శ్రీ పి. సుందరయ్య :—మేము కూడ దీనిని బలపరుస్తున్నాము. జిల్లా పరిషత్తు చైర్మన్ ఎన్నిక యిండైరెక్టు ఎన్నిక. సమితి అధ్యక్షులు, జిల్లాపరిషత్తు మెంబర్సు, లెజిస్లేటర్సు మెంబర్సుగా వున్నారు. ఇది రిస్ట్రిక్టెడ్ ఫ్రాంచైజ్. గ్రామ సర్పంచును డైరక్టుగా—ఓటర్లు ఎన్నుకుంటారు. అలాగే వారు సరాసరి సమితి అధ్యక్షులను ఎన్నుకుంటారు. సర్పంచులు సమితి సభ్యులు అవుతున్నారు. చైర్మన్‌ను ఎన్నుకునేది సమితి అధ్యక్షులు, లెజిస్లేటర్సు అవుతున్నారు. ఇది రిస్ట్రిక్టెడ్ ఫ్రాంచైజ్. వైడరు ఫ్రాంచైజ్ వుండాలి. గ్రామ పంచాయతి సభ్యులను, సర్పంచులను పంచాయతీ సమితి సభ్యులనందరిని కూడా యింక్లూడు చేస్తే వైడర్ ఫ్రాంచైజ్ వస్తుంది. ఎక్కువ పవర్సు జిల్లా పరిషత్తుకు వుంటాయి, ఎక్కువ డబ్బు వారు ఖర్చుపెడుతారు. ఎడల్టు ఫ్రాంచైజ్ అంటే డైరక్టు ఎన్నిక ఎట్లాగో తోసివేశారు. ఇప్పుడు యీ లిమిటెడ్ ఫ్రాంచైజ్ అంటే కష్టం. అందుకని యిది న్యాయమైనటువంటి సవరణ. అయినా మీరు అంగీకరించరని తెలుసు. ఇంతకన్నా రీజనబుల్‌గా వున్నవే మీరు అంగీకరించలేదు, యిది అంగీకరిస్తారా? మీకు న్యాయం అనేది ఏమీ లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—దీనిని ఒప్పుకోకపోతే జిల్లా పరిషత్తుల్లో డబ్బు ఖర్చుపెట్టడం అవుతుంది. దానికి అంగీకరిస్తున్నారా? డబ్బుతో కొనే ఆలోచన వుందా మీకు?

శ్రీ పి. శేషావతారం :—సుందరయ్యగారు వివరణ చేసింది మా ఆలోచనలో వుంది. నరసింహం కమిటీవారు పంచాయతీ బోర్డు సభ్యులు అనలేదు, అన్ని పంచాయతీలు సమితి అధ్యక్షులు ఓటర్లు వుంటే బాగుటుందని చెప్పారు. పంచాయతీ సమితి సభ్యులకన్నా పంచాయతీ బోర్డు అధ్యక్షులు, కోఆప్టెడ్ మెంబర్సు....ఏమైనా యిది ప్రభుత్వ యాక్టివ్ కన్సిడరేషనులో వుంది. వారు చెప్పినదాని గురించి ఆలోచన చేశాము. అయితే లా డిపార్టుమెంటుతో ఆలోచన చేస్తే అది వేరే బిల్లు రూపములో తీసుకురావలసి వుంటుందిగాని యిందులో సవరణ కాదు అన్నారు అది కన్సిడరేషనులో వుందని మనవి చేస్తున్నాను. అందుకని వారి అమెండుమెంటును వుపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—మంత్రిగారు ఒప్పుకున్నారు గనుక మేము ప్రెస్ చేయడం లేదు. He has to get a fresh Bill for it.

Chairman :—Now, the question is that:

"Clause 3, as amended, do stand part of the Bill."

The motion was adopted and clause 3, as amended was added to the Bill.

Chairman :— The question is that ;

"Clauses 4, 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The Motion was adopted and Clauses 4, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Seshavataram :— Sir, I beg to move that :

The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1981 be passed.

Chairman :— Motion moved.

2. 10p. m. శ్రీ పి. సుందరయ్య :— రిజనబుల్‌గా చేసిన అమెండుమెంట్సును త్రోసిపారవేస్తున్నారు మళ్లీ కోర్టులకు లాగే పద్ధతిలో ఈ బిల్లు వచ్చింది. ఇది డిలే చేయడానికి కోర్టులకు పోతారు తప్ప త్వరగా ఎన్నికలు రావు. ఇటువంటి ఆర్డినెన్సు పద్ధతి పోవాలి. అందుచేత వీటిని ఓంకారుగారు తీసుకొని వచ్చారు ఎన్నికలు ఎప్పుడు జరుపుతారు అని అంటే జూన్ నెలలో కాని జులై నెలలో కాని అక్టోబరు నెలలో కాని అని అన్నారు. కోర్టులు అడ్డం రాకపోతే జూన్ ఫస్టు వీక్‌లో తప్పకుండా జరుపుతాము అంటున్నారు. ఆ విధంగా జరుపకపోతే వర్షాలు వస్తాయి. అందుచేత మే నెలాఖరులో కాని జూన్ ఫస్టు వీక్‌లో కాని జరపాలి. ఆ అడ్డం వచ్చిందని, ఈ అడ్డం వచ్చిందని చెప్పకుండా మే నెలాఖరులో కాని జూన్ ఫస్టు వీక్‌లో కాని ఖచ్చితంగా జరుపుతామని ప్రభుత్వం తరఫున మంత్రిగారు హామీ ఇస్తే బాగుంటుంది.

శ్రీ కె. గోవిందరావు :— శ్రీ సుందరయ్యగారు పదేపదే రెయిజు చేసినటువంటి లీగల్ సమస్య గురించి నా ఉద్దేశం చెబుతాను అడ్వకేటు జనరల్‌తో కన్సల్టుచేసి వారి సలహా తీసుకొని తరువాత అవసరమైన సవరణలు తీసుకొని వస్తే బాగుంటుంది. లేకపోతే మళ్ళీ కోర్టుకుపోయే అవకాశం ఉంది.

శ్రీ పి. శేషావతారం :— శ్రీ సుందరయ్యగారు చెప్పిన అభిప్రాయం అడ్వకేటు జనరల్ ఖాయపరిస్తే, అది సవ్యంగా రాలేదని రుజువు అయితే తప్పకుండా అమెండుమెంటు తీసుకొని వస్తాము. అందులో అనుమానించవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను. నాకు తెలిసినంతవరకు ఆ అనుమానానికి ఆధారంలేదు. నిజంగా ఉంటే సవరణ చేయడానికి ఏమీ అభ్యంతరం లేదు. కోర్టులపాలు కావాలని మా ఉద్దేశం కాదు. వారికి ఇవ్వవలసిన రిజర్వేషన్సు వారికి ఇవ్వాలి,

శ్రీ. పి. సుందరయ్య:— ఈ బిల్లు లెజిస్లేటివ్ కౌన్సిలుకు పోయి రావాలి, అక్కడ మెజారిటి ఉందని పాస్ చేయకుండా ఈ లోపున అడ్వకేటు జనరల్‌తో డిస్కస్ చేయండి.

శ్రీ. పి. శేషావతారం:— పాస్ చేసినా అమెండుమెంటు తీసుకొని వస్తాము.

శ్రీ. పి. సుందరయ్య:— పాస్ చేస్తే మళ్లీ ఆర్డినెన్సు తీసుకొని వస్తారు.

శ్రీ. పి. శేషావతారం:— ఈ కార్యక్రమం నడుస్తూ ఉంటుంది. మాకు తెలిసినంత వరకు ఇది సరైనదని మనవి చేస్తున్నాను. కాదని మీరు రుజువు చేస్తే సవరణ తీసుకొని రావడానికి మాకు ప్రతిష్ట అడ్డం రాదని మనవి చేస్తున్నా. ప్రధానంగా ఎలక్షన్సు ఎప్పుడు జరుపుతారని అన్నారు. అవి మే నెలలోనో, జూన్‌లోనో అక్టోబరులోనో అవి నడుస్తున్నది తప్ప మొత్తం అందరూ ఆ పక్షం వారు ఎలక్షను జరగాలనే దానిలో ఏకాభిప్రాయంతో ఉన్నారని తమకు మనవి చేస్తున్నాను. రేపు 16 వ తేదిన జరగబోయే మంత్రి మండలి సమావేశంలో ఫైనల్ నిర్ణయం చేద్దామని అనుకున్నాము. ఈ లోగా గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ప్రతి పక్షాలతో సంప్రదించాలని అంటున్నారు. ఎలక్షన్సు జరపడంలో మాకు వేరే అభిప్రాయం లేదు. కాని అందరం కలిసి ఒకే అభిప్రాయంతో చేస్తే బాగుంటుంది. ఇది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో గ్రామ స్థాయి నుంచి కృషి చేయడంలో అందరూ భాగస్వాములు అని రుజువు పరచినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను.

Mr. Chairman:—The Question is that "The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1981 be passed".

The Motion was adopted and the Bill was passed.

Chairman:—Now the House stands adjourned to meet again at 9.00. A.M. on' 13.3.1981.

(Then the House adjourned to meet again at 9.00 A. M. on friday, the 13th March, 1981)

---